సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి...
www.suryaa.com

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com

విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...
APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్
నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్
కరెంట్ అఫైర్స్
నమూనా ప్రశ్నాపత్రాలు
విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్
www.suryaepaper.com
చూడండి.

visit us @ http://epaper.suryaa.com
సోమవారం | 29 జూలై 2024 | విజయవాడ
సంపుటి 17 | సంచిక 240
| పేజీలు 10+8 | వెల: రూ. 6.50
Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

అనుగ్రహం

శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయణం - శిశిర ఋతువు, ఆషాఢమాసం బహుళ నవమి రా.8.38, భరణి మ.2.32, వర్జ్యం రా.1.57 నుంచి 3.29 వరకు
రాహుకాలం ఉ.7.30 నుంచి 9.00 వరకు దుర్ముహూర్తం మ.12.31 నుంచి 1.23 వరకు తిరిగి మ.3.07 నుంచి 3.59 వరకు

ఒలంపిక్స్‌లో మన ఆటగాళ్లకు
మద్దతు ఇవ్వండి

112వ మన్‌కీ బాత్‌లో ప్రధాని మోడీ పిలుపు

● ప్రపంచం ముంగిట భారత పతాకాన్ని రెపరెపలాడించే అవకాశం ● గత ఒలంపియాడ్‌లో మాదిరిగానే ఒలంపిక్స్‌లో సత్తా చాటాలి ● మనం కచ్చితంగా భారత ఆటగాళ్లను ప్రోత్సహిద్దాం : ప్రధాని మోడీ

పారిస్ ఒలింపిక్స్‌లో దేశానికి ప్రాతినిధ్యం వహిస్తున్న ఆటగాళ్లకు మద్దతుగా ఉండాలని ప్రధాని మోదీ జాతికి పిలుపునిచ్చారు. 112వ మన్‌కీ బాత్ కార్యక్రమంలో ప్రధాని మాట్లాడారు. పారిస్ ఒలింపిక్స్‌లో బరిలోకి దిగుతున్న భారత అథ్లెట్లకు దేశం మొత్తం మద్దతుగా ఉండాలని ప్రధాని మోదీ పిలుపునిచ్చారు. ఆయన నేడు 112వ మన్‌కీ బాత్ కార్యక్రమంలో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రపంచం ఎదుట భారత పతాకాన్ని రెపరెలాడించే అరుదైన అవకాశం వారికి ఉందని.. మనం వారిని కచ్చితంగా ప్రోత్సహించాలని పేర్కొన్నారు.


6 లో

పీ-4 అమలుతోనే
పేదరిక నిర్మూలన

● ప్రజల భాగస్వామ్యంతోనే అసమానతలకు అడ్డుకట్ట ● నదుల అనుసంధానాన్ని యుద్ధప్రాతిపదికన చేపట్టాలి ● తయారీ రంగ హబ్‌గా దేశాన్ని తీర్చిదిద్దాలి ● అధిక జనాభాను బలంగా మార్చుకోవాలి ● నీతి ఆయోగ్ పాలకమండలి సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రతిపాదనలు

దేశంలో సంపూర్ణ పేదరిక నిర్మూలన కోసం ప్రభుత్వ, ప్రైవేటు, ప్రజా భాగస్వామ్యం (పబ్లిక్, ప్రైవేట్, పీపుల్ పార్టిసిపేషన్) విధానాన్ని దేశవ్యాప్తంగా అమలు చేయాలని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రతిపాదించారు. ఇంతవరకు ప్రభుత్వాలు అమలు చేసిన ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్య విధానంతో దేశం ఎలా లబ్ధి పొందిందో అందరూ చూశారని.. ఇప్పుడు ఇందులో ప్రజలను కూడా భాగస్వాములను చేయాలని కోరారు. దేశంలో తొలి పది శాతం మంది సంపన్నులు అట్టడుగున ఉన్న 20% మందిని దత్తత తీసుకొని వారి అభ్యున్నతికి బాటలు వేసేలా విధాన రూపకల్పన చేస్తే పేదరిక నిర్మూలన వేగంగా జరుగుతుందని వివరించారు. ఆంధ్రప్రదేశ్‌లో తాము ఈ విధానాన్ని అమల్లోకి తేబోతున్నట్లు ఆయన ప్రకటించారు.

రూ.220 కోట్ల వ్యయంతో ఇంటింటికి తాగునీరు

● రూ.160 కోట్లతో రహదారులు, డ్రైనేజీ వ్యవస్థ నిర్మాణం ● ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించి అర్జీలు స్వీకరించిన మంత్రి కొల్లు రవీంద్ర

వివరాలు-2లో

9 లో

శెభాష్ మను.. దేశం గర్వపడుతోంది

● ఒలింపిక్స్‌లో చరిత్ర సృష్టించిన మనుబాకర్‌కు ప్రధాని మోడీ, సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ అభినందనలు ● పారిస్ ఒలింపిక్స్‌లో సత్తా చాటిన మను బాకర్ ● 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ క్రీడాంశంలో కాంస్యం

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

ఒప్పందం.. దుర్మార్గం

● కేంద్రంతో బీఆర్ఎస్ సర్కార్ అగ్రిమెంట్ పేపర్లు బయటపెట్టిన సీఎం ● ఆ ఒప్పందాలు గుదిబండగా మారనున్నాయి ● విద్యుత్ ఒప్పంద పత్రాలను సభకు అందించిన సీఎం ● డిస్కంలపై కేంద్రం చర్యలు తీసుకునే ప్రమాదం ● శాసనసభలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెల్లడి

మీటర్లు పెట్టడానికి ఒప్పుకోలేదని ఇంతకాలం బీఆర్ఎస్ నేతలు ప్రగల్భాలు పలికారు.. ఎక్కడకు వెళ్లినా ఊకదంపుడు ఉపన్యాసాలు చేశారు. దీనిపై హరీశ్రావు ఎవర్ని మభ్యపెడుతున్నారు? బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు స్మార్ట్ మీటర్లు పెడతామని సంతకాలు చేశారా, లేదా? తెలంగాణ విద్యుత్శాఖను కేంద్రానికి అప్పగించారా, లేదా? సమాధానం చెప్పాలని సీఎం రేవంత్ రెడ్డి నిలదీశారు. కేంద్రంతో గత భారాస ప్రభుత్వం చేసుకున్న దుర్మార్గపు ఒప్పందాలు తెలంగాణకు గుదిబండగా మారనున్నాయని అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంతడ్డి అన్నారు.

7 లో

యూపీ ప్రతిపక్ష నేత పదవికి
అఖిలేష్ రాజీనామా

● కొత్త ప్రతిపక్ష నేతగా మాతా ప్రసాద్ పాండే ఎంపిక ● లోక్‌సభ ఎన్నికల్లో కనౌజ్ నుంచి గెలుపొందిన అఖిలేష్ యాదవ్ ● సూపర్ సీనియర్ నేత ఎంపిక వెనుక ఎస్పీ వ్యూహం ● ఆర్ఎస్ఎస్ చీఫ్ కీలక వ్యాఖ్యలు

వివరాలు-6లో

కేటీఆర్ గోబెల్స్‌ను
మించిపోయిండు

6 లో

● జోసెఫ్ గోబెల్స్ రామారావు అని పేరు పెట్టుకోవాలి ● కాళేశ్వరంపై మళ్లీ అబద్ధాలు మాట్లాడుతున్నారు ● కేసీఆర్ చర్యలతో రైతులు, ప్రజలు ఇబ్బందిపడుతున్నారు : మంత్రి ఉత్తమ్

అంతా ఇంతే!

ఒలింపిక్స్‌లో గెలిచిన వాళ్లకు బిజెపి సభ్యత్వం ఇచ్చేద్దాం సార్

స్ఫూర్తి ప్రదాతల పేర్లతో
ప్రభుత్వ పథకాలు

● ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యాశాఖలో పథకాలను డా.సర్వేపల్లి రాధాకృష్ణన్, డొక్కా సీతమ్మ, అబ్దుల్ కలాం పేర్లతో అమలు చేయాలని నిర్ణయం ● విద్యావేత్తల పేర్లతో ప్రభుత్వ పథకాలను అమలు చేయడం హర్షణీయమన్న ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

భావి తరాలకు స్ఫూర్తిని అందించే సమాజ సేవకులు, శాస్త్రవేత్తలు, విద్యావేత్తల పేర్లతో ప్రభుత్వ పథకాలను అమలు చేయడం హర్షణీయమని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అన్నారు. ఆదివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో ప్రభుత్వ నిర్ణయం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర విద్యాశాఖలో పథకాలను డా.సర్వేపల్లి రాధాకృష్ణన్, డొక్కా సీతమ్మ గారు, అబ్దుల్ కలాం పేర్లతో అమలు చేయాలని నిర్ణయం


2 లో

ఇంత పిరికితనమా
సిగ్గు.. సిగ్గు..

2 లో

● జగన్‌పై మరోసారి షర్మిల ఫైర్ ● అసెంబ్లీకి వెళ్లకుంటే ఎమ్మెల్యే హోదా ఎందుకు? ● అసెంబ్లీకి పోని జగన్ అండ్ కో ఎమ్మెల్యే పదవులకు రాజీనామా చేయాలి : వైఎస్ షర్మిల

బోనమెత్తిన భాగ్యనగరి

3 లో

ముత్తయిదువలు అమ్మవారికి బోనాలు సమర్పించారు

● అప్రమత్తంగా ఉండాలని మంత్రి సూచన ● వర్షాల నేపథ్యంలో మంత్రి రవి కీలక ఆదేశాలు ● ఆంధ్రప్రదేశ్ విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్

ఏపీ ప్రాజెక్టుల్లో వరద ఉధృతి

అమరావతి, బ్యూరో ప్రతినిధి: ఏపీ ప్రాజెక్టుల్లో వరద ఉధృతి పెరుగుతోందని ఆంధ్రప్రదేశ్ విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. ఆదివారం నాడు సచివాలయంలో మంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులతో వర్షాల నేపథ్యంలో కీలక ఆదేశాలు జారీ చేశారు. ముంపు గ్రామాలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. విద్యుత్ సరఫరాకు అంతరాయం లేకుండా చూడాలని అన్నారు. ప్రమాద నివారణ చర్యలు చేపట్టాలని ఆదేశాలు జారీ చేశారు. వరద ప్రభావిత గ్రామాల ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. విధుల్లో అలసత్వం వహిస్తే తీవ్ర చర్యలు తప్పవని మంత్రి గొట్టిపాటి రవి హెచ్చరించారు.

స్ఫూర్తి ప్రదాతల పేర్లతో ప్రభుత్వ పథకాలు

● ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యాశాఖలో పథకాలను డా.సర్వేపల్లి రాధాకృష్ణన్, డొక్కా సీతమ్మ, అబ్దుల్ కలాం పేర్లతో అమలు చేయాలని నిర్ణయం ● విద్యావేత్తల పేర్లతో ప్రభుత్వ పథకాలను అమలు చేయడం హర్షణీయమన్న ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ● రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్‌కు అభినందనలు



ఏపీ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : భావి తరాలకు స్ఫూర్తిని అందించే సమాజ సేవకులు, శాస్త్రవేత్తలు, విద్యావేత్తల పేర్లతో ప్రభుత్వ పథకాలను అమలు చేయడం హర్షణీయమని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అన్నారు. ఆదివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో ప్రభుత్వ నిర్ణయం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర విద్యాశాఖలో పథకాలను డా.సర్వేపల్లి రాధాకృష్ణన్, డొక్కా సీతమ్మ గారు, అబ్దుల్ కలాం పేర్లతో అమలు చేయాలని నిర్ణయం తీసుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ కు అభినందనలు తెలిపారు. గత ప్రభుత్వ పాలనలో అన్ని పథకాలకు ముఖ్యమంత్రి తన పేరే పెట్టుకొన్నారని, ఆ దుస్సంప్రదాయానికి మంగళంపాడి విద్యార్థులలో స్ఫూర్తిని కలిగించే వారి పేర్లతో పథకాలు అమలు మంచి పరిణామమని చెప్పారు. పాఠశాల విద్యార్థులకు ఇచ్చే విద్యా కానుక ద్వారా యూనిఫాం, పుస్తకాలు, స్కూల్ బ్యాగ్, బూట్లు, సాక్స్ లాంటివి ఇస్తున్నారు. ఈ పథకాన్ని డా.సర్వేపల్లి రాధాకృష్ణన్ గారి పేరుతో అమలు చేయడం సముచితం. ఉపాధ్యాయ వృత్తికి వన్నె తెచ్చి, ఆంధ్రా విశ్వవిద్యాలయానికి ఉప కులపతిగా, భారత తొలి ఉపరాష్ట్రపతిగా, 2వ రాష్ట్రపతిగా సమర్థంగా బాధ్యతలు నిర్వర్తించిన సర్వేపల్లి రాధాకృష్ణన్ గారి జీవితం రేపటి పౌరులకు మార్గ నిర్దేశనం చేస్తుందన్నారు. మధ్యాహ్న భోజన పథకానికి సైతం గత ముఖ్యమంత్రి తన పేరే పెట్టుకున్నారని, ఇందుకు భిన్నంగా– అపర అన్నపూర్ణ డొక్కా సీతమ్మ పేరును ఈ పథకానికి పెట్టడాన్ని ప్రతి ఒక్కరం స్వాగతించాలన్నారు. ఏ వేళలో అయినా కడుపు నిండా అన్నంపెట్టి ఆకలి తీర్చిన దానశీలి డొక్కా సీతమ్మ. వారి దయాగుణం, సేవాభావం విద్యార్థులకు తెలియచేయడం ద్వారా ఆ సద్గుణాలు అలవడుతాయని చెప్పారు. మన దేశపు మిస్సైల్ మ్యాన్ డా.అబ్దుల్ కలాం పేరుతో విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అందించడం ద్వారా యువతలో నూతనోత్తేజాన్ని కలిగిస్తుంది. పేద కుటుంబంలో పుట్టిన కలాం గారు ఎన్నో ఆటుపోట్ల నడుమ విద్యాభ్యాసం సాగించి శాస్త్రవేత్తగా ఎన్నో విజయాలు అందుకొన్నారు. తదనంతరం రాష్ట్రపతిగా బాధ్యతలను ఆదర్శవంతంగా నిర్వర్తించారు. కలాం గారి జీవన ప్రస్థానం నవతరంలో స్ఫూర్తిని కలిగిస్తుంది. మహనీయుల పేర్లతో పథకాలు అమలు చేయడం ద్వారా వారి సేవలను ప్రతి ఒక్కరూ స్మరించుకొంటారు. ఆ మహనీయుల దివ్యాశీస్సులు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని ఎన్డీయే ప్రభుత్వానికి ఎల్లవేళలా ఉంటాయని చెప్పారు.

వివిధ ప్రాజెక్టుల రూపంలో ఏపీకి రూ.80 వేల కోట్లు

కేంద్ర మంత్రి పెమ్మసాని

ఏపీ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిది : కేంద్రంలో ఉన్న ఎన్డీఏ కూటమి ప్రభుత్వంలో కీలక భాగస్వామిగా టీడీపీ ఉండటంతో ఏపీకి ప్రాధాన్యం దక్కుతోంది. ఉన్నవే ఇచ్చారంటూ ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు చెప్తున్నప్పటికీ.. గతంతో పోలిస్తే, సంకీర్ణ ప్రభుత్వంలో ఏపీకి పెద్ద పీట దక్కుతోందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ముఖ్యంగా ఏపీ రాజధాని అమరావతికి బడ్జెట్‌లో రూ.15000 కోట్లు ప్రత్యేక సాయం అనేది.. సంకీర్ణ ప్రభుత్వంలో టీడీపీ కీలకంగా ఉండటం వలనే సాధ్యమయ్యిందనేది బహిరంగ రహస్యం. అయితే రాజధాని అమరావతి నిర్మాణానికి కేంద్రం ఈ స్థాయిలో నిధులు కేటాయిస్తుందని సాక్షాత్తు కేంద్ర మంత్రే ఊహించలేదట. ఈ విషయం ఎవరో కాదు.. ఆయనే స్వయంగా వెల్లడించారు. అమరావతి నిర్మాణానికి కేంద్రం రూ.15000 కోట్లు ఇస్తుందని ఎవరూ ఊహించలేదని కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. గుంటూరు ఎంపీ స్థానం నుంచి టీడీపీ తరుఫున గెలిచిన పెమ్మసాని చంద్రశేఖర్.. కేంద్రంలో సహాయమంత్రి పదవి చేపట్టారు. తాజాగా అమరావతికి కేంద్రం 15000 కోట్లు ప్రత్యేక సాయం ప్రకటించడంపై ఆయన స్పందించారు. ఈ రేంజులో ప్రకటన ఉంటుందని ఊహించలేదని పెమ్మసాని అన్నారు. అలాగే పోలవరం జాతీయ ప్రాజెక్టు కూడా నిధులు కేటాయిస్తామని చెప్పారన్న పెమ్మసాని.. మూడేళ్లలో పోలవరం పూర్తయ్యేలా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. మరోవైపు పోలవరం, అమరావతి నిర్మాణంపై సీఎం చంద్రబాబు ప్రత్యేక దృష్టి పెట్టారని కేంద్ర మంత్రి పెమ్మసాని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆలోచనలకు అనుగుణంగానే కేంద్రం కూడా పూర్తిగా సహకరిస్తోందని చెప్పుకొచ్చారు. అందులో భాగంగానే ఏపీకి రూ.80 వేల కోట్ల నిధులు వివిధ ప్రాజెక్టుల రూపంలో వస్తున్నట్లు కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ వెల్లడించారు. రూ.2500 కోట్లతో అమరావతి రైల్వే లైన్ ఇప్పటికే మంజూరైందని..రూ.15 వేల కోట్ల విలువైన అమరావతి ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణానికి కూడా కేంద్రం ఆమోదం తెలిపిందని పెమ్మసాని గుర్తుచేశారు. అమరావతి ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణానికి అవసరమైన భూసేకరణకు కూడా కేంద్రం సహకరిస్తుందని చెప్పుకొచ్చారు.

వీటితో పాటుగా ఇండస్ట్రియల్ కారిడార్లు, వెనుకబడిన జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజీ ఇలాంటి వన్నీ కలిపి వివిధ ప్రాజెక్టుల కింద ఏపీకి రూ.80 వేల కోట్ల నిధులు వస్తున్నాయని కేంద్ర మంత్రి శుభవార్త వినిపించారు. కేంద్ర ప్రభుత్వ పథకాల ద్వారా మరిన్ని నిధులను రాబట్టేందుకు ప్రయత్నిస్తామని చెప్పుకొచ్చారు.

సీఎంకు సీపీఐ రామకృష్ణ ప్రశ్నలు

ఏపీ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఏపీలో రాజకీయాలు ఆసక్తి కరంగా మారుతున్నాయి. మూడు పార్టీల కూటమి ప్రభుత్వం పాలన పైన మిశ్రమ స్పందన కనిపిస్తోంది. ఇదే సమయంలో కేంద్రం తాజాగా బడ్జెట్ లో ఏపీ కోసం ప్రకటించిన నిర్ణయాల పైన భిన్నాభిప్రాయాలు ఉన్నాయి. అమరావతికి కేంద్రం రుణం ఇప్పిస్తామని చెప్పటం పైన పలువురు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. ఇదే అంశం పైన సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ కీలక వ్యాఖ్యలు చేసారు. చంద్రబాబుకు ప్రశ్నలు సంధించారు. మోదీని కీర్తించేందుకే సీపీఐ రామకృష్ణ ముఖ్యమంత్రి చంద్రబాబు ..ప్రధానమంత్రి నరేంద్రమోదీ పై కామెంట్స్ చేసారు. నీతి ఆయోగ్ సమావేశానికి వెళ్లిన సీఎం చంద్రబాబు ప్రధాని మోదీని పొగడడానికే పరిమితమయ్యారని, ప్రధాని మోదీ పదేళ్ల కృషి వలన దేశం ప్రగతి సాధించింది అని చెబుతున్నారని.. ఏ విషయంలో దేశం అభివృద్ధి చెందిందో చెప్పాలని డిమాండ్ చేశారు. దేశంలో నిరుద్యోగ సమస్య అలానే ఉందని, బ్లాక్ మనీ వెలికి తీస్తామన్నారు.. అదీ చేయలేకపోయారని విమర్శించారు. అమరావతికి ప్రపంచ బ్యాంక్ రుణం ఇప్పించటానికి ప్రధాని, నిర్మలా సీతారామన్ కావాలా అంటూ

ప్రశ్నించారు. రుణం వాళ్లు ఇప్పించాలా ప్రపంచ బ్యాంకు నుంచి ఏపీ ప్రభుత్వం అయినా రుణం తెచ్చుకోగలదని చెప్పుకొచ్చారు. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తూ ప్రతిపక్ష నాయకులపై కేసులు పెట్టి వేధిస్తున్నారని మండిపడ్డారు. సీఎం చంద్రబాబు చెప్పేదానికి, జగన్ చెప్పేదానికి ఏమాత్రం పొంతన లేదని రామకృష్ణ అన్నారు. రాష్ట్ర అప్పులపై స్పష్టత లేని ప్రకటనలు చేస్తున్నారని, కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి ఇచ్చిన దానిలో కూడా స్పష్టత లేదన్నారు. కేంద్ర బడ్జెట్‌లో ఏపీకి ప్రాధాన్యత ఇచ్చారు కానీ స్పష్టత లేని కేటాయింపులు చేశారని వివరించారు.

రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై మీడియా సమావేశం పెట్టి వివరించాలని రామకృష్ణ డిమాండ్ చేసారు. విచారణ చేయాలి మదనపల్లెలో భూములు కబ్జా, పత్రాల దగ్ధం చేశారని, కడప జిల్లాలో కూడా లక్ష ఎకరాలపై చిలుకు భూములు కబ్జాకు గురయ్యాయని, దానిపై కూడా విచారణ జరిపించాలని రామకృష్ణ డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా కబ్జాలకు గురైన భూములపై విచారణ జరిపించాలన్నారు. త్వరలో ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసి తమ దగ్గర ఉన్న భూముల సమాచారం అందజేస్తామన్నారు.

అన్ని ప్రాంతాల్లో అన్యాక్రాంతమైన భూములపై విచారణ చేయాలని సీపీఐ రామకృష్ణ ప్రభుత్వానికి సూచించారు.

రూ.220 కోట్ల వ్యయంతో ఇంటింటికి తాగునీరు

● రూ.160 కోట్లతో రహదారులు, డ్రైనేజీ వ్యవస్థ నిర్మాణం ● ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించి అర్జీలు స్వీకరించిన మంత్రి కొల్లు రవీంద్ర

జిల్లాలో వివిధ అభివృద్ధి పనులను చేపట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం పెద్ద మొత్తంలో నిధులను వెచ్చిస్తోందని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్రతెలిపారు. పరిస్థితులను బట్టి వారంలో శనివారం లేదా ఆదివారము రోజులలో ఒకరోజు ఈ ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించి అర్జీలను స్వీకరిస్తున్నామని, పరిష్కరించిన సమస్యలను సంబంధిత అర్జీదారులకు ఎప్పటికప్పుడు ఫోన్ ద్వారా తెలియజేస్తున్నామన్నారు. జిల్లాలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు కొన్ని చోట్ల నారుమళ్ళు మునిగిపోయి రైతులకు తీవ్ర నష్టం కలిగించాయని, అలాంటివారికి మరల నారుమళ్ళు పోసుకునేందుకు ఉచితంగా విత్తనాల పంపిణీకి చర్యలు తీసుకోవాలని జిల్లా ఉన్నతాధికారులకు సూచించడం జరిగిందన్నారు. ఆదేవిధంగా కాలువల్లో పెద్ద ఎత్తున పేరుకుపోయిన తూటుకాడ, గుర్రవుడెక్క తొలగించునకు వెంటనే చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్ అధికారులకు ఆదేశాలు ఇచ్చామన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకం జలజీవన్ మిషన్ ద్వారా రూ.220 కోట్ల వ్యయంతో ప్రతి ఇంటికి రక్షిత మంచినీరు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, అందుకు అవసరమైతే మరిన్ని నిధులను తెచ్చేందుకు కృషి చేస్తామన్నారు. జిల్లాలోని ఏడు నియోజకవర్గాలలో ఉపాధి హామీ పథకం కింద జిల్లాకు మంజూరైన దాదాపు రూ.160 కోట్ల నిధులతో గ్రామాల్లోని రహదారులు, డ్రైనేజీలు, స్మశానవాటికలకు కాంపౌండ్ వాల్స్ పూర్తిస్థాయిలో నిర్మించేందుకు ప్రణాళికలు రూపొందించినట్లు తెలిపారు. మచిలీపట్నం నగరంలోని మురుగు కాలవల్లో పూడుకుపోయిన సిల్ట్ తొలగించడంతో పాటు డ్రైనేజీలను మరమ్మతులు చేపట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం రూ.1.60 కోట్ల నిధులను మంజూరు చేసిందన్నారు. రాబోయే రోజుల్లో నగరంలో మురుగునీరు అనేది నిలవకుండా ఉండేలా డ్రైనేజీ వ్యవస్థపై మాస్టర్ ప్లాన్ ను రూపొందించేందుకు ఇటీవల నగరంలో ఢిల్లీ ప్రతినిధుల బ్యాచ్ పర్యటించిన విషయాన్ని మంత్రి గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్, స్థానిక నాయకులు బండి రామకృష్ణ, మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ గోవు సత్యం, కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

ఇంత పిరికితనమా..సిగ్గు.. సిగ్గు..

● జగన్‌పై మరోసారి షర్మిల ఫైర్ ● అసెంబ్లీకి వెళ్లకుంటే ఎమ్మెల్యే హోదా ఎందుకు? ● అసెంబ్లీకి పోని జగన్ అండ్ కో ఎమ్మెల్యే పదవులకు రాజీనామా చేయాలి : వైఎస్ షర్మిల

అమరావతి: వైసీపీ అధ్యక్షుడు జగన్‌పై ఆయన సోదరి, ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల మరోసారి తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. ప్రతిపక్ష హోదా ఇస్తేనే అసెంబ్లీలో అడుగు పెడతానని అనడం ఆయన అజ్ఞానానికి నిదర్శనమని పేర్కొన్నారు. ఈ మేరకు జగన్‌ను ఉద్దేశించి సోషల్ మీడియాలో షర్మిల పోస్ట్ చేశారు. సిగ్గు సిగ్గు!! ప్రతిపక్ష హోదా ఇస్తేనే అసెంబ్లీలో అడుగుపెడతానని అనడం మీ అజ్ఞానానికి నిదర్శనం. ఇంతకుమించిన పిరికితనం, చేతకానితనం, అహంకారం ఎక్కడా కనబడదు. మోసం చేయడం మీకు కొత్తేమీ కాదు. కానీ.. మిమ్మల్ని ఎన్నుకుని, అసెంబ్లీకి పంపిన ప్రజలను ఇలా వెర్రిగా, వింతగా మోసం చేయడం.. ఓట్లు వేసిన ప్రజలను అవమానించడం మీకే చెల్లింది. అసెంబ్లీకి వెళ్లకుండా ప్రజాస్వామ్యాన్ని హేళన చేయడం దివాళాకోరుతనం. ఎమ్మెల్యేగా గెలిచింది చట్టసభల్లో ప్రజల గొంతుక అవ్వడానికా? మీడియా ముందు సొంత డబ్బా కొట్టుకోవడానికా? ఐదేళ్ల పాలనంతా అవినీతి, దోపిడీ.. రాష్ట్రాన్ని మీరు అప్పుల కుప్ప చేసి పెట్టారని నిందు సభలో అధికార పక్షం శ్వేతపత్రాలు విడుదల చేస్తోంది. మీరు మాత్రం ప్యాలెస్‌లో తాపీగా కూర్చుని మీడియా మీట్‌లు పెడుతున్నారు. ప్రజలు మిమ్మల్ని ఎమ్మెల్యేను చేసింది ఇందుకు కాదు. మీ పాలనపై విమర్శలకు అసెంబ్లీలో ఆన్ రికార్డు సమాధానం ఇచ్చుకునే బాధ్యత మీది కాదా? ప్రజలకు అన్యాయం జరిగితే అధికార పక్షాన్ని ఫ్లోర్ ఆఫ్ ది హౌస్లో ప్రశ్నించే బాధ్యత మీది కాదా? అసెంబ్లీకి పోనని చెప్పే మీరు.. ప్రతిపక్ష హోదాకే కాదు, ఎమ్మెల్యే హోదాకు కూడా అనర్హులు. వెంటనే ఆ పదవికి రాజీనామా చేయండి. బడికి పోను అనే విద్యార్థికి టీసీ ఇచ్చి ఇంటికి పంపిస్తారు. ఆఫీసుకు పోననే పనిదొంగను వెంటనే పనిలోంచి తీసేస్తారు. ప్రజాతీర్పును గౌరవించకుండా, అసెంబ్లీకి పోను అంటూ గౌరవ సభను అవమానించిన వాళ్లకు ఎమ్మెల్యేగా ఉండే అర్హత లేదు. ఎమ్మెల్యేగా అసెంబ్లీకి వెళ్లనవుడు మీరు ఆఫ్రికా అడవులకు పోతారో.. అంటార్కిటికా మంచులోకే పోతారో ఎవరికి కావాలి? అసెంబ్లీకి పోని జగన్ అండ్ కో తక్షణం ఎమ్మెల్యే పదవులకు రాజీనామా చేయాలని కాంగ్రెస్ పార్టీ తరఫున డిమాండ్ చేస్తున్నాం అని షర్మిల పేర్కొన్నారు.

గోదావరిలో గల్లంతైన యువకుడి కుటుంబానికి రూ.5 లక్షల సాయం ప్రకటించిన ఏపీ సీఎం

ఏపీ బ్యూరో,సూర్య ప్రధాన ప్రతినిధి : గోదావరి నదిలో గల్లంతైన యువకుడి కుటుంబానికి సీఎం నారా చంద్రబాబు నాయుడు రూ.5 లక్షల ఆర్థిక సాయం ప్రకటించారు. అంబేద్కర్ కోనసీమ జిల్లా, గంటిపెదపూడి వద్ద గోదావరి నదిలో జరిగిన బోటు ప్రమాదంలో పి.గన్నవరంనకు చెందిన విజయ్ అనే యువకుడు గల్లంతయ్యాడు. విషయం తెలుసుకున్న సీఎం..విజయ్ కుటుంబానికి రూ.5 లక్షలు సాయంగా ప్రకటించారు. నదిలో వరద ఉధృతి తగ్గేంత వరకు లంక గ్రామాల ప్రజలు, గోదావరి పరివాహక ప్రాంత వాసులు అప్రమత్తంగా ఉండాలని సీఎం సూచించారు.

అనిత వర్సెస్ సాయిరెడ్డి

ఏపీ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఏపీలో రాజకీయం ఆసక్తి కరంగా మారుతోంది. కూటమి ప్రభుత్వాన్ని వైసీపీ నేతలు టార్గెట్ చేస్తున్నారు. రాష్ట్రంలో జరుగుతున్న దాడుల పైన ఢిల్లీ వేదికగా చేసుకుని మాజీ సీఎం జగన్ ధర్నా చేసారు. ఇండియా కూటమి లోని కాంగ్రెస్ మినహా మిగిలిన అన్ని పార్టీలు హాజరయ్యాయి. అయితే , జగన్ అసత్యాలు ప్రచారం చేస్తున్నారని టీడీపీ నేతలు మండిపడుతున్నారు. తాజాగా సాయిరెడ్డి చేసిన వ్యాఖ్యలకు హోం మంత్రి అనిత్ ఘాటుగా స్పందించారు. రాష్ట్రంలో శాంతి భద్రతల పై సాయిరెడ్డి ఎక్స్ ఖాతాలో కీలక వ్యాఖ్యలు చేసారు. హోమ్ మంత్రి మాటలు కోటలు దాటుతున్నా చేతలు గడప దాటడం లేదు, 'బొల్లి' మాటలతో కాలక్షేపం చేయడం వల్లనే, రాష్ట్రం భయం గుప్పిట్లోకి వెళ్ళిపోయింది, బయటకు వస్తె, ఏమవుతుందో తెలియని దారుణ స్థితి, దీనికి బాధ్యత హోమ్ మంత్రిదే. హత్యలు జరగకుండా చూడడంలో కూటమి ప్రభుత్వం విఫలమైంది ఇది హోం మంత్రి వైఫల్యం. నైతిక భాధ్యత వహించి రాజీనామా చెయ్యాలి. ప్రభుత్వ వైఫల్యం పై కూడా గవర్నర్ విచారణకు ఆదేశించాలని పేర్కొన్నారు. సాయిరెడ్డి చేసిన పోస్టుకు హోం మంత్రి వంగలపూడి అనిత గట్టిగా కౌంటర్ ఇచ్చారు. శాంతి –భద్రతల విషయాల్లో మీరు (సాయిరెడ్డి) రాజీనామా చేయాలో నేను చేయాలో కాలమే త్వరలో నిర్ణయిస్తుంది... అయినా ఇది డివిన్ఏ ప్రభుత్వం కాదు...ఎన్డీయే ప్రభుత్వం..ప్రజలు బానే ఉన్నారు... దొంగలే కోటల్లో దాక్కుని ప్రెస్ మీట్లు, లో రెట్టలు వేస్తున్నారు ..అంటూ పేర్కొన్నారు. ఇప్పుడు ఈ ఇద్దరి పోస్టులు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. రాష్ట్రంలో జరిగిన హత్యల గురించి మాట్లాడుతున్న వైసీపీ హత్యకు గురైన వారి వివరాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు.

గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

తెలంగాణ బ్యూరో , ప్రతినిధి : తెలంగాణలో గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరావు అన్నారు. గ్రామాల అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేస్తున్నట్లు చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో చేపట్టే ప్రభుత్వ పనుల్లో నాణ్యత పాటించాలని అధికారులను ఆదేశించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని ఖచ్చితంగా నెరవేరుస్తామన్నారు. అనంతరం ఆయా గ్రామాల ప్రజల నుంచి వినతులు స్వీకరించి, వాటి పరిష్కరానికి కృషి చేస్తానని చెప్పారు.

పీ-4 అమలుతోనే పేదరిక నిర్మూలన

● ప్రజల భాగస్వామ్యంతోనే అసమానతలకు అడ్డుకట్ట ● నదుల అనుసంధానాన్ని యుద్ధప్రాతిపదికన చేపట్టాలి ● తయారీ రంగ హబ్‌గా దేశాన్ని తీర్చిదిద్దాలి ● అధిక జనాభాను బలంగా మార్చుకోవాలి ● నీతి ఆయోగ్ పాలకమండలి సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రతిపాదనలు

న్యూఢిల్లీ: దేశంలో సంపూర్ణ పేదరిక నిర్మూలన కోసం ప్రభుత్వ, ప్రైవేటు, ప్రజా భాగస్వామ్యం (పబ్లిక్, ప్రైవేట్, పీపుల్ పార్టిసిపేషన్) విధానాన్ని దేశవ్యాప్తంగా అమలు చేయాలని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రతిపాదించారు. ఇంతవరకు ప్రభుత్వాలు అమలు చేసిన ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్య విధానంతో దేశం ఎలా లబ్ధి పొందిందో అందరూ చూశారని.. ఇప్పుడు ఇందులో ప్రజలను కూడా భాగస్వాములను చేయాలని కోరారు. దేశంలో తొలి పది శాతం మంది సంపన్నులు అట్టడుగున ఉన్న 20% మందిని దత్తత తీసుకొని వారి అభ్యున్నతికి బాటలు వేసేలా విధాన రూపకల్పన చేస్తే పేదరిక నిర్మూలన వేగంగా జరుగుతుందని వివరించారు. ఆంధ్రప్రదేశ్‌లో తాము ఈ విధానాన్ని అమల్లోకి తేబోతున్నట్లు ఆయన ప్రకటించారు. భారత్ ఆర్థికంగా 3వ స్థానానికి చేరుకోవడం ఖాయమైంది కాబట్టి 2047కల్లా రెండు లేదా ఒకటో స్థానానికి ఎదిగేలా ముందుకెళ్లాలని అభిప్రాయపడ్డారు. వికసిత భారత్–2047 లక్ష్యసాధనకు అవసరమైన మార్గ సూచి (రోడ్ మ్యాప్) తయారు చేసేందుకు రాష్ట్రపతిభవన్ సాంస్కృతిక కేంద్రంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ అధ్యక్షతన శనివారం జరిగిన నీతిఆయోగ్ పాలకమండలి సమావేశంలో చంద్రబాబు ఆంధ్రప్రదేశ్ తరఫున మాట్లాడారు.

మోదీ కష్టాన్ని సద్వినియోగం చేసుకోవాలి

ప్రధాని మోదీ గత పదేళ్లలో ఆర్థిక, రాజకీయ సుస్థిరత తీసుకొచ్చి, అన్ని రంగాల్లో భారత్ ప్రపంచస్థాయి దేశాలతో పోటీపడే శక్తినిచ్చారని చంద్రబాబు పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా భారత్‌కు బలమైన బ్రాండింగ్ కల్పించారని కొనియాడారు. పదేళ్ల ప్రధాని కష్టాన్ని దేశానికి అనుకూలంగా మార్చుకొనే సమయం వచ్చినందున రాష్ట్రాలు తమవంతు పాత్ర పోషించి, దాన్ని సద్వినియోగం చేసుకోవాలని అభిప్రాయపడ్డారు. వికసిత భారత్ ప్రయాణంలో భాగస్వామి కావడానికి ఆంధ్రప్రదేశ్ చాలా ఆసక్తితో ఉందని చెప్పారు. పీ4, నదుల అనుసంధానం, గ్రామీణ ప్రాంతాల నుంచి అన్ని చోట్లకు రహదారుల అనుసంధానం, నైపుణ్య గణన, ప్రపంచంలోనే అత్యుత్తమ ఉత్పత్తులు తయారుచేయడం గురించి ఆయన తన ప్రసంగంలో ప్రధానంగా ప్రస్తావించారు.

చంద్రబాబు చేసిన సూచనలివీ..

రైతుల ఆదాయాన్ని పెంచి, వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చడానికి వీలుగా నదుల అనుసంధానం చేయాలి. పట్టిసీమ ద్వారా జరిగిన నదుల అనుసంధాన ఫలితాన్ని ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ రైతులు ఆస్వాదిస్తున్నారు. గతంలో కేంద్ర ప్రభుత్వం మిషన్‌మోడ్‌లో స్వర్ణచతుర్భుజి ద్వారా దేశవ్యాప్తంగా రహదారుల అనుసంధానం చేసినట్లుగానే ఇప్పుడు నదుల అనుసంధానానికీ ప్రత్యేక ప్రాధాన్యం ఇవ్వాలి. ఇందుకోసం జాతీయస్థాయి రోడ్ మ్యాప్ రూపొందించాలి. తద్వారా జలాలపరంగా భవిష్యత్తులో ఎదుర్కొనే సమస్యలనూ పరిష్కరించవచ్చు. గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు పోర్టులు, ఎయిర్‌పోర్టులు, రైల్వేస్టేషన్లకు రహదారుల్ని అనుసంధానం చేయాలి. గ్రామం నుంచే మౌలిక వసతుల కల్పన ప్రారంభిస్తే మనం అనుకున్న వృద్ధి రేటు సాధించగలం. ప్రజలు ఎదుర్కొంటున్న ప్రతి సమస్యనూ సంతృప్తికర స్థాయిలో పరిష్కరించాలి. ప్రతి అంశాన్నీ వ్యక్తి, కుటుంబం, గ్రామ, పట్టణ, నగర, రాష్ట్ర స్థాయిల్లో చూసి వాటన్నింటినీ సంతృప్తికర స్థాయిలో 100% అమలయ్యేలా కృషి చేయాలి. తయారీ రంగంలో ప్రపంచ స్థాయి ప్రమాణాలకు చేరే సామర్థ్యం భారత్‌కు ఉంది. అందుకోసం ప్రతి ఉత్పత్తి తయారీలో పర్‌ఫెక్షన్‌కు వెళ్లాలి. పరిశ్రమలు వస్తే ఎంత పెట్టుబడి పెడతారనే దానితోపాటు ఎంత మందికి ఉద్యోగాలు, ఉపాధి కల్పిస్తున్నారనేది కూడా చూసుకోవాలి. ప్రపంచస్థాయి అవసరాలను తీర్చే అత్యుత్తమ ఉత్పత్తులను తయారుచేసి, తయారీ రంగానికి భారత్‌ను హబ్‌గా మార్చాలి.

గత ప్రభుత్వ హయాంలో ఆర్థిక సంఘ నిధులు పెద్ద ఎత్తున దారి మళ్లింపు

ఏపీ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : గత ప్రభుత్వాహయంలో 14, 15వ ఆర్థిక సంఘ నిధులు పెద్ద ఎత్తున దారి మళ్లించారని, వాటిని తక్షణమే విడుదల చేయాలని ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఛాంబర్ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్సీ వైవిబి రాజేందప్రసాద్ డిమాండ్ చేశారు. విజయవాడలోని బాలోత్సవ భవన్ లో ఆదివారం ఆంధ్ర ప్రదేశ్ పంచాయతీరాజ్ ఛాంబర్, ఆంధ్రప్రదేశ్ సర్పంచ్ల సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ సమావేశాన్ని నిర్వహించి, భవిష్యత్తు కార్యాచరణ పై సుదీర్ఘంగా చర్చించి, పలు నిర్ణయాలు తీసుకున్నారు. అలాగే ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఛాంబర్ తరఫున నాయకత్వం వహించి గెలుపొందిన అనంతవురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, శ్రీకాకుళం ఎమ్మెల్యే గుండు శంకరును ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో రాజేందప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 12,918 గ్రామ పంచాయతీలకు పంపించిన నిధులను గత రాష్ట్ర ప్రభుత్వం దొంగిలించివేసి, తన సొంత అవసరాలకు వాడుకొందని ఆరోపించారు. ఆ నిధులను వెంటనే విడుదల చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఏపీ పంచాయతీ రాజ్ సాంబార్, ఏపీ సర్పంచ్ల సంఘం ద్వారానే ఎన్నో ఉద్యమాలు, పోరాటాలు చేసినా గత ప్రభుత్వానికి చీమకుట్టినట్లు అయినా లేదన్నారు. దాని ఫలితమే మొన్న జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఘోర పరాజయం పాలు అవడానికి సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పిటిసిలు, ఎంపీపీలు, స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు ప్రధాన కారణమని తెలిపారు. కష్టపడి పని చేసి నిబద్ధతతోఉండి మంచి ఉన్నత స్థితికి చేరుకున్న ఎంపీ కలిసేట్టి అప్పలనాయుడు, అనంతవురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, శ్రీకాకుళం ఎమ్మెల్యే గుండు శంకరకు చాంబర్ తరవున ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.

పంచాయతీరాజ్ ఛాంబర్, సర్పంచ్ సంఘానికి ఏ విధమైన సహాయ సహకారాలు కావాల్సా తాము ఎవుడూ అందుబాటులో ఉంటామని ఎన్నికైన ఎమ్మెల్యేలు హామీ ఇచ్చారు.

వరద బాధితులకు రూ.3 వేలు ఆర్థిక సాయం

● పంట నష్టం అంచనాలు ● శ్రీశైలం ప్రాజెక్టుకు భారీగా వరద

● వరద సాయానికి నాలుగు బృందాలు

ఏపీ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతనిధి : ఏపీలో దాదావు మూడు వారాల నుంచి జోరుగా వానలు కురుస్తున్నాయి. రెండు రోజుల నుంచి మాత్రమే సూర్యుడు కనిపిస్తున్నాడంటే రాష్ట్రం మొత్తం ఏవిధంగా ముసురుకుందో అర్థం చేసుకోవచ్చు. గోదావరిలో వరదనీరు ఉధ్ధూఎతంగా ప్రవహిస్తోంది. కాటన్ బ్యారేజ్ వద్ద రెండో ప్రమాద హెచ్చరిక కొనసాగుతుండటా భద్రాచలం వద్ద మూడో ప్రమాద హెచ్చరిక జారీచేశారు. మరోవైవు శ్రీశైలం ప్రాజెక్టుకు భారీగా వదర నీరు చేరుతోంది. జూరాల నుంచి మూడు లక్షల క్యూసెక్కుల నీరు, సంకేశుల నుంచి 1.40 లక్షల క్యూసెక్కులనీరు వచ్చి చేరుతోంది. దీంతో ఈనెల 30వ తేదీన శ్రీశైలం గేట్లు తెరిచేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. బాధితులకు రూ.3వేలు వర్షాలను, వరదను దృష్ట్యాఎష్టిలో ఉంచుకొని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కీలక ప్రకటన చేశారు. వరద బాధితులను అన్నివిధాలుగా ఆదుకుంటామని, జిల్లా మంత్రులు వెంటనే వారిని పరామర్శించాలని ఆదేశించారు. బాధిత కుటుంబాలకు ఒక్కింటికి రూ.3వేల చొప్పున ఆర్థిక సహాయం చేయాలన్నారు. నష్టపోయిన ప్రతి రైతును ఆదుకుంటామని, పంట నష్టం వివరాలను అధికారులు వెంటనే నమోదు చేయాలన్నారు. ఎగువ రాష్ట్రాల నుంచి వస్తున్న వరద ప్రవాహం వల్లే ఎక్కువ నష్టం వాటిల్లుతోందన్నారు. జోరుగా కురుస్తున్న వానలు ఏపీ, తెలంగాణలో జోరుగా వానలు కురుస్తూనే ఉన్నాయి. ఏపీలో మరో రెండురోజులపాటు వర్షాలు కురుస్తాయని విశాఖపట్నం వాతావరణ కేంద్రం తెలిపింది. బంగాళాఖాతంలో ఇప్పటికే ఒక అల్పపీడనం ఏర్పడగా, ఆగస్టు మొదటివారంలో మరో అల్పపీడనం ఏర్పడనున్నట్లు వాతావరణ కేంద్రం అంచనా వేస్తోంది. ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాలతోపాటు, కృాఎష్టా, గుంటూరు, బాపట్ల,



ఎన్టీఆర్, నంద్యాల, ప్రకాశం, పల్నాడు, కర్నూలు జిల్లాల్లో తేలికపాటి జల్లులు కురవనున్నట్లు వాతావరణశాఖ అధికారులు చెప్పారు. ప్రస్తుతం ఉన్న అల్పపీడనం ఒడిసా దగ్గర తీరం దాటే అవకాశం ఉంది. సహాయక చర్యలను పర్యవేక్షించేందుకు రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ నాలుగు బ్యాఎందాలను ఏర్పాటు చేసింది.

శ్రీశైలం గేట్లు ఎత్తేందుకు రెడీ

● ఏ క్షణంలోనైన గేట్లు తెరిచేందుకు ఏర్పాట్లు ● ఎగువ నుంచి శ్రీశైలానికి 4.34 లక్షల క్యూసెక్కుల వరద ● నిండుకుండలా మారిన తుంగభద్ర, ఆల్మట్టి

● లోతట్టు ప్రాంతాల్లో అప్రమత్తం చేస్తున్న అధికారులు

కర్నూలు: శ్రీశైలం జలాశయానికి భారీగా వరద ప్రవాహం చేరుతోంది. తుంగభద్ర, జూరాల ప్రాజెక్టుల ఎగువన భారీ వర్షాలు కురుస్తుండడంతో ఈ రెండు ప్రాజెక్టులకు వారం రోజుల నుంచి భారీ వరద వచ్చి చేరుతోంది. ఎగువన ఉన్న డ్యాములన్నీ నిండిపోవడంతో వచ్చిన నీటి వచ్చినట్లే దిగువకు విడుదల చేస్తున్నారు. ఈ క్రమంలో శ్రీశైలం జలాశయానికి భారీ వరద వచ్చి చేరుతోంది. ఆదివారం మధ్యాహ్నం సమయంలో 4,34,483 క్యూసెక్కుల నీరు శ్రీశైలం జలాశయంలోకి వచ్చి చేరుతున్నట్లు డ్యాం అధికారులు ప్రకటించారు. శ్రీశైలం డ్యాం పూర్తి స్థాయి నీటిమట్టం 885 అడుగులు కాగా ప్రస్తుతం.. 874 అడుగులకు చేరింది. తెలుగు రాష్ట్రాల్లో అడపా దడపా వర్షాలు కురుస్తున్నా.. మహారాష్ట్ర, కర్నాటకలోని కృాఎష్టా నది పరివాహక ప్రాంతాల్లో భారీ వర్షాలకు అల్మట్టి, నారాయణపూర్, జూరాల ప్రాజెక్టులకు వరద పోటెత్తుతోంది. ఇప్పటికీ ప్రాజెక్టుల్లో పూర్తి స్థాయి నీటిమట్టం చేరుకున్న నేపథ్యంలో ఎగువ నుంచి వస్తున్న వరదను వస్తున్నట్లే దిగువకు విడుదల చేస్తున్నారు. మరో వైవు కర్నాటకలోని తుంగభద్ర, ఏపీ పరిధిలోని సుంకేశుల జలాశయాలు కూడా నిండిపోవడంతో అటువైవు నుంచి కూడా వరద ప్రవాహం శ్రీశైలానికి వచ్చి చేరుతోంది. మరో 12 అడుగుల మేర నీటిమట్టం పెరిగితే శ్రీశైలం జలాశయం పూర్తిస్థాయికి చేరుకుంటుంది. దీంతో మంగళవారం లేదా బుధవారం శ్రీశైలం డ్యామ్ గేట్లు తెరిచేందుకు ఏపీ ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తున్నట్టు సమాచారం.

హిందువులేమైనా బిచ్చగాళ్లనుకుంటున్నారా?

● రంజాన్‌కు కోట్ల నిధులిస్తూ... బోనాల ఉత్సవాలకు నిధులెందుకివ్వరు? ● పాతబస్తీలో 24 దేవాలయాలకు రూ. 5 లక్షల బిచ్చమేస్తరా? ● భాగ్యలక్ష్మీ ఆలయాన్ని గోల్డెన్ టెంపుల్‌గా మార్చి తీరుతాం ● తబ్లిగీ జామేతకు రూ.2.4 కోట్ల నిధులివ్వడం సిగ్గు చేటు ● అక్బరుద్దీన్ ఒవైసీకి డిప్యూటీ సీఎం పదవి ఆఫర్ రెండు పార్టీల అవకాశవాదానికి పరాకాష్ట ● కొడంగల్ నియోజకవర్గం కాంగ్రెస్, మజ్లిస్ పార్టీల జాగీరా? : కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: రంజాన్ పండుగకు రూ.33 కోట్లు కేటాయిస్తరు. తబ్లిగీ జామాతే సంస్థకు రూ.2.4 కోట్లు ఇస్తరు... బోనాల పండుగ సందర్భంగా పాతబస్తీలోని దేవాలయాలకు రూ.5 లక్షలిస్తరా? హిందువులేమైనా బిచ్చగాళ్లనుకుంటున్నరా?...మీ దగ్గర బిచ్చమెత్తుకోవాల్నా? అంటూ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ రాష్ట్ర ప్రభుత్వ తీరుపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. బీజేపీ అధికారంలోకి రాగానే గల్లీగల్లీలో అధికారికంగా బోనాల ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహిస్తామని ప్రకటించారు. పాతబస్తీ భాగ్యలక్ష్మీ అమ్మవారి ఆలయాన్ని గోల్డెన్ టెంపుల్ గా మారుస్తామని ఉద్ఘాటించారు. బోనాల పండుగ సందర్భంగా పాతబస్తీలోని వివిధ ఆలయాల సందర్శనలో బిజీబిజీగా ఉన్న బండి సంజయ్ తొలుత భాగ్యలక్ష్మీ అమ్మవారి ఆలయాన్ని దర్శించుకున్నారు. పార్టీ నేతలతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గౌలిపురాలో ప్రధానమంత్రి మన్ కీ బాత్ ప్రత్యక్ష ప్రసారాలను వీక్షించారు. అంతకుముందు భాగ్యలక్ష్మీ ఆలయ సమీపంలో మీడియాతో మాట్లాడారు. ఏమన్నారంటే.... తెలంగాణ అక్కాచెల్లెళ్లు, అన్నదమ్ములకు... తెలంగాణ ఆడబిడ్డలందరికీ బోనాల పండుగ శుభాకాంక్షలు...ఇయాళ భాగ్యనగర్ ఆషాడ మాసం సందర్భంగా గల్లీగల్లీలో ప్రారంభమైన బోనాల జాతర రాష్ట్రవ్యాప్తంగా భక్తియుత ధార్మిక వాతావరణంలో వైభవంగా నిర్వహించుకుంటున్నాం. అన్ని కుటుంబాలు కలిసి సామూహికంగా ఆ తల్లికి బోనం సమర్పించుకుంటున్నాం. బోనం అంటే అమ్మవారికి ఇష్టంగా సమర్పించే నైవేద్యం. నైవేద్యం సమర్పిస్తే కష్టాలు తీరుతాయని నమ్మకం. 1908లో మూసీ నది వరదలతో హైదరాబాద్ మొత్తం అతలాకుతలమైతే... ఇట్లనే అమ్మవారికి మొక్కుకుంటే తగ్గిపోయింది. అప్పటి నుండి లాల్ దర్వాజా అమ్మవారికి బోనాల ఉత్సవాలను జరపడం ఆనవాయితిగా మారింది. భాగ్యనగరాన్ని కంటికి రెప్పలా కాపాడుతూ ఎల్లవేళలా రక్షిస్తున్న మన భాగ్యలక్ష్మీసహా అమ్మవార్లందరినీ దర్శించుకునేందుకు ఇక్కడికి రావడం ఆనందంగా ఉంది. 1869లో హైదరాబాద్‌లో ప్లేగ్ వ్యాధితో జనం పిట్టల్లా రాలిపోతుంటే.. ఈ వ్యాధి తగ్గితే అమ్మవారికి గుడి కట్టించి బోనాలు జరువుతామని అప్పటి జవాన్లు, ప్రజలు మొక్కుకున్నారు. అమ్మవారి దయతో ఆ వ్యాధి తగ్గిపోవడంతో సికింద్రాబాద్ మహంకాళి అమ్మవారి గుడి కట్టించి ఘనంగా బోనాల ఉత్సవాలు జరువుకుంటున్నం.ఈ పండుగకు ఓ సైంటిఫిక్ రీజన్ కూడా ఉంది. ఈ వానా కాలంలో అనేక రోగాలు వుట్టుకొస్తయ్. బోనం చుట్టూ పసువు వూస్తం. వేపాకులు కడ్తం. దీనివల్ల బ్యాక్టీరియా, వైరస్ లు నాశనమై మన ఆరోగ్యం పైలంగా ఉంటదని నమ్ముతం. ఇయాళ ఇటొస్తుంటే ఓ పెద్దాయన నాతో ఏమన్నడంటే....నాకు పాతబస్తీని చూస్తే గుబులు పట్టుకుంది. యాకత్ వురా కోమటివాడ, చందులాల్ బారాదరి, చావునిసహా పాతబస్తీలో చాలా ప్రాంతాల్లో ఇప్పుడు బోనాలు జరువుకునేందుకు పరిస్థితి లేదని బాధపడ్డడు. ఇతర ప్రాంతాల్లో

బోనాల పండుగకు హాజరయ్యే దుస్థితి ఏర్పడిందని వాపోయాడు. రాబోయేది బీజేపీ ప్రభుత్వమే. పాతబస్తీలోనే కదా... గల్లీగల్లీలో, బస్తీబస్తీలో అధికారికంగా ప్రతి ఏటా బోనాల పండుగ జరువుకునే అవకాశం రావాలంటే అన్ని వర్గాలను సమానంగా చూసే బీజేపీ ప్రభుత్వం రావాలి. అది కచ్చితంగా వచ్చి తీరుతుంది. దుర్రదుష్టమేమిటంటే... ప్రభుత్వాలు మారినా వివక్ష, సంతూష్టీకరణ విధానాలు మాత్రం మారడం లేదు.. పాతబస్తీలో బోనాల పండుగ నిర్వహణ కోసం 24 దేవాలయాలతో కమిటీ ఉంటే రూ.5 లక్షలు మాత్రమే ఇవ్వడం దారుణం. బిచ్చమెత్తుకునే దుస్థితి ఏర్పడింది. బోనాల పండుగకు వచ్చి పేపర్లకు ఫోజులిచ్చి గొప్పలు చెప్పుకోవడం కాదు... బోనాల పండుగకు ఎన్ని నిధులు కేటాయించినమని ఆత్మవిమర్శ చేసుకోవాలి.రంజాన్ పండుగకు రూ.33 కోట్లు ఇస్తున్నట్లు బడ్జెట్ లో ప్రతిపాదించారు.. మేమైనా వద్దన్నమా? ఇంకా రూ.10 కోట్లు ఇచ్చుకోండి. కానీ హిందూ పండుగలకు ఎందుకివ్వరు? బోనాలు, గణేష్ ఉత్సవాలతోపాటు నవరాత్రి ఉత్సవాలు జరువుకుంటాం కదా... ఎందుకు నిధులివ్వరు? భాగ్యలక్ష్మీ అమ్మవారి ఉత్సవాలకు ఎందుకు నిధులివ్వరు? బీజేపీ అధికారంలోకి వస్తే భాగ్యలక్ష్మీ ఆలయాన్ని గోల్డెన్ టెంపుల్ గా మార్చి తీరుతాం...

లైన్‌మెన్ రామయ్య సాహసం అభినందనీయం

● ప్రాణాలకు తెగించి కరెంటు పునరుద్ధరించారు ● ఎక్స్(ట్విటర్) వేదికగా మంత్రి గొట్టిపాటి ప్రశంసల వర్షం ● అల్లూరి జిల్లా సున్నంపాడు, వేరపల్లి మధ్య నిలిచిన విద్యుత్ సరఫరా ● కరెంటు తీగలపై నడిచి వెళ్లి పునరుద్ధరించిన లైన్‌మెన్ రామయ్య

అమరావతి: లైన్‌మెన్ కూర రామయ్య చేసిన సాహసం ఏపీ విద్యుత్ ఉద్యోగులందరికీ ఆదర్శనీయమని ఆంధ్రప్రదేశ్ విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు వరద ప్రవాహాన్ని సైతం లెక్కచేయకుండా విద్యుత్ తీగలపై నడిచివెళ్లి కరెంట్ వునరుద్ధరించడాన్ని మంత్రి కొనియాడారు. బంగాళాఖాతంలో అల్పపీడనం కారణంగా ఇటీవల భారీ వర్షాలు కురిసిన సంగతి తెలిసిందే. ఆ వర్షాలకు పలు జిల్లాల్లో వాగులు, వంకలు పొంగిపొర్లాయి. పంటలు నీట మునిగి రైతులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. అలాగే పలు గ్రామాలకు విద్యుత్ అంతరాయం ఏర్పడి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఆ సమయంలో అల్లూరి జిల్లా సున్నంపాడు, దేవరపల్లికి మధ్య నిలిచిపోయిన విద్యుత్‌ను ప్రాణాలకు సైతం తెగించి రామయ్య వునరుద్ధరించిన సంగతి మంత్రి రవికుమార్ దృష్టికి వచ్చింది. దీంతో ఎక్స్(ట్విటర్) వేదికగా మంత్రి ప్రశంసల వర్షం కురిపించారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ..ప్రజలకు సేవ చేసేందుకు తాము ఎప్పుడూ సిద్ధంగా ఉంటామని లైన్ మన్ రామయ్య నిరూపించారు. ఆయన చేసిన సాహసం తోటి ఉద్యోగులు అందరికీ ప్రత్యక్ష ఉదాహరణ. వరద ఉధ్ధూఎతిని సైతం లెక్క చేయకుండా తీగలపై నడిచి విద్యుత్ వునరుద్ధరించిన రామయ్యకు అభినందనలు. ఆయన సాహసం

ఇతర ఉద్యోగులకు ఆదర్శనీయం. సంక్షోభం నుంచి ఎలా బయటపడాలనే విషయంలో అందరికీ ఆయన స్ఫూర్తిగా నిలిచారు. ప్రజావసరాలను తీర్చడంలో ఎన్డీయే ప్రభుత్వం ఎల్లప్పుడూ ముందు ఉంటుందని రామయ్య నిరూపించారు.

బోనమెత్తిన భాగ్యనగరి

● అడుగడుగునా నీరాజనాలు ● తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలు ● ముత్తయిదువులు బోనం ఎత్తుకొని అమ్మవారి దర్శనం ● ఉత్కంఠ భరితంగా తెలంగాణ సాంప్రదాయాలు ● శివసత్తులు, కోలాటాలు, ఊరేగింపులు, ● పోతురాజుల విన్యాసాలు ● అత్యంతం ఆసక్తికరంగా కొనసాగిన తెలంగాణ సాంప్రదాయాలు

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: ఆషాడ మాసం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బోనాల సమర్పించారు తెలంగాణ ముత్తదువలు. అనాదిగా వస్తున్న సాంప్రదా యంలో భాగంగా బోనాలు అమ్మవారిని పూజించే హిందువుల పండుగ. ఈ పండుగ ప్రధానంగా హైదరాబాదు, సికింద్రాబాదు, తెలంగాణ, రాయలసీమలోని కొన్ని ప్రాంతాలలో జరువుకోబడుతుంది. సాధారణంగా జూలై లేక ఆగష్టులో వచ్చే ఆషాఢ మాసంలో ఈ పండుగను జరువుకుంటారు. పండుగ మొదటి, చివరి రోజులలో ఎల్లమ్మ దేవికి ప్రత్యేక పూజలు చేస్తారు..సంవత్సరానికి ఒకసారి భోజనం అని అర్థం కలిగిన బోనం దేవికి సమర్పించే నైవేద్యం. మహిళలు వండిన అన్నంతో పాటు పాలు, పెరుగు, బెల్లం, కొన్నిసార్లు ఉల్లిపాయలతో కూడిన బోనాన్ని మట్టి లేక రాగి కుండలలో తమ తల పై పెట్టుకుని, డప్పుగాళ్ళు, ఆటగాళ్ళు తోడ్కొని రాగా దేవి గుడికి వెళ్తారు. మహిళలు తీసుకెళ్ళే ఈ బోనాల కుండలను చిన్న వేప రెమ్మలతో, పసువు, కుంకుమ లేక కడి (తెల్ల ముగ్గ) తో అలంకరించి, దానిపై ఒక దీపం ఉంచడం కద్దు. మైసమ్మ, పోచమ్మ, ఎల్లమ్మ, పెద్దమ్మ, డొక్కాలమ్మ, అంకాలమ్మ, పోలేరమ్మ, మారెమ్మ మున్నగు పేర్లు కల ఈ దేవి గుళ్ళను దేదీప్యమానంగా అలంకరిస్తారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తరువాత బోనాలను రాష్ట్ర పండుగగా నిర్వహిస్తున్నారు. బోనాల సందర్భంగా మాసంలో దేవి తన వుట్టింటికి వెళుతుందని నమ్మకం. అందుకే భక్తులు ఈ పండుగ సమయంలో దేవిని దర్శించుకుని తమ స్వంత కూతురు తమ ఇంటికి వచ్చిన భావనతో, భక్తి శ్రద్ధలతోనేగాక, ప్రేమానురాగాలతో బోనాలను ఆహార నైవేద్యంగా సమర్పిస్తారు. ఈ తంతును ఊరడి అంటారు. వేర్వేరు ప్రాంతాల్లో పెద్ద పండుగ, ఊరపండుగ వంటి పేర్లతో

పిలిచేవారు. ఊరడే తర్వాతి కాలంలో బోనాలుగా మారింది. బోనాల పండుగ సందర్భంగా భారతీయ జనతా పార్టీ రంగారెడ్డి జిల్లా శాఖ కార్యదర్శి చెన్నమనేని స్రవంతి కూకట్ పల్లిలోని చిత్తరమ్మ దేవాలయంలో బోనం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.

చెవిరెడ్డి మోహిత్ రెడ్డి విడుదల

ఏపీ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ప్రస్తుత చంద్రగిరి ఎం ఎల్ ఏ వులివర్తి నాని పై దాడికి సంబంధించిన కేసులో నిన్న రాత్రి నుంచి ఈ రోజు ఉదయం వరకు వై సి పి అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి అరెస్టు లో పలు నాటకీయ పరిణామాలు చేసుకున్నాయి. శినవారం రాత్రి బెంగళూరు విమానాశ్రయంలో అరెస్ట్ చేసిన తిరుపతి పోలీసులు ఆదివారం స్థానిక యూనివర్సిటీ పోలీసు స్టేషన్ కు తీసుకువచ్చి 41 ఏ నోటీసు ఇచ్చి పంపించివేశారు. అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ మోహిత్ రెడ్డి తండ్రి మాజీ ఎం ఎల్ ఏ చెవిరెడ్డి భాస్కర రెడ్డి పోలీసు స్టేషన్ వద్దకు సహచరులతో చేరుకోవడంతో కొంత ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది . నిన్నటి వరకు ఇంటిలోనే ఉండి ఒక మిత్రుడి పెళ్ళికి వెళ్లి మళ్ళీ రావడానికి దుబాయ్ వెళ్తున్న తనపై తీవ్రవాది లాగా లుక్ అవుట్ నోటీసు ఇచ్చి అరెస్ట్ చేసి తీసుకురావడమేమిటని మోహిత్ రెడ్డి తీవ్రంగా అంటున్నారు. దీనిపై అధికారికంగా అధికారికంగా కోరువిప్పకున్నా పోలీసు అధికారులు మాత్రం కేసు విచారణ దశలో విదేశాలకు వెళ్తే కష్టమనే చట్ట ప్రకారం వ్యవహరించామని అభిప్రాయాన్నీ వ్యక్తం చేస్తున్నారు

లాల్ దర్వాజా సింహవాహిని మహంకాళి బోనాలు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: ఆషాధం నెలరోజులూ హైదరాబాద్ లో బోనాలు నిర్వహిస్తారు. చివరి ఆదివారం నాడు లాల్ దర్వాజా సింహవాహినికి బోనాలు సమర్పించడంతో ఉత్సవాలు ముగుస్తాయి. లాల్ దర్వాజా సింహవాహిని అమ్మవారిని అప్పట్లో బిజిలీ మహంకాళి అని పిలిచేవారు. హైదరాబాద్ రాజ్యానికి అప్పటి ప్రధానమంత్రి మహ రాజా కిషన్ ప్రసాద్ తొలిసారిగా బోనాలు సమర్పించారు. 1968లో కొందరు భక్తులు కలిసి ఆలయ నిర్మాణం పూర్తి చేశారు. కంచి కామకోటి పీఠాధిపతుల చేతుల మీదుగా సింహవాహినియైన మహాకాళి విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. సింహవాహనంపై అమ్మ ఉన్నందున కాలక్రమేణ బిజిలీ మహాకాళి అనే పేరు సింహవాహిని మహాకాళిగా ప్రసిద్ధి కెక్కింది. హైదరాబాదులోని గోల్కొండ, సికింద్రాబాద్ ఉజ్జయిని మహాకాళి ఆలయాలలో జరిగే బోనాల అనంతరం ఆషాధంలోని చివరి ఆదివారం నాడు సింహవాహిని బోనాలు చేయడం పరిపాటి. అమ్మవారికి బెల్లంతో చేసిన అన్నం, రోగ నివారిణియైన వేపాకు సమర్పిస్తారు. మూడో శుక్రవారం ఉదయం అభిషేకం, సాయంత్రం విశేష పూజలతో బోనాల ఉత్సవం ప్రారంభమవుతుంది. ఆదివారం ఉత్సవ ఘటాన్ని దగ్గరలో ఉన్న కాశీ విశ్వనాథ దేవాలయం నుండి మేళతాళాలతో తీసుకొచ్చి మహాకాళి ఆలయంలో ఉంచుతారు. ఉత్సవ విగ్రహానికి కూడా పూజలు చేస్తారు. ఆ తర్వాత బోనాలు సమర్పిస్తారు.

గొల్ల కురుమలను విస్మరించిన కాంగ్రెస్ ప్రభుత్వం

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి గొల్ల కురుమలకు రెండో విడత గొర్రెల పంపిణీ కార్యక్రమాన్ని చేపడతామని ఎన్నికల సందర్భంగా పేర్కొన్న కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో చేర్చి నిన్న ప్రవేశపెట్టిన బడ్జెట్లో నిధులు కేటాయించకపోవడం శోచనీయమని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు పైతర సాయికుమార్ అన్నారు. రాష్ట్రంలో గొల్ల కురుమలు సుమారు 15% నుండి 18% ఉన్నారని ఇంత జనాభా ఉన్న గొల్ల కురుమలను గుర్తించి ఆనాడు బిఆర్ఎస్ ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశపెట్టిందని ల్యాంగ్రెస్ ప్రభుత్వం విస్మరించడం సరి కాదని ఇప్పటికైనా వునరాలోచన చేసి బడ్జెట్ సవరించి గొర్ల పంపిణీకి నోచుకోని గొల్ల కురుమలకు రెండో విడత గొర్రెల పంపిణీ నగదు రూపంలో పంపిణీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.లేనియెడల గొల్ల కురుమల అగ్రహానికి గురికావాల్సి వస్తుందని ప్రభుత్వంలో ఉన్న గొల్ల కురుమల ప్రజాప్రతినిధులు ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని వారు అన్నారు.

వాలంటీర్లను వెంటనే విధుల్లోకి చేర్చుకోవాలి

ఏపీ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : వలంటీర్లను విధుల్లోకి తీసుకోవడానికి అనువుగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వాలంటరీ అసోసియేషన్ అధ్యక్షుడు షేక్ హుమాయూన్ భాష ఒక ప్రకటనలో కోరారు. ఆయన ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. మంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సారథ్యంలో రాష్ట్రంలో తెలుగుదేశం– జనసేన– భారతీయ జనతా పార్టీ సంకీర్ణ కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత మొట్టమొదటి దెబ్బ పడింది వాలంటీర్ల మీదే. వారి ఉద్యోగాలు గాల్లో దీపం అయ్యాయి. ఉందా? ఊడిందా? అనే దుస్థితిని ఎదుర్కొంటోన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చంద్రబాబు, పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేష్ ఎన్నికల సమయంలో వాలంటీర్లపై వరాల సునామీ గుప్పించిన విషయం తెలిసిందే. తాము అధికారంలోకి వస్తే ప్రతి నెలా 10,000 రూపాయల జీతం ఇస్తామని హామీ ఇచ్చారు. ఏ ఒక్క వాలంటీర్‌ను కూడా తాము తొలగించబోమంటూ పదే పదే చెప్పుకొచ్చారు. అయితే అధికారంలోకి వచ్చిన తొలి నెలలోనే వాలంటీర్లకు తమ దెబ్బ రుచి చూపించారు చంద్రబాబు, పవన్ కల్యాణ్, నారా లోకేష్. 10,000 రూపాయల జీతం మాట అటు ఉంచితే ఉద్యోగం ఉందా? లేదా? అనే భయాందోళనలతో గడుపాల్సిన పరిస్థితిలో పడ్డారని తెలిపారు. ఈ నెల వృఎద్ధాప్య పింఛన్ పంపిణీ బాధ్యతలను సచివాలయ ఉద్యోగులకు అప్పగించడమే దీనికి నిదర్శనమని చెప్పారు. దీనిపై రాష్ట్ర వాలంటరీ అసోసియేషన్ అధ్యక్షుడు షేక్ హుమాయూన్ భాష, ఉపాధ్యక్షుడు వెంకట్.. మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామికి లేఖ రాశారు. రాజీనామా చేయకుండా విధుల్లో పాల్గొంటోన్న వాలంటీర్లకు ప్రతి నెలా 10,000 రూపాయల వేతనాన్ని ఇస్తామంటూ ఎన్నికల సమయంలో హామీ ఇచ్చారని, దీన్ని వెంటనే అమలు చేయాలని అన్నారు. అలాగే– వాలంటీర్లకు ఉద్యోగ భద్రత కల్పించడానికి అవసరమైన విధి విధానాలపై ఆదేశాలను జారీ చేయాలని కోరారు. తమ జీతాలను నిలిపివేయాలంటూ అధికారుల నుంచి ఎలాంటి మౌఖిక, రాతపూరక ఆదేశాలు అందనప్పటికీ.. కొంతమంది పంచాయితీ డీడీఓలు అత్యుత్సాహాన్ని ప్రదర్శిస్తోన్నారని, ఫలితంగా గందరగోళం ఏర్పడిందని హుమాయూన్ భాష అన్నారు. అన్ని పంచాయితీల్లో ఒకట్రెండు నెలలుగా జీతాలకు సంబంధించిన ఎలాంటి బిల్స్ పెట్టలేదని వాపోయారు. చంద్రబాబుకు చెవిరెడ్డి సవాల్ ఎవరికి ఇష్టం వచ్చినట్లు వాళ్లు ప్రవర్తిస్తూ తమ జీవితాలతో ఆడుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తమను ఇబ్బంది పెడుతున్న అధికారులపై చర్యలు తీసుకోవాలనీ డిమాండ్ చేశారు. డీడీఓలు కొందరు వాలంటీర్ల పట్ల అవహేళనగా మాట్లాడుతున్నారని, ఇది సరికాదని అన్నారు. ఎన్నికల సమయంలో లక్షమందికి పైగా వాలంటీర్లు రాజీనామాలు చేశారని, అలాంటి వారిని మళ్లీ విధుల్లోకి తీసుకోవాలని హుమాయూన్ భాష మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామికి విజ్ఞప్తి చేశారు.

రుపీక్ ఫిన్‌టెక్ ప్రైవేట్ లిమిటెడ్

45/బి, శుభం కాంప్లెక్స్, 1 ఎ మెయిన్, జే పీ నగర్ మూడవ ఫ

హడావిడిగా

హడావిడిగా
పడుతూ లేస్తూ
నడుస్తూ పోతున్నారు
గంపెడాశల్ని మోస్తూ
గుంపులు గుంపులుగా
తలదించుకు పోతున్నారు
చీకటి గుహల్లోంచి,
రేపటి ఊహల్లోకి,
త్వరత్వరగా తరలిపోతున్నారు
కనులెత్తి చూసినా
వినువీధిలో కనిపించేవి
హరివిల్లు సొగసులు

క్షణమాగి నించున్నా
ముంచెత్తి పోయేవి
నూటొక్క రాగాలు
పక్కన గమనించినా
రెక్కలు తొడిగేవి
చక్కని స్నేహ బంధాలు
గమనించకనే,
తల దించుకునే
ముగిసిపోతున్నాయి గమనాలు
మాయమౌతున్నాయి అడుగుల జాడలు

డా.డి.వి.జి. శంకరరావు,మాజీ ఎంపీ.
9440836931

ప్రకృతి ఒడిలో

బిడ్డకు జన్మనివ్వాలనే స్వార్థంతో తన రక్తాన్ని పంచి పునర్జన్మ పొందుతుంది తల్లి
తల్లిని బిడ్డలా చూసుకునే స్వార్థం బిడ్డకి ఉంటే బాగుండు
బిడ్డ ఏడవకూడదనే స్వార్థంతో స్తన్యం అమృతంగా మారుస్తుంది తల్లి .
తల్లి మనస్సు చెమ్మగిల్ల కూడదనే స్వార్థం బిడ్డకి ఉంటే బాగుండు
బిడ్డ బుడి బుడి అడుగులతో మురిసి పోవాలనే స్వార్థంతో చెయ్యిపట్టి అడుగులు నేర్పుతుంది తల్లి .
తల్లి నడవలేని స్థితిలో తనకు ఊతమవ్వాలనే స్వార్థం బిడ్డకు ఉంటే బాగుండు
బిడ్డ కడుపు నింపాలనే స్వార్థంతో ఆకలి మరచిపోతుంది తల్లి .
తల్లి ఆకలితో ఉండకూడదనే స్వార్థం బిడ్డకు ఉంటే బాగుండు
బిడ్డ అన్నింటా ముందుండాలనే స్వార్థం తో సమయాన్ని వెచ్చిస్తుంది తల్లి
తల్లి కోసం కొంత సమయం కేటాయించాలనే స్వార్థం బిడ్డకి ఉంటే బాగుండు
బిడ్డ అవసరాలు తీర్చాలనే స్వార్థంతో తనకేమవసరమో మర్చిపోతుంది తల్లి
తల్లికి ఆసరాగా నిలబడి తన అవసరం గుర్తించే స్వార్థం బిడ్డకి ఉంటే బాగుండు.
బిడ్డ ఆరోగ్యంగా ఉండాలనే స్వార్థంతో కనిపించని దైవాన్ని వేడుకుంటుంది తల్లి
కనిపించే తల్లిలోని దైవత్వాన్ని చూడగలిగే స్వార్థం బిడ్డకి ఉంటే బాగుండు
బిడ్డ కలలను నెరవేర్చాలనే స్వార్థంతో బిడ్డ కలనే తన కలగా మార్చుకుంటుంది తల్లి
తల్లి చిరకాల స్వప్నాన్ని నిజం చేయాలనే స్వార్థం బిడ్డకి ఉంటే బాగుండు .
బిడ్డ నడిచే దారిలో వెలుగునింపాలనే స్వార్థంతో కొవ్వొత్తిలా కరుగుతూ వెలుగునిస్తుంది తల్లి .
తల్లికళ్ళలో వెలుగు చెదరనివ్వకూడదనే స్వార్థం బిడ్డకి ఉంటే బాగుండు
బిడ్డకి బంగారు భవిష్యత్తును ఇవ్వాలనే స్వార్థంతో తలకు మించిన భారాన్ని మోస్తుంది తల్లి .
తల్లి భారం కాదనే స్వార్థం బిడ్డకి ఉంటే బాగుండు ..
బిడ్డ తప్పులను సరిదిద్దాలనే స్వార్థంతో మృదువుగా దండిస్తుంది తల్లి
తల్లి దండన దీవెనగా భావించే స్వార్థం బిడ్డకి ఉంటే బాగుండు.
బిడ్డకు ఏ కీడు వాటిల్లకూడదనే స్వార్థంతో తల్లి కల్మషంలేని ప్రేమను రక్షగా కడుతుంది
తల్లి గొప్పతనాన్ని ఎరిగి రక్షణ గా ఉండాలనే స్వార్థం బిడ్డకి ఉంటే బాగుండు .
బిడ్డ దీర్ఘాయువు పొందాలనే స్వార్థంతో తన ఆయుష్షు ను కూడా పోసుకోమంటుంది తల్లి .
తల్లి పై తను చూపించే ప్రేమకు దీర్ఘాయువు ఉండాలనే స్వార్థం బిడ్డకి ఉంటే బాగుండు.

ధూళిపాళ్ళ మాధవికిషోర్ 9949735253

మొయిలు హొయలు

గగన వీధుల్లో
తుషార బిందువులతో తడిసి
తొలిపొద్దు పొడుపున విరిసే
పత్తిపువ్వు విచ్చినట్లు..
తెల్లని పాలకంకి నవ్వినట్లున్న
సొగసరి మేఘాలు
తెలిమంచు అందాలతో
సొంపైన ఆకృతులు పొందుతూ
సాగుతున్నాయి వయ్యారి భామల్లా...
ఆ పయోధరాలు
సాయం సంధ్యలో...
పసుపు ఆరబోసినట్లు,
కొద్దిసేపటికి..
కుంకుమపూలు ఆరబోసినట్లు..
మరోసారి అరుణమందారంలా..
ఇంకోసారి పారాణిలా
రూపాంతరంచెందుతున్నాయి.

శారద రాత్రిలో
తెల్లని కాదంబినిలు నిశాసతి కంఠాన
ముత్యాల హారంలా భాసిస్తున్నాయి.
పగలంతా సూరీడి వేడి చూపులను
కసురుకుంటూ,
రేయంతా నెలరాజును చూసి
మురిసిపోతూ,
తుంటరి బావకు అందని
కొంటెకోణంగి మరదల్లా...
సాగుతుంది నీరదము.
ఏ చిత్రకారుడి నైపుణ్యమగును
ఆ అభ్రముల రంగుల్ని చిత్రీకరించ..
ఏ కవి తరమవును...
మొగిలునంటిన ఇంద్రధనుస్సు
రమణీయ శోభ వర్ణింప.

వేమూరి శ్రీనివాస్
9912128967

పాండురంగ మహాత్మ్యం కథా సంగ్రహం

వనం జ్వాలా నరసింహారావు
8008137012

భారతదేశంలో కాశీ గొప్ప పుణ్య క్షేత్రం. అది గొప్ప శైవ స్థలం. దాని సమీపంలో గంగానది పారుతుంటుంది. దానికి ఇరుపక్కలా మునీశ్వరులు ఆశ్రమాలు ఏర్పాటు చేసుకొని తపస్సు చేసుకుంటారు. వారిలో అగస్త్య మహర్షి ముఖ్యుడు. ఆయన భార్య మహా పతివ్రత లోపాముద్ర. ఇక అగస్త్యుడి గొప్పతనాన్ని పొగడడం ఎవరికీ సాధ్యం కాదు. ఇలా వుండగా ఒకప్పుడు వింధ్య పర్వతానికి, మేరు పర్వతానికి ఎవరు ఎత్తైన వారని పోటీ వచ్చింది. వింధ్య పర్వతం ఆకాశమంత ఎత్తు పెరిగింది. సూర్యచంద్రుల చలనం అరికట్టబడింది. లోకాలు బతకడం కష్టమైపోయింది. వింధ్య పర్వతం గర్వం అణచడం ఎలాగా అని దేవతలు ఆలోచించారు. వారంతా అగస్త్యమునిని ప్రార్థించారు. అగస్త్యుడు భార్యాసమేతంగా, కొంతమంది శిష్యులతో సహా దక్షిణాభిముఖుడై బయల్దేరాడు. అగస్త్యుడిని చూసిన వింధ్య పర్వతం భయపడి అణగిపోయింది. ఆ తరువాత లోపాముద్రతో కలిసి అగస్త్యుడు చాలా దూరం నడచి వెళ్లాడు. భార్య అలసట పోగొట్టడానికి ఆ ప్రాంతాలను వర్ణించి చెప్పసాగాడు అగస్త్యుడు.

కొన్నాళ్లకు తుంగభద్రానదిని సమీపించారు. ఆ నదిలో స్నానం చేశారు. జపానుష్ఠానాలను జరుపుకున్నారు. అక్కడి నుండి ముందుకు పోయి కుమారస్వామి వున్న కొండ ఎక్కారు. ఆయన్ను సేవించారు. ఆయన్ను అగస్త్యుడు స్తుతించాడు. కుమారస్వామి ద్వారా సమస్త క్షేత్ర మహాత్మ్యాలను తెలుసుకున్నాడు. దేవుడు, తీర్థము, క్షేత్రము ఒకే చోట కూడి వున్న ప్రదేశం ఏదైనా వున్నదా అని కుమారస్వామిని అడిగాడు అగస్త్యుడు. దీనికి సరైన సమాధానం చెప్పగలవాడు ఈశ్వరుడు తప్ప అన్యులు ఎవరూ లేరని కాబట్టి అందరం కలసి ఆయన దగ్గరికి పోయి ఆయన్ను దర్శించుకుని ఆయన్నే ప్రశ్నించుదామని అన్నాడు కుమారస్వామి. వెంటనే అంతా ప్రయాణమయ్యారు. వారికి పోను పోను అల్లంత దూరంలో కైలాసగిరి కనిపించింది. దాన్ని అధిరోహించారు కుమారస్వామి ఆయన వెంట వున్నవారు.

ఆ సమయంలో ఉమాదేవి ఉద్యానవనంలో భర్త శివుడితో ఏకాంతంగా వున్నది. ఆమె అప్పుడు ఆయన పాదాలకు నమస్కారం చేసి క్షేత్ర, తీర్థ, దేవతాసమాగమ మొందిన పుణ్యస్థలం గురించి వివరించమని అడిగింది. జవాబు చెప్పబోయేటంతలో కుమారస్వామి వచ్చిన విషయం చెప్పారు ఆయనకు సేవకులు. కుమారస్వామి అగస్త్య సమేతంగా పార్వతీ పరమేశ్వరులను దర్శించుకున్నాడు. అంతా ఉచితాసనాలమీద కూచున్నారు. వారి రాకకు కారణం అడిగాడు శివుడు.

జవాబుగా కుమారస్వామి తండ్రికి నమస్కారం చేసి, క్షేత్ర దైవత తీర్థాలు మూడూ ప్రధానంగా వుండే స్థలాన్ని గురించి తెలియచేయమని అగస్త్య మునీంద్రుడు తనను అడిగాడని, ఆ విషయాన్ని తండ్రిగారి ద్వారా వినాలనుకుని అంతా ఇక్కడికి వచ్చామని, కాబట్టి అలాంటి భుక్తి, ముక్తి దాయకమైన గొప్ప క్షేత్రముంటే దాన్ని గురించి చెప్పమని కోరాడు. అతడి తల్లి పార్వతి కూడా ఆ ప్రశ్నే అడిగిందని అంటూ, విష్ణుమూర్తిని ధ్యానించి చెప్పడం మొదలుపెట్టాడు.

ఘర్మవీరానది భైమీనదిలో కలిసిన చోట దక్షిణ తీర్థాన కల తీర్థక్షేత్రాలు పౌండరీకాలని ప్రసిద్ధి చెందాయని, అక్కడ దేవదేవుడైన లక్ష్మీవల్లభుడు పాండురంగడు అన్న పేరుతో ప్రఖ్యాతిగాంచాడని, అదే కుమారస్వామి, అగస్త్యుడు అనుకుంటున్న ఉత్తమ స్థలం అని శివుడు చెప్పడం ప్రారంభించాడు. ద్వాపర యుగానంతరం పుండరీకుడు అనే ముని అక్కడ ఘోరమైన తపస్సు చేయగా శ్రీకృష్ణుడు అతడికి ప్రత్యక్షమయ్యాడు. అతడి కోరిక ఏమిటని అడిగాడు. భక్తపక్షపాతైన శ్రీకృష్ణుడు తన మనోహర రూపంతో ఎప్పుడూ అక్కడే వుండాలని, అక్కడి తీర్థక్షేత్రాలు తన పేరుమీద ప్రసిద్ధమై వుండాలని వరాన్ని కోరాడు పుండరీకుడు. శ్రీకృష్ణుడు సమ్మతించి ఆ క్షేత్రాన్ని పౌండరీ క్షేత్రమని ప్రసిద్ధి చెందుతుందని చెప్పి తాను అక్కడే నిలిచి పోయాడు. ఆ క్షేత్రం లోకోత్తరమైనదని శివుడు చెప్పగా పుండరీకుడు గురించి మరింత వివరంగా చెప్పమని కోరాడు కుమారస్వామి. అలాగే అతడు కోరినట్లు చెప్పసాగాడు శివుడు.

పుండరీకుడు సామాన్యుడు కాదు. అతడు వివేకనిధి. గొప్ప బుద్ధికలవాడు. నిరంతరం విష్ణుమూర్తిని స్మరించేవాడు. ఆ లక్ష్మీనారాయణుడు నిరంతరం పుండరీకుడి హృదయ కమలాన కొలువై వుండేవాడు. పుండరీకుడు మాతాపితలను ప్రత్యక్ష దైవాలుగా భావించి వారంటే అమితమైన భక్తి భావం కలిగి వుండేవాడు. తల్లితండ్రులను ఇద్దరినీ భార్యాసమేతంగా సేవించేవాడు. అనునిత్యం దేవతార్చన చేసి భోజనాన్ని మొదలు తల్లితండ్రులకు పెట్టి తరువాత తాను, తన భార్య చేసేవారు. వారి మరణానంతరం వారికి గయలో పిండ ప్రదానం చేసి వారు పుణ్యలోకాలకు పోయేట్లు చేశాడు. ఆ తరువాత అణకువ కల కొడుకులను కని పితృదేవతల ఋణాన్ని తీర్చుకున్నాడు. చివరకు పుండరీకుడు అడవికి పోయి విష్ణుమూర్తినే నమ్మి ఘోరమైన తపస్సు చేశాడు.

పుండరీకుడు చేసిన తపస్సుకు మెచ్చి బాలకృష్ణ రూపంలో శ్రీమహావిష్ణువు ఆయనకు దర్శనం ఇచ్చాడు. ఇష్టమైన వరాలను కోరుకొమ్మని పుండరీకుడికి చెప్పాడు. శ్రీకృష్ణుడిని స్తుతిస్తూ, పుండరీకుడు, ఆయన మనోహరమైన రూపంతో అక్కడే వుండమని, తన పేరుమీద ఆ క్షేత్రం ప్రసిద్ధి చెందాలని వరం కోరాడు. అలాగే వరం ఇచ్చాడు శ్రీకృష్ణుడు. ఇతర క్షేత్రాలలో పూజలు చేస్తే కలిగే పుణ్యం కంటే పౌండరీక క్షేత్రంలో చేసే పూజలు వేయిరెట్ల ఫలితాలను ఇస్తాయి. అక్కడ ఒక్క రోజుంటే చాలు, మోక్షం లభిస్తుంది. ఎంతో అదృష్టం ఉన్నవారికి మాత్రమె పాండురంగ క్షేత్ర నివాసం లభిస్తుంది.

ఇలా చెప్పిన శివుడు, మంత్రపూర్వక స్నానం చేసిన తరువాత పాండురంగడిని పూజించాలన్నాడు. ఒక్కో ఋతువులో ఒక్కో విధంగా అక్కడున్న శ్రీకృష్ణుడిని పూజించాలని చెప్పాడు. పాండురంగడి విగ్రహం చుట్టూ కల 25 మూరల ప్రదేశంలో ఎక్కడ పూజించినా అది అతడి క్షేత్రమూర్తిని పూజించినట్లే అవుతుంది. పాండురంగడికి పడమటి దిక్కున పద్మ తీర్థం వున్నది. అక్కడే నరనారాయణులున్నారు. ఈ శాన్య దిశలో కుండల తీర్థం వున్నది. అక్కడ నరసింహుడు 32 చేతులతో వున్నాడు. అక్కడే అనేక తీర్థాలున్నాయి.

పరమ శివుడు ఈ విధంగా పౌండరీక క్షేత్రాన్ని గురించి చెప్పిన తరువాత కుమారస్వామి అగస్త్యాది మునులతో కూడి మరలి పోతుండగా శివుడి దగ్గరికి వస్తున్న నారదుడు వారిని చూశాడు. వారెందుకు వచ్చారని శివుడిని అడిగాడు నారదుడు. విషయాన్ని చెప్పాడు శివుడు. ఆ విషయాన్ని తనకు కూడా సవివరంగా చెప్పమని కోరాడు నారదుడు. అవన్నీ మళ్లీ చెప్పిన శివుడు అక్కడి నరసింహ క్షేత్రం గొప్పదనాన్ని తెలియచేస్తూ ఒక ఇతిహాసాన్ని చెప్పాడు.

కళింగ దేశాభరణం అయిన పిఠాపురంలో ఒక బ్రాహ్మణ శ్రేష్టుడు వుండేవాడు. అతడికి ఒక కొడుకు కలిగాడు. అతడి పేరు నిగమశర్మ. మన్మథాకారుడు. విద్వాంసుడైనప్పటికీ పోకిరీగా నగరంలో తిరిగేవాడు. యువతులను అనుభవించేవాడు. వాడికి భార్య అంటే పరమ అసహ్యం. వేశ్యలంటే పరమ ప్రేమ. తాతతండ్రులు ఇచ్చిన ఆస్తిని నాశనం చేశాడు. వీడి గతేమి కానున్నదో అని ప్రజలు ఆశ్చర్యపడేవారు. చివరకు ఉన్నదంతా పోయిన తరువాత నిగమశర్మ అవమానాల పాలయ్యాడు.

ఇదిలా వుండగా సమీప గ్రామంలో వున్న నిగమశర్మ జ్యేష్ట సోదరి ఒకనాడు వచ్చి ఇంటిని చక్కబరిచింది. ఎక్కడికో పోయిన నిగమశర్మ ఇంటికి వచ్చాడు. అతడికి సకల విధాలైన మర్యాదలు చేయించింది సోదరి. కాసేపు కఠినంగా, కాసేపు అనునయంగా మాట్లాడింది. తమ్ముడి సంసార బరువు బాధ్యతలు గుర్తు చేసింది. నిగమశర్మ ఆమె మాటలకు సద్బుద్ధితో ఆదరించాడు. ఇంట్లో సుఖంగా వుండసాగాడు. పూజాపునస్కారాలు చేయసాగాడు. భార్యను గౌరవించసాగాడు. అవన్నీ కపట బుద్ధితో చేస్తున్న సంగతి ఎవరికీ తెలియదు. ఒకనాడు అక్కవి, భార్యవి నగలు అపహరించి పారిపోయాడు. అలాపోతూ ఒక కారడివిలో ప్రవేశించాడు. దొంగలు అడ్డుకొని ఆయన దగ్గరున్న బంగారాన్ని అపహరించి, అతడిని గాయపరచి పోయారు.

అప్పుడు ఒక కాపువాడు నిగమశర్మను చూసి తన ఇంటికి తీసుకునిపోయాడు. పెక్కు రీతుల సేవ చేశారు. చికిత్స చేశారు. అతడు బతికి బయట పడి పూర్తి ఆరోగ్యవంతుడయ్యాడు. ఆ ఇంటి కోడలికి నిగమశర్మ మీద మనసు పడింది. తనకు మేలు చేసిన కాపువాడికే ద్రోహం చేయడానికి పూనుకున్నాడు నిగమశర్మ. కోడలితో కామక్రీడలు సలపసగాడు. కాపు యువతిని ఎక్కడికైనా ఎత్తుకుపోవాలని సమయం కోసం ఎదురు చూడసాగాడు. అదే రోజుల్లో రాజుగారు జాతర చాటించడం, అదే అదనుగా కోడలిని తీసుకుని నిగమశర్మ దేశాంతరం పోవడం జరిగింది. ఇరువురూ భయంతో, వేగిరపాటుతో ప్రయాణం చేస్తూ ఒక భయంకరమైన అడవిని ప్రవేశించారు. అక్కడున్న ఒక బోయపల్లెను చేరారు. బోయవారితో కలిసిపోయారు. కులభ్రష్టులయ్యారు ఇద్దరూ. కొంత కాలానికి ఆ కాపు వనిత పరలోకానికి పోయింది. ఆ తరువాత ఒక మాలపడుచును ప్రేమించి, ఆమెతో వుండడం ప్రారంభించాడు నిగమశర్మ. ఆ జంటకు ఇద్దరు కొడుకులు కలిగారు. ఒకనాడు నిగమశర్మ అడవికి పోయిన సమయంలో గుడిసెలో వున్న అతడి ప్రేయసి, కొడుకులు, ఆకస్మికంగా గుడిసెకు నిప్పు అంటుకొనడం వల్ల అందులో పడి కాలిపోయారు. ఇంటికి వచ్చి ఇది గమనించిన నిగమశర్మ అమితంగా దుఃఖించాడు. అలా దుఃఖిస్తూ దైవ యోగం వల్ల, ఎక్కడైతే హిరణ్యకశిపుడిని నరసింహస్వామి చీల్చి చంపాడో అక్కడికి వచ్చాడు. పూర్వజన్మ సుకృతం వల్ల ఆ పుణ్యతీర్థంలో స్నానం చేసి నరసింహస్వామిని దర్శించాడు. స్వామి ఎదురుగుండా చనిపోయిన భార్యను తలచుకుంటూ విపరీతంగా దుఃఖపడ్డాడు. అలా చాలా రోజులు గడిచాక నిగమశర్మ దుర్బలుడై ప్రాణాలు కోల్పోయాడు.

యమకింకరులు అతడిని పాశాలతో బంధించి పలురకాలుగా బాధించారు. నిగమశర్మ పెద్దగా అరిచాడు. అతడి మొర ఆలకించిన విష్ణు చక్రం యమదూతలను తరిమేసింది. విష్ణు దూతలు నిగమశర్మను శ్వేత ద్వీపానికి గరుడ వాహనం మీద తీసుకుపోయారు. భూలోకంలో వున్నప్పుడు మహాపాపైనప్పటికీ నరసింహ క్షేత్రంలో మరణించిన కారణాన అతడికి ఉత్తమ గతి కలిగింది. ఇలా నరసింహ క్షేత్ర గొప్పదనాన్ని చెప్పిన శివుడు తాను ఆ క్షేత్రానికి దక్షిణ భాగాన పార్వతితో సహా నివసించి వుంటానని, మహాపాపులైనా అక్కడ మరణిస్తే ఇంద్రపదవిని పొందగలరని అన్నాడు. ఆ తరువాత నారదుడి కోరిక మేరకు మరిన్ని వివరాలను చెప్పాడు.

నృసింహ క్షేత్రం దగ్గరనే పౌండరీక క్షేత్రం వున్నదని, ఆ క్షేత్రం మధ్యలో శ్రీకృష్ణుడు పాండురంగడు అనే పేరుతో వెలిసాడని, దానికి కారణం చెప్పాడు. పూర్వం పుండరీకుడు అనే మహాముని అక్కడ ఘోరమైన తపస్సు చేశాడు. అదే సమయంలో భూదేవి కోరిక మేరకు భూభారాన్ని మాన్పించడానికి శ్రీహరి యాదవ కులంలో దేవకీ-వసుదేవులకు కృష్ణుడుగా పుట్టాడు. శతగోపుడి కూతురుగా బ్రహ్మ పంపిన శక్తి రాధ పుట్టింది. రాధాకృష్ణులలో పరస్పర ప్రేమ అంకురించింది. మాధవుడే తనకు భర్త కావాలని రాధ తపస్సు చేయసాగింది. రాధకు శ్రీకృష్ణుడు ప్రత్యక్షమయ్యాడు. ఆమెను తన అర్ధాంగిగా చేసుకొని సంతోషించాడు. ఇరువురూ సమస్త భోగాలను అనుభవించారు.

ఇదిలా వుండగా తపస్సు చేస్తున్న పుండరీకుడికి బ్రహ్మ ప్రత్యక్షమయ్యాడు. ఆయన అభీష్టం ఏమిటో చెప్పమని అడిగాడు. హరిమీద భక్తిని, ధర్మ మార్గాన్ని వీడనట్టి బుద్ధిని ప్రసాదించమని కోరాడు పుండరీకుడు. అలాగే వరమిచ్చాడు బ్రహ్మ. ఆ తరువాత మూడవనాడు శ్రీకృష్ణుడు ఐదేళ్ల వయసువాడై ప్రత్యక్షమయ్యాడు. ఆయన్ను పలురకాలుగా స్తుతించాడు పుండరీకుడు. ఏం వరం కావాలో కోరుకొమ్మన్నాడు శ్రీకృష్ణుడు. ఆయన తనకు దర్శనమిచ్చిన ఆకారంలోనే ఆ పుణ్య క్షేత్రంలో నిలిచి సకల జనులకు మోక్షరాజ్యాన్ని ఇవ్వమని కోరాడు పుండరీకుడు. అలాగే అనుగ్రహించానన్నాడు శ్రీకృష్ణుడు. ఇక నుండి అదే తన శ్వేత ద్వీపమని, భక్తుల కోరికలు తీర్చడానికి తాను అక్కడే వుంటానని అన్నాడు. దేవతలంతా విష్ణుదేవుడి దయకు ఆశ్చర్యపడి ఆయన్ను, పుండరీకుడిని పొగిడారు. ఎవరు పుండరీక తీర్థంలో స్నానం చేసి శ్రీకృష్ణ పరమాత్మను అర్చిస్తారో వారు శాశ్వతజ్ఞాన సంతోషాలతో కూడి వుంటారని శివుడు నారదుడికి చెప్పాడు. పౌండరీక తీర్థంలో హరిమూర్తిని సేవిస్తే సర్వవిధ పాపాలనుండి విముక్తి పొంది దివ్యపదము పొందగలరన్నాడు.

గోవు, కాకి, హంస, చిలుక, పాము, తేనెటీగ ఆదేవుడిని సేవించి ఉత్తమ జన్మలను పొంది ముక్తి పొందిన విషయాన్ని కూడా శివుడు వివరించాడు.

ఒకనాడు శ్రీకృష్ణుడు రాసక్రీడ సల్పుతూ మురళి వాయిస్తుండగా ఒక హెూమధేనువు పాలు కురిపించింది. గాలికి ఆ పాలనురుగు బిందువు ఒకటి వచ్చి కృష్ణుడి తలమీద పడింది. ఆ పుణ్య విశేషం వల్ల ఆ గోవు చనిపోయిన తరువాత ఒక వైష్ణవ భక్తుడికి సుశీల అనే పేరుతో కూతురుగా జన్మించింది. భర్త తిట్టినా, కొట్టినా భూదేవికి వున్నంత ఓర్పుతో వుండేది. మగడు పెట్టే బాధలన్నిటినీ సహించేది. ఇలా వుండగా వారింటికి ఒకనాడు ఒక కపట బ్రహ్మచారి భోజనం కోసం వచ్చాడు. తనకు ఆకలిగా వున్నదని ఏదుంటే అది పెట్టమని అడిగాడు బ్రహ్మచారి. అలా పెట్టితే తనకు పాపం తగులుతుందని ఆమె భావించింది. చివరకు అతడి కోరిక కాదనలేక ఇంట్లో వున్న చల్ది అన్నాన్ని పెట్టింది. ఆమె పెట్టింది తిని ఇంకా-ఇంకా కావాలన్నాడు. భర్త తెచ్చుకున్న చక్కర పాకం అప్పాలు కూడా పెట్టింది. అయినా సంతృప్తి చెందలేదు అతడు. సుశీల అగ్నిహెూత్రుడిని ప్రార్థించగా ఆయన అనుగ్రహించి రకరకాల వంటకాలు సమకూర్చాడు.

అప్పుడు కపట బ్రహ్మచారి కృష్ణుడి వేషంలో కనిపించి, సుశీలను పరీక్షించడానికి అలా చేశానని చెప్పాడు. తన పరీక్షలో ఆమె నెగ్గిందని అన్నాడు. ఆ రోజు నుండి ఆమె భర్త మంచివాడుగా మారుతాడని, వారికి ఐశ్వర్యం చేకూరుతుందని, ఆమె నూరేళ్లు భూలోకంలో జీవించి భర్తతో కూడి వైకుంఠానికి చేరుతుందని చెప్పాడు. ఆ విధంగా విష్ణుమూర్తి వరమిచ్చి అదృశ్యమయ్యాడు. ఆయన చెప్పినట్లే సుశీల, ఆమె భర్త విష్ణువు మీద భక్తి కలవారై ఎన్నో వ్రతాలను చేసి సుఖపడ్డారు. వైకుంఠానికి చేరారు.

ఇదిలా వుండగా ఒక కాకి పాండురంగ క్షేత్రంలో విష్ణు దేవుడి గుడి ఎదుట వున్న ఒక రావి చెట్టుమీద గూడు కట్టుకొని నివసిస్తూ వున్నది. ఒకనాడు ఆ కాకి పాండురంగడి దేవాలయం వాకిట బలిపీఠం మీదున్న మెతుకులు తినడానికి రివ్వున ఎగిరి రాగా దాని వెడల్పు రెక్కల వల్ల పుట్టిన పెనుగాలికి అక్కడున్న దుమ్ము కొట్టుకొని పోయింది. అందువల్ల ఆ కాకికి పూడవడం వల్ల అనంత పుణ్యరాశి కలిగింది. పుణ్యలోక ప్రాప్తి కలిగింది.

శ్రీకృష్ణుడి దేవాలయంలో ఒక కలహంస నివసిస్తూ వుండేది. ఒకనాడు అది నీటిలో స్నానం చేసి మధ్యాహ్నపు ఎండకు తాళలేక గర్భగుడిలో ప్రవేశించింది. అది రెక్కలను విదిలించగా అందువల్ల కలిగిన నీటి తుంపరలు నేలమీది దుమ్ము దుమారం దూరం చేయడంతో ఆ స్థలం చల్లబడింది. హంస అలా చేయడం వల్ల శ్రీకృష్ణుడి గర్భాలయం అలకడం వల్ల కలిగే సుకృతం దానికి కలిగింది. అలాగే చిలుక, పాము, తేనెటీగ ఏవిధంగా సుకృతం పొందింది వివరించాడు శివుడు.

ఇలా పాండురంగక్షేత్ర మహాత్మ్యాన్ని గురించి శివుడి ద్వారా విన్నాడు నారదుడు. ఈశ్వరుడికి నారద మునీంద్రుడు నమస్కారం చేసి, పార్వతీదేవికి ప్రదక్షిణ నమస్కారం చేసి, పౌండరీక క్షేత్రానికి వెళ్లి భైమిలో తీర్థమాడి, విష్ణువును పూజించి వెళ్లిపోయాడు. పాండురంగ విఠలుడిని భజించితే ఎలాంటి పాపాత్ములైనా మనశ్శాంతి పొందగలరు.

(గుంటి సుబ్రహ్మణ్యశర్మ వచన రచనా ఆధారంగా)

క్షేత్ర పర్యటనల సారం - గుంటూరు జిల్లా దేవాలయాల చరిత్ర

"మనిషి పఠనం తో పాటు, పర్యటనద్వారా కూడా విజ్ఞానాన్ని సముపార్జించవచ్చు" అన్న పెద్దల మాట నిజం అనిపిస్తుంది,"నాగార్జునకొండ పిచ్చయ్య" మాష్టారు అక్షర కృషి గమనిస్తే. ఆయన చదివింది సాధారణ సైన్స్ డిగ్రీ అయినా అవిశ్రాంత అధ్యయనం పర్యటనల ద్వారా ఒక పరిశోధక విద్యార్థికి ఉండే లక్షణాలన్నీ సొంతం చేసుకుని ప్రామాణిక రచనలు చేశారు, రచనల సంఖ్య స్వల్పమైన ప్రతి రచనలో నిండుదనం, పారదర్శకత, ప్రామాణికత, స్పష్టంగా గోచరిస్తాయి, ఆయన వ్రాసిన తొలి పుస్తకం "గుంటూరు జిల్లా దేవాలయాలు చరిత్ర" చరిత్ర ద్వారా మాష్టారి పరిశోధనాత్మక అధ్యయన పర్యటనల కృషి తెలుస్తుంది, దీనిలో పరిధి కేవలం గుంటూరు జిల్లాకే పరిమితమైన అనేక చారిత్రిక పౌరాణిక అంశాలు అవగతం అవుతాయి. దీనిలో మొత్తం 61 దేవాలయాలకు సంబంధించిన అంశాలను చారిత్రక భౌగోళిక పౌరాణిక విశేషాలతో "కొండ అద్దమందు" అన్న చందంగా కూలంకషంగా వివరించారు, ఇక్ష్వాకుల రాజధాని "విజయపురి" గుంటూరు జిల్లా పల్నాడు దగ్గర కృష్ణా నది తూర్పు తీరాన మూడు వైపులా నల్లమల కొండలు ఒకవైపు కృష్ణా నదితో చుట్టబడి ఉంటుంది ఈ లోయ ప్రాంతంలో జరిగిన తవ్వకాలు చారిత్రక అవశేషాల వివరాలు అనేక ఆధారాలతో వివరించారు రచయిత, పల్నాటి సీమలో గల ఒక ప్రముఖ పట్టణం "మాచర్ల" అక్కడి శాసనాల ఆధారంగా మాచర్లకు ఆ పేరు వచ్చిన విధానం చెబుతూ.. అక్కడ ఏకప్రాకారంతో పరి వేష్టించబడ్డ దేవాలయాల సముదాయ విశేషాలు వివరిస్తూ చెన్నకేశవ స్వామి ఆలయ చరిత్రను చెబుతూనే అక్కడికొన్ని శాసనాల వివరాలు కూడా సంక్షిప్తంగా అందించారు.



దుర్గాదేవిని అధిష్ఠాన దేవతగా నిర్మించి అనంతరం ఏర్పడిన గ్రామమే పల్నాటి సీమ లోని నాటి ప్రముఖ వాణిజ్య కేంద్రం "దుర్గి", అని, ఆ గ్రామ నామ విశేషం వివరిస్తూ అక్కడి దుర్గ దేవతమ్మ దేవాలయం స్థితిగతులు ఇతర ఆలయాల సముదాయముల గురించి ఆసక్తికరంగా వ్రాశారు రచయిత.

కొండవీటి కి పశ్చిమాన నివసించిన ప్రముఖ "దళవాయి సత్తన్న" పేరు మీదుగా నిర్మించిన "సత్తెనపల్లి" అక్కడి దేవాలయాలు ప్రధాన ఉత్సవాలు అర్థవంతంగా వివరించారు. ఎటువైపు నుంచి చూసిన మూడు కూటాలు (శిఖరాలు) కనిపించే కొండ కనుక "త్రికూటాచలము" అని అక్కడి త్రికోటేశ్వర స్వామినే స్థానికులు కోటయ్యగా పిలవడం వల్ల కాలక్రమంలో కోటప్పకొండ గా రూపాంతరం చెందిన వైనం వివరిస్తూ అదనంగా ఆ స్థల పురాణం కూడా వివరించారు. రుద్ర, బ్రహ్మ, విష్ణు, అనే మూడు శిఖరాల గురించిన కథనాలు కూడా చెప్పబడ్డవి.

గుంటూరు జిల్లా కే శిఖరాయమానమైన "తెనాలి" ప్రాంతంలో గల ప్రధాన ఆలయాల గురించిన వైనం ఆసక్తికరంగా ఉంది, గంగానమ్మపేటలో గల రామేశ్వర స్వామి ఆలయంలోని శివలింగాన్ని పరుశురాముడు ప్రతిష్ఠించినట్టు, అక్కడే రామలింగ కవి దుర్గాదేవిని ఆరాధించి తన అత్యాశతో ఆమె ఆగ్రహానికి లోనై వికటకవిగా మారిన ఇతిహాసం కూడా ఇందులో అన్వయించారు.

తమిళ ప్రాంతం వారి వ్యవహారంతో "స్వర్ణపురి" కాస్త "పొన్నూరు"గా రూపాంతరం చెందిన తీరు, జాగర్లమూడి బాపట్ల, తదితర ప్రాంతాలు అక్కడి ఆలయాలు స్థల పురాణాలతో పాటు ఆ జిల్లాకు చెందిన మరొక ప్రసిద్ధ ప్రాచీన ప్రాంతం "అమరావతి" దీనికి గల బహు నామాల వివరణ శాస్త్రాల ఆధారంగా తెలుపుతూ... స్థానిక ఇతిహాసాలు కూడా అన్వయం చేసి విషయ వివరణతో మరింత ప్రామాణికత చేకూర్చారు. ఇలా గుంటూరు జిల్లాలోని ప్రసిద్ధ స్థానిక ఆలయాల గురించిన విశేషాలు స్థల పురాణాలు చారిత్రక ఆధారాలతో వివరించే ప్రయత్నం చేస్తూ ఆయా స్థలాలకు చేరడానికి ప్రయాణ మార్గాలు, దూరంతో సైతం తెలపడంవల్ల మరెంతో ప్రయోజనకరంగా ఉంది, పుస్తకం చివర్లో అందించిన ఆధార పుస్తకశ్రేణితో దీనికి మరింత పటిష్టత చేకూరింది. పర్యటనలపై ఆసక్తి గలవారు మాత్రమే కాక, పరిశోధనల పట్ల ప్రేమ గలవారుసైతం తప్పక చదవాల్సిన చక్కని పుస్తకం ఇది.

పుస్తకం

మారుతి సుజుకి ఇగ్నిస్ రేడియెన్స్ ఎడిషన్

యువ, ఆకాంక్షాత్మక కొనుగోలుదారులను ఆకట్టుకునే ప్రయత్నం కొనసాగిస్తున్న మారుతి సుజుకి ఇండియా లిమిటెడ్ ఇగ్నిస్ రేడియెన్స్ ఎడిషన్ ను ఆకర్షణీయమైన ప్రారంభ ధర రూ .5.49 లక్షలు (ఎక్స్-షోరూమ్) తో విడుదల చేస్తున్నట్లు ప్రకటించింది. రేడియెన్స్ ఎడిషన్ పరిచయం మారుతి సుజుకి యొక్క అభివృద్ధి చెందుతున్న అభిరుచులు మరియు ప్రాధాన్యతలను తీర్చడానికి నిరంతరం నూతన ఆవిష్కరణలు చేయడానికి కట్టుబడి ఉందని నొక్కి చెబుతుంది.

రేడియెన్స్ ఎడిషన్ అనేక సౌందర్య మెరుగుదలలను తీసుకువస్తుంది మరియు ఇగ్నిస్ యొక్క బలమైన మరియు డైనమిక్ వ్యక్తిత్వాన్ని పెంచుతుంది. బోల్డ్ ఎక్స్టీరియర్ డిజైన్, ప్రీమియం ఇంటీరియర్స్ మరియు ఆధునిక టెక్నాలజీతో ఇగ్నిస్ రేడియెన్స్ ఎడిషన్ దాని సెగ్మెంట్లో ప్రత్యేకతను సంతరించుకుంది.

ఇగ్నిస్ బ్రాండ్ ప్రయాణీకుల రక్షణ కోసం సుజుకి టోటల్ ఎఫెక్టివ్ కంట్రోల్ టెక్నాలజీ (టిఇసిటి) ను కలిగి ఉన్న కొత్త తరం దృఢమైన ప్లాట్ ఫామ్ పై నిర్మించబడింది. 'డిఫరెంట్'గా ఉండాలనుకునే తరం కోసం, ఇగ్నిస్ స్టైలిష్ ఎక్స్టీరియర్ డిజైన్, అత్యాధునిక ఇంజిన్ టెక్నాలజీ మరియు విశాలమైన క్యాబిన్ యొక్క మిశ్రమాన్ని అందిస్తుంది.

22% పెరిగి 2.59 లక్షల కోట్లకు చేరుకున్న
బంధన్ బ్యాంక్ వ్యాపారం

బంధన్ బ్యాంక్ 2024-25 ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికానికి తన ఆర్థిక ఫలితాలను ప్రకటించింది. బ్యాంక్ మొత్తం వ్యాపారం 22% పెరిగి రూ.2.59 లక్షల కోట్లకు చేరుకుంది. మొత్తం డిపాజిట్లలో బ్యాంక్ రిటైల్ వాటా ఇప్పుడు దాదాపు 69% వద్ద ఉంది. గత త్రైమాసికంలో చూసిన ప్రోత్సాహకరమైన వృద్ధికి పంపిణీలో దాని విస్తరణ, వ్యాపార సామర్థ్యం మరియు అనుకూలమైన నిర్వహణ వాతావరణం కారణంగా నడపబడింది. బ్యాంక్ ఇప్పుడు భారతదేశంలోని 6,300 బ్యాంకింగ్ అవుట్లెట్ల ద్వారా 3.44 కోట్ల కంటే ఎక్కువ మంది వినియోగదారులకు సేవలు అందిస్తోంది. బంధన్ బ్యాంక్లో పనిచేస్తున్న మొత్తం ఉద్యోగుల సంఖ్య ఇప్పుడు దాదాపు 77,500. తొలి త్రూయాసికం 25లో, బ్యాంక్ డిపాజిట్ బుక్ అంతకు ముందు సంవత్సరం ఇదే కాలంతో పోలిస్తే 23% పెరిగింది. మొత్తం డిపాజిట్ బుక్ ఇప్పుడు రూ.1.33 లక్షల కోట్లు కాగా, మొత్తం అడ్వాన్సులు రూ.1.26 లక్షల కోట్లు. కరెంట్ ఖాతా మరియు పొదుపు ఖాతా నిష్పత్తి మొత్తం డిపాజిట్ పుస్తకంలో 33.4% వద్ద ఉంది. బ్యాంక్ స్థిరత్వానికి సూచిక అయిన క్యాపిటల్ అడిక్వసీ రేషియో నియంత్రణ అవసరాల కంటే 15.7% ఎక్కువగా ఉంది. బ్యాంక్ పనితీరుపై ఎండి సిఈఓ రతన్ కుమార్ కేష్ మాట్లాడుతూ, "సంవత్సరం యొక్క మొదటి త్రైమాసికం సంవత్సరం పొడవునా కొనసాగించాలని లక్ష్యంగా పెట్టుకున్న వ్యాపార పనితీరుకు నిదర్శనం. మేము కీలక పారామితులలో స్థిరత్వం మరియు వృద్ధిని ప్రదర్శించాము. బంధన్ బ్యాంక్ యొక్క పునాది దాని వినియోగదారుల విశ్వాసం మరియు దాని ఉద్యోగుల అచంచలమైన నిబద్ధతపై నిర్మించబడింది. సాంకేతికత, ప్రక్రియ, ఉత్పత్తి మరియు వ్యక్తులపై దృష్టి సారించడంతో పాటు ఈ మూలస్తంభాలు బంధన్ బ్యాంక్ 2.0 వృద్ధి పథాన్ని నడిపిస్తాయని చెప్పారు.

కళ్యాణ్ జ్యువెలర్స్‌లో ప్రకృతి పరిరక్షణ దినోత్సవం

హైదరాబాద్ : భారతదేశంలోని అత్యంత విశ్వసనీయ మరియు ప్రముఖ ఆభరణాల బ్రాండ్లలో ఒకటైన కళ్యాణ్ జ్యువెలర్స్, ప్రకృతి-ప్రేరేపిత ఆభరణాల డిజైన్ల యొక్క అద్భుతమైన శ్రేణిని ప్రారంభించడంతో ప్రపంచ ప్రకృతి పరిరక్షణ దినోత్సవాన్ని జరుపుకుంటోంది. ఈ ప్రత్యేక పరిమిత ఎడిషన్ జ్యువెలరీ లైన్ చక్కదనం మరియు పర్యావరణ స్పృహ రెండింటి పట్ల బ్రాండ్ యొక్క నిబద్ధతను ప్రతిబింబిస్తుంది. సంక్లిష్టమైన ఆకు మూలాంశాల నుండి 18-క్యారెట్ బంగారం, గులాబీ బంగారం మరియు వజ్రాలు పొదిగిన డిజైన్లలో మంత్రముగ్ధులను చేసే పూల నమూనాల వరకు, ఈ సేకరణ ప్రకృతి సౌందర్యం యొక్క సారాంశాన్ని సంగ్రహిస్తుంది. ఈ కాలాతీత ముక్కలు ప్రకృతి వైభవాన్ని హైలైట్ చేయడమే కాకుండా దానిని సంరక్షించడం ప్రాముఖ్యతను సూచిస్తాయి. జ్యువెలరీ బ్రాండ్ అందం మరియు ప్రకృతి ప్రాముఖ్యత గురించి ప్రకటన చేస్తూ ఆధునిక వినియోగదారుల జీవనశైలిలో సజావుగా కలిసిపోయే ముక్కలను అందించడం లక్ష్యంగా పెట్టుకుంది. నేటి తరం యొక్క విభిన్న అభిరుచులకు అనుగుణంగా డ్యూయల్-టోన్ ముక్కలు మరియు మినిమలిస్ట్ నమూనాలు వంటి వివిధ రకాల అల్లికలు మరియు శైలులను డిజైన్లు కలిగి ఉన్నాయి. ప్రపంచ ప్రకృతి పరిరక్షణ దినోత్సవాన్ని పురస్కరించుకుని, కళ్యాణ్ జ్యువెలర్స్ ఈ సేకరణలోని అన్ని ఉత్పత్తులకు మేకింగ్ ఛార్జీలపై 25% తగ్గింపుతో అద్భుతమైన ఆఫర్ను ప్రకటించింది. ఈ ఆఫర్ భారతదేశంలోని అన్ని కళ్యాణ్ జ్యువెలర్స్ షోరూమ్లలో జూలై 28 నుండి ప్రారంభమవుతుంది.

ఐసీఐసీఐ బ్యాంక్ లాభంలో 10% వృద్ధి

ముంబయి: ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఏప్రిల్- జూన్ త్రైమాసికానికి ఐసీఐసీఐ బ్యాంక్ ఏకీకృత పద్ధతిలో రూ.11,695.84 కోట్ల నికర లాభాన్ని ఆర్జించింది. కిందటేడాది ఇదే సమయంలో నమోదైన రూ.10,636.12 కోట్లతో పోలిస్తే లాభం 10 శాతం పెరిగింది. ట్రెజరీ లాభాలు ఇందుకు దోహదం చేశాయి. అయితే బ్యాంకుకు కీలకమైన నికర వడ్డీ ఆదాయం 7.3% తగ్గి రూ.19,553 కోట్లకు పరిమితమైంది. నికర వడ్డీ మార్జిన్ (ఎన్ఐఎం) 0.4 శాతం తగ్గి 4.36 శాతానికి చేరడం ఇందుకు కారణమైంది. దేశీయ రుణాల మంజూరులో సుమారు 16 శాతం వృద్ధి ఉంది. వడ్డీయేతర ఆదాయం (ట్రెజరీ ఆదాయాలు మినహా) 23% పెరిగి రూ.6,389 కోట్లకు చేరింది. ట్రెజరీ లాభాలు ఏడాదిక్రితం నాటి రూ.252 కోట్ల నుంచి రెట్టింపునకు పైగా పెరిగి రూ.613 కోట్లకు చేరాయి. 'గత ఐదు త్రైమాసికాలుగా నికర వడ్డీ మార్జిన్ తగ్గుతూ వస్తోంది. ప్రస్తుతం ఈ తగ్గుదల ప్రక్రియ ఆగిపోయింది. ఇక మీదట లాభంపై ఎన్ఐఎం ప్రభావం ఒక శ్రేణికి లోబడి ఉంటుంద'ని ఐసీఐసీఐ బ్యాంక్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టరు సందీప్ బాత్రా తెలిపారు. అయితే మున్ముందు ఎన్ఐఎం ఎంత మేర ఉండొచ్చనే అంచనాలను ఆయన వెల్లడించలేదు.

ఆ రుణాల నాణ్యతపై ఆందోళన లేదు..

హామీ రహిత రుణాల విభాగంపై బాత్రా స్పందిస్తూ.. తమ వ్యక్తిగత రుణాల విభాగ వృద్ధి 24 శాతానికి తగ్గిందని అన్నారు. క్రెడిట్ కార్డుల విభాగంలో 30 శాతం వరకు వృద్ధి ఉందని తెలిపారు. అయితే ఈ విభాగంలోని రుణాల ఆస్తుల నాణ్యతపై ప్రత్యేకంగా ఎటువంటి ఆందోళన తమకు లేదని బాత్రా వివరించారు. సమీక్షిస్తున్న త్రైమాసికంలో కొత్తగా రూ.5,916 కోట్ల మేర మొండి బకాయిలుగా మారాయని తెలిపారు.

ఏప్రిల్- జూన్ఆర్థిక ఫలితాలకు సంబంధించి మరికొన్ని వివరాలు..

స్టాండలోన్ పద్ధతిలోనూ ఐసీఐసీఐ బ్యాంక్ నికర లాభం రూ.9,648.20 కోట్ల నుంచి 14.62 శాతం అధికమై రూ.11,059 కోట్లకు చేరింది.
మొత్తం ఆదాయం రూ.38,763 కోట్ల నుంచి రూ.45,998 కోట్లకు పెరిగింది.
వ్యయాలు రూ.24,624 కోట్ల నుంచి రూ.29,973 కోట్లకుబీ కేటాయింపులు రూ.1,292.44 కోట్ల నుంచి రూ.1,332.18 కోట్లకు పెరిగాయి.
2024 జూన్ 30 నాటికి స్థూల నిరర్థక ఆస్తుల నిష్పత్తి 2.36 శాతంగా ఉంది.
బ్యాంకు కనీస మూలధన నిష్పత్తి 16.63 శాతంగా నమోదైంది.
కొత్తగా ఏప్రిల్- జూన్లో 64 శాఖలను ప్రారంభించడంతో మొత్తం శాఖల సంఖ్య

డీ డెకార్ అంబాసిడర్‌గా రణవీర్ సింగ్

దేశపు లీడింగ్ హోమ్ డెకార్ ఫ్యాబ్రిక్ అనగానే మన అందరికి గుర్తుకు వచ్చేది డీ డెకార్. అలాంటి డీ డెకార్ మరో లీడింగ్ బ్రాండ్ సన్ సార్. ఇప్పుడు సన్ సార్ యొక్క రిటైల్ లాంచ్ ను దేశవ్యాప్తంగా చేస్తున్నట్లు సగర్వంగా ప్రకటించింది డీ డెకార్. 50 మెట్రో నాన్-మెట్రో నగరాల్లోని 350 స్టోర్లలో ఇప్పుడు సన్ సార్ బ్రాండ్ అందుబాటులో ఉంది. సన్ సార్ మెరుగైన జీవనానికి అంకితం చేయబడింది. అంతేకాకుండా అద్భుతంగా రూపొందించిన ఫ్యాబ్రిక్స్... గృహాలంకరణకు మరింత అందాన్ని ఇస్తాయి.

దేశవ్యాప్తంగా రిటైల్ లాంచ్ కు ముందు సన్ సార్ బ్రాండ్ అంబాసిడర్ మరియు బాలీవుడ్ సూపర్ స్టార్ పవర్ హౌస్ రణవీర్ సింగ్ను నటించిన సరికొత్త టీవీసీని 'లైవ్ కాన్వియస్' ట్యాగ్లైన్తో ఆవిష్కరించింది డీ డెకార్. జీవితంలో ప్రతీ క్షణాన్ని అత్యంత శ్రద్ధతో, ఆనందంగా జీవించాలనే సందేశాన్ని ఈ వాణిజ్య ప్రకటన ప్రతిధ్వనిస్తుంది. మనం ఎంచుకునే ప్రతీ ఎంపిక పర్యావరణంపై సానుకూల ప్రభావానికి దోహదపడేలా ఉండాలనే అర్థాన్ని ఇది చిత్రీకరిస్తుంది. సన్ సార్ తో రణవీర్ సింగ్ అనుబంధం.. బ్రాండ్ యొక్క సందేశాన్ని పర్యావరణ అవగాహనతో సజావుగా ఏకీకృతం చేయాలని ప్రతిధ్వనిస్తుంది. తద్వారా వినియోగదారులకు వారి నివాస స్థలాలను బాధ్యతాయుతంగా మెరుగుపరచుకునే అవకాశాన్ని అందిస్తోంది.

ఈ సందర్భంగా సన్ సార్ బిజినెస్ హెడ్ సంజనా అరోరా మాట్లాడుతూ, "భారతదేశంలో రూపొందించిన ప్రీమియం, మినిమలిస్ట్ ఫ్యాబ్రిక్స్ పట్ల సన్ సార్ గర్వపడుతోంది. ఈ ఉత్పత్తులు ప్రధాన మెట్రోలలోని మా ప్రత్యేక రిటైల్ అవుట్ లెట్ లో అందుబాటులో ఉంటాయి. అంతేకాకుండా మా విస్తృతమైన నెట్వర్క్ ద్వారా టైర్ 1, 2 ప్రాంతాల్లో కూడా అందుబాటులో ఉంటాయి. దీనికితోడు మా బ్రాండ్ అంబాసిడర్ బాలీవుడ్ పవర్హౌస్ రణవీర్ సింగ్ మా ఉత్పత్తుల గురించి చెప్పే విధానం ప్రతీ ఒక్కరికీ ఆకట్టుకుంటుంది. దీంతో తెలివైన వినియోగదారులు మా ఉత్పత్తుల పట్ల మొగ్గు చూపుతారు. అంతకాకుండా అత్యుత్తమ ఉత్పత్తులను అధిక-నాణ్యతతో అందించడంతో పాటు గృహాలు ఆనందంగా, ఆహ్లాదంగా ఉండాలన్న మా దృష్టిని హైలైట్ చేస్తుంది అని అన్నారు.

ఈ సందర్భంగా సన్ సార్ బ్రాండ్ అంబాసిడర్ రణ్వీర్ సింగ్ మాట్లాడారు. ఆయన మాట్లాడుతూ... "సన్సార్ నా హృదయానికి దగ్గరగా ఉంటుంది. ఇల్లు అంటే కేవలం గోడలు మాత్రమే కాదు. మన విలువలు మరియు ఆకాంక్షల ప్రతిబింబాలు. ఈ ఉద్దేశ్యంతో మన జీవితంలోని ప్రతి కోణాన్ని ప్రతిధ్వనించే ఎంపికలను మనం ఎంచుకోవాలి. అందుకే మేము ఈ కలెక్షన్ని వినియోగదారుల ముందుకు తీసుకువస్తున్నాం. ఈ సందర్భంగా డి డెకార్ కుటుంబంలో భాగమైనందుకు ఆనందంగా ఉంది"

అని అన్నారు.

ఈ సందర్భంగా మరోసారి డీడెకార్ ఎక్స్ పోర్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ సంజయ్ అరోరా మాట్లాడారు. ఆయన మాట్లాడుతూ... "సన్సార్ కలెక్షన్లోని ప్రతి భాగం నాణ్యత, ఆవిష్కరణ మరియు మన ఇంటి పట్ల గౌరవాన్ని ప్రతిబింబిస్తుంది, ఇది ఇళ్లను సరికొత్తగా సృష్టించడానికి వ్యక్తులను ఆహ్వానిస్తుంది. సరికొత్త శైలి పర్యావరణానికి సానుకూలంగా దోహదం చేస్తుంది అని అన్నారు

నిట్ వర్శిటీలో ఫ్యూచర్-రెడీ కెరీర్ ప్రవేశాలు

విజయవాడ : నిట్ యూనివర్సిటీ లో అత్యాధునిక కెరీర్ ప్రోగ్రామ్లలో ప్రవేశానికి పరిమిత సీట్లు అందుబాటులో ఉన్నాయని యూనివర్సిటీ వెల్లడించింది. అడ్మిషన్ల ప్రక్రియ త్వరలో ముగియనుంది. రాష్ట్ర కౌన్సెలింగ్లో తాము కోరుకున్న విభాగంలో సీటు పొందని దక్షిణ భారతదేశ అభ్యర్థులు తమ ప్రాధాన్య విభాగంలో సీటును నిట్లో పొందే అవకాశం ఉంది, గరిష్టంగా 100% మెరిట్ ఆధారిత స్కాలర్షిప్లు అందుబాటులో ఉన్నాయి. కంప్యూటర్ సైన్స్ - ఇంజినీరింగ్లో బిటెక్ , ఎలక్ట్రానిక్స్ %ఉ% కమ్యూనికేషన్ ఇంజనీరింగ్లో బిటెక్ , సైబర్ సెక్యూరిటీలో బిటెక్ , బయోటెక్నాలజీలో బిటెక్ , 3-సంవత్సరాల బిబిఎ మరియు 4-సంవత్సరాల ఇంటిగ్రేటెడ్ మాస్టర్స్ ఇన్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ - ఐఎంబిఏ (12వ తరగతి తర్వాత) అడ్మిషన్లు తెరవబడతాయి. విద్యార్థులు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మరియు డేటా సైన్సో బిటెక్ ని కూడా ఎంచుకోవచ్చు.

అభ్యర్థులు క్యూట్ స్కోర్కార్డ్లు సమర్పించడం ద్వారా నిట్విశ్వవిద్యాలయం యొక్క ఆప్టిట్యూడ్ టెస్ట్ నుండి మినహాయింపు పొందవచ్చు. దరఖాస్తుదారులు జెఈఈ మెయిన్స్ స్కోర్ల ఆధారంగా 100% మెరిట్ స్కాలర్షిప్లను కూడా పొందవచ్చు మరియు వారు ఎంచుకున్న స్ట్రీమ్లో ప్రవేశాన్ని పొందవచ్చు. నిట్ విశ్వవిద్యాలయం అధ్యక్షుడు, ప్రొఫెసర్ ప్రకాష్ గోపాలన్ మాట్లాడుతూ, " పరిశ్రమ యొక్క అభివృద్ధి చెందుతున్న అవసరాలకు అనుగుణంగా పరివర్తనాత్మక విద్యను అందించడానికి నిట్ విశ్వవిద్యాలయంలో మేము కట్టుబడి ఉన్నాము. మా ఫ్యూచర్-రెడీ కెరీర్ ప్రోగ్రామ్లు సమకాలీన వ్యాపార రంగంలో రాణించడానికి అవసరమైన నైపుణ్యాలు మరియు జ్ఞానంతో విద్యార్థులను సన్నద్ధం చేయడానికి రూపొందించబడ్డాయి. ఔత్సాహిక విద్యార్థులందరినీ ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని మరియు నిట్ విశ్వవిద్యాలయంతో విజయవంతమైన కెరీర్ వైపు ప్రయాణం ప్రారంభించాలని నేను ప్రోత్సహిస్తున్నాను" అని అన్నారు.



కార్గిల్ యుద్ధ వీరులను సత్కరించిన పవర్‌గ్రిడ్
ఘనంగా 25వ కార్గిల్ విజయ్ దివస్

25వ కార్గిల్ విజయ్ దివస్ 2024ని దేశవ్యాప్తంగా జరుపుకొని శౌర్య సాహసాలకు నివాళులర్పించారు. 1999లో కార్గిల్ యుద్ధంలో దేశం కోసం అంతిమ త్యాగం చేసిన భారతీయ సైనికులు. ఈ రోజు 1999లో కార్గిల్ యుద్ధంలో పాకిస్థాన్పై గణనీయమైన సైనిక విజయం సాధించిన ఆపరేషన్ విజయ్ విజయాన్ని స్మరించుకుంటుంది. జాతీయ ప్రాముఖ్యత కలిగిన ఈ దినోత్సవాన్ని పురస్కరించుకుని, పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ , ఉత్తర ప్రాంతం-%××% అంతటా దాని స్థాపనలలో వివిధ కార్యక్రమాలను నిర్వహించింది. దాని లేహ్ సబ్స్టేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ నార్తర్న్ రీజియన్-%××% వద్ద, ఈ కార్యక్రమంలో రాజేష్కుమార్తోపాటు ఉన్నతాధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు

కార్యక్రమం. మూడు నెలల పాటు సాగిన యుద్ధంలో భారత సైనికుల ధైర్యసాహసాలు, త్యాగాలకు నివాళులు అర్పించారు.

భారత సైన్యం యొక్క లడఖ్ స్కౌట్స్ రెజిమెంట్లో పనిచేస్తున్నప్పుడు కార్గిల్ యుద్ధంలో పాల్గొన్న కార్గిల్ వార్ హీరోలు మరియు ప్రస్తుతం పవర్గ్రిడ్ సెక్యూరిటీ కాంట్రాక్టో సేవలందిస్తున్న వారిని ఈ సందర్భంగా సత్కరించారు. దోర్జయ్ ఒక భద్రతా సిబ్బంది తనను ఫార్వర్డ్ పోస్ట్ వైపు కవాతు చేయమని ఆదేశించినప్పుడు తాను ఎంత ప్రేరణ పొందానో గుర్తుచేసుకున్నాడు, తన తోటి సైనికులను కోల్పోయినప్పటికీ, అతను కవాతు చేస్తూనే ఉన్నాడు మరియు పోస్ట్ను స్వాధీనం చేసుకోవడంలో సైన్యానికి సహాయం చేసాడు. మరో సెక్యూరిటీ గార్డు . అవసరమైన సామాగ్రిని నిర్వహించడానికి పోర్టర్గా నియమించబడిన తాషి భారతదేశ విజయంలో తన ముఖ్యమైన పాత్ర పోషించాడు. శ. అనిల్ శర్మ, చీఫ్ జనరల్ మేనేజర్పాం గ్-కైతాల్ ప్రాజెక్ట్, ఈ కార్యక్రమంలో అరిందం చక్రవర్తి, సిజిఎం(ప్రాజెక్ట్) ఎన్ఆర్ఐ-%××%, శ్రీమతి సంగీత కుమార్, పోషకురాలు సృష్టి మహిళా సమితి, ఉత్తర ప్రాంతం-%××% మరియు సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

ఐడిల్ మనీతో సమస్యలను తొలగించొచ్చు

"డబ్బు ఎంత తక్కువగా ఐడిల్ గా ఉంటే, ప్రతిఫలం అంత ఎక్కువ అవుతుంది" అనేది బ్రిటిష్ ఆర్థికవేత్త వాల్టర్ బాగే హాట్ సూక్తి కాలానికి అతీతంగా మన కాలానికి చాలా సందర్భోచితమైనది. మీరు బ్యాంక్లో తక్షణం అవసరం లేని మొత్తాన్ని కలిగి ఉంటే మరియు తదుపరి 30 రోజులలో దాని అవసరం లేకుండా ఉంటే దాన్ని ఐడిల్ డబ్బుగా చెప్పవచ్చు. ఇది మీ జీవిత లక్ష్యాలకు చాలా తక్కువ విలువను జోడించి, కాలక్రమేణా మీ సంపదను నాశనం చేస్తుంది.

ద్రవ్యోల్బణాన్ని అధిగమించడానికి, జీవన నాణ్యతను మెరుగుపరచడానికి ఎక్కువ సంపాదించడం గురించి భారతదేశంలోని అధిక శ్రామిక జనాభాలో చర్చ తీవ్రమవుతున్నా, చాలా మంది తమ పొదుపు ఖాతాలో డ బ్బు సోమరిగా పడిఉండడాన్ని, 3-4% వడ్డీ రేటు మాత్రమే పొందడం అనే ప్రాథమిక వాస్తవాన్ని విస్మరిస్తారు. ఇప్పటికీ 5% ప్లస్ రిటైల్ ద్రవ్యోల్బణం వెనుకనే నడుస్తున్నారు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ద్రవ్యోల్బణాన్ని సుస్థిరమైన ద్రవ్య విధానానికి ముప్పుగా పరిగణిస్తున్నందున, మీరు మీ డబ్బును నిష్క్రియంగా ఉండనివ్వక పోతే మరింత సంపాదించే అవకాశాలు ఎల్లప్పుడూ ఎక్కువగానే ఉంటాయి.

సమయమే డబ్బు, పొదుపు కాదు: "సమయం డబ్బు" అనే సూక్తిని మనం తరచుగా వింటూ ఉంటాం. మీరు పని చేయడానికి, ఎదగడానికి మీ డబ్బుకు ఎంత ఎక్కువ సమయం ఇస్తే, అంతగా అది మీ కలలు, ఆశయా లను నెరవేర్చడంలో మీకు సహాయపడుతుంది. మీరు కష్టపడి సంపాదించిన జీతం లేదా ఆదాయం సాధారణ పొదుపు ఖాతాలో ఉన్న ప్రతి క్షణం, జీవితానికి మంచి కార్పస్ సంపాదించే అవకాశం తగ్గిపోతుంది. సాధారణ పరిభాషలో చెప్పాలంటే, అది ఒక పెద్ద భవనాన్ని సొంతం చేసుకున్నట్లుగా ఉంటుంది, అయినప్పటికీ ఉప యోగం లేకుండా తాళం వేసి ఉంచుతుంది.

నిష్క్రియంగా ఉన్న మీ డబ్బును ఏం చేయాలనే దానికి కొన్ని ప్రధాన నియమాలు: మీ ప్రాథమిక లక్ష్యం ద్రవ్యోల్బణాన్ని అధిగమించడం - ఇది మీ పొదుపు వడ్డీ రేట్ల కంటే చాలా ఎక్కువ. రెండవది, మీ నెల వారీ బి ల్లులు మొదలుకొని ప్రణాళికాబద్ధమైన సెలవులకు లేదా అధిక మొత్తాలకు టికెట్ కొనుగోళ్ల దాకా మీ స్వల్ప కాలిక లిక్విడిటీ అవసరాల గురించి మీకు కచ్చితంగా ఒక నిర్దిష్ట ఆలోచన ఉండాలి. మూడోది మూలధనం భద్రత - మీరు మొత్తం మూలధనాన్ని రిస్క్ లో ఉంచడం ద్వారా అధిక రాబడిని పొందడం ఇష్టపడరు.

నిష్క్రియ డబ్బు అనేది డెవిల్స్ ప్లేగ్రౌండ్: పొదుపు ఖాతాలో నిష్క్రియంగా డబ్బుతో ఉన్న సాధారణ సమస్య ఏమిటంటే, ఇది తరచుగా ఖాతాదారుని ప్రేరణ కొనుగోళ్లు లేదా ఖర్చులలో మునిగిపోయేలా చేస్తుంది. ఈ కష్టాలకు ఆదర్శవంతమైన పరిష్కారం స్వీప్-ఇన్ ఖాతాలు. ఇవి మీకు మరింత సంపాదించడమే కాకుండా ఊహించని సంఘటనల కోసం ప్లాన్ చేయడంలో మీకు సహాయపడతాయి. సాధారణంగా, అటువంటి ఖాతాలు మీకు సాధారణ పొదుపు ఖాతాల కంటే గణనీయంగా ఎక్కువ వడ్డీ రేట్లను అందించడం ద్వారా మంచి పెట్టుబడి సాధనాలుగా రెట్టింపు అవుతాయి కాబట్టి డిఫాల్ట్ గా పెద్ద కార్పస్ను సృష్టిస్తాయి. స్వీప్-ఇన్లు - సగటున గణనీయంగా 7% శాతం కంటే ఎక్కువ వడ్డీ రేటుతో - మంచి జీతం పొందుతున్నా, ఇంకా జీవితంలోని కీలక సంఘటనల కోసం ప్లాన్ చేయడంలో విఫలమవుతున్న వారికి ఎక్కువ ప్రయోజనం చేకూరుస్తోంది.

ఇష్టానుసారం స్వీప్ చేయండి: కస్టమర్ ఎలాంటి ఒత్తిడికి గురికాకుండా చేసేందుకు ఫిక్స్డ్ డిపాజిట్ భాగాన్ని ఆటోమేట్ చేసే అటువంటి స్వీప్-ఇన్ ఖాతాలలో అనేక ప్రయోజనాలు ఉన్నాయి. ఇది మీరు నిర్దేశించిన పరి మితి కంటే ఎక్కువగా ఉన్న మొత్తాన్ని అధిక-వడ్డీ ఇచ్చే డిపాజిట్గా స్వీప్ చేస్తున్నప్పుడు, ఇది ఇప్పటికే ఉన్న ప్రయోజనాలను ఏదీ తగ్గించకుండా, ఫిక్స్డ్ డిపాజిట్ నుండి తీసివేయడం ద్వారా ఆకస్మిక లేదా పెద్ద ఖర్చులకు చెల్లించడానికి కూడా మీకు వీలు కల్పిస్తుంది. మీరు చక్కటి అవగాహనతో మీ పొదుపు ఖాతాలో వాంఛనీయ మొత్తాన్ని ఉంచి, మిగిలిన మొత్తాన్ని క్రమ వ్యవధిలో స్వీప్-ఇన్ ఖాతాలోకి బదిలీ చేస్తే, మీరు ఎంత వేగంగా మరియు సమర్థవంతంగా సంపదను సృష్టించారో చూసి మీరు ఆశ్చర్యపోతారు.

లక్ష్యాల సాధన కోసం: ఈక్విటీలు లేదా మ్యూచువల్ ఫండ్లలో మీ ఇతర పెట్టుబడుల మాదిరిగా కాకుండా, మీ స్వీప్-ఇన్ ఖాతాలు ఆ లక్ష్యాల కోసం లక్ష్య పొదుపులను సృష్టించడంలో మీకు సహాయపడతాయి - అది విద్య, కారు కొనుగోలు లేదా కుటుంబ పర్యటన కోసం కూడా మీరు ఒక వ్యవధిలో అధిక వడ్డీ రేట్ల నుండి పొందగలిగే మొత్తం. ఈ విధంగా, ఇటీవలి సంవత్సరాలలో బ్యాంకుల నుంచి అనేక వినూత్నతలను చూసిన స్వీప్-ఇన్ ఖాతాలు మీ పొదుపు మరియు పెట్టుబడి ప్రపంచంలోకి మొదటి మెట్టు కావాలి. అధిక ద్రవ్యోల్బణం దృష్టాంతంలో మీకు ప్రతికూల వడ్డీ రేటును సంపాదించే నిద్రాణమైన పొదుపు ఖాతా కాదు.

పిల్లలలో పెరుగుతున్న హెపటైటిస్ ఏ

విజయవాడ, 28 జూలై 2024: ఇటీవలి సంవత్సరాలలో, భారతదేశంలో వైరల్ హెపటైటిస్, ముఖ్యంగా హెపటైటిస్ ఏ బారిన పడిన పిల్లల సంఖ్య గణనీయంగా పెరిగింది. ఈ ఆందోళన కరమైన ధోరణి ఆరోగ్య సంరక్షణ అధికారులకు తక్షణమే ప్రజలకు అవగాహన కల్పించాల్సిన ఆవశ్యకత వెల్లడించటంతో పాటుగా పాటుగా ఈ నివారించగల వ్యాధి వ్యాప్తి కేసులను అరికట్టడానికి చురుకైన చర్యలు తీసుకోవాల్సిన అవసరాన్ని తెలిపింది.

హెపటైటిస్ ఏ , అత్యంత ప్రమాదకరమైన కాలేయ సంక్రమణ వ్యాధి. ప్రధానంగా కలుషితమైన ఆహారం లేదా నీటి వినియోగం ద్వారా వ్యాపిస్తుంది. పారిశుధ్య, పరిశుభ్రత పద్ధతులు పాటించకపోవడం చేత వర్షాకాలంలో ఈ కేసులు తరచుగా తీవ్రతరం అవుతాయి. వ్యక్తులు, ప్రత్యేకించి హాస్టళ్లలో నివసించేవారు లేదా తరచుగా బయట భోజనాలు చేసేవారు వైరస్ బారిన పడే అవకాశం ఉంది."రుతుపవనాల ప్రారంభంతో, కలుషితమైన నీటి వనరులతో పాటుగా పరిశుభ్రత పరంగా రాజీ పడటం కారణంగా హెపటైటిస్ ఏ కేసులు పెరుగుతున్నాయని మేము తరచుగా చూస్తున్నాము" అని విజయవాడలోని శిశువైద్యుడు మరియు వ్యాక్సిన్ నిపుణుడు డాక్టర్ సూర్య నారాయణ ఎన్ పేర్కొన్నారు. "ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండటం , తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి సరైన పరిశుభ్రత పద్ధతులను పాటించడం, తినడానికి ముందు మరియు టాయిలెట్ ఉపయోగించిన తర్వాత సబ్బు , నీటితో చేతులు కడుక్కోవడం వంటివి హెపటైటిస్ ఏ బారిన పడే ప్రమాదాన్ని గణనీయంగా తగ్గించగలవు" అని అన్నారు. హెపటైటిస్ ఏ బారిన పడకుండా టీకాలు వేయడం, అత్యంత ప్రభావవంతమైన నివారణ చర్యగా నిలుస్తుంది. ఈ టీకా, ఒకే షాట్లో ఇవ్వబడుతుంది, ఇది సురక్షితమైనది , అత్యంత ప్రభావవంతమైనది, వైరస్ నుండి దీర్ఘకాలిక రక్షణను అందిస్తుంది. ఈ టీకా సాధారణంగా పిల్లలందరికీ 12 నెలలో ఇవ్వబడుతుందిబీ ఒకవేళ ఆ సమయంలో తగిన మోతాదు ఇవ్వని యెడల క్యాచ్-అప్ టీకా గురించి తల్లిదండ్రులు తమ శిశువైద్యుని సంప్రదించాలి. పిల్లలలో పెరుగుతున్న హెపటైటిస్ ఏ కేసులతో భారతదేశం పోరాడుతున్నందున, ఈ నివారించగల వ్యాధి యొక్క ప్రభావాన్ని తగ్గించడానికి టీకా వేయించటం మరియు అవగాహన కల్పించటానికి సమిష్టి కృషి అత్యవసరం. టీకాలకు ప్రాధాన్యత ఇవ్వడం మరియు పరిశుభ్రమైన పద్ధతులను అవలంబించడం ద్వారా, మనం మన పిల్లలు మరియు కమ్యూనిట

అయోధ్య బాల రాముడు ఫోటోతో స్టాంపు విడుదల

● లావోస్ రాజధాని వియంటియాన్‌లో స్టాంప్ రిలీజ్
● పాల్గొన్న భారత విదేశాంగ మంత్రి జైశంకర్
● భారత్-లావో పిడిఆర్ మధ్య సాంస్కృతిక బంధాల బలోపేతం

అయోధ్య: ఉత్తరప్రదేశ్‌లోని అయోధ్యలో రామమందిర నిర్మాణం పూర్తయిన తర్వాత.. అధికారికంగా.. రామ మందిరంలో శ్రీరాముడి బాల విగ్రహాన్ని ప్రతిష్టించారు. అయితే ఈ శ్రీరాముడి బాల విగ్రహాన్ని.. లావో పీపుల్స్ డెమోక్రటిక్ రిపబ్లిక్ (లావో పిడిఆర్) పోస్టల్ స్టాంప్పు విడుదల చేసింది. దీంతో హిందూ దేవుడిని చిత్రీకరించే స్టాంపును విడుదల చేసిన ప్రపంచంలోనే మొదటి దేశంగా లావో పీపుల్స్ డెమోక్రటిక్ రిపబ్లిక్ నిలిచింది. భారతదేశం, లావో పిడి ఆర్ మధ్య లోతైన పాతుకుపోయిన నాగరికత, సాంస్కృతిక సంబంధాలు హైలైట్ చేస్తూ భారత విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్ జైశంకర్ దేశ పర్యటన సందర్భంగా ఈ స్టాంప్ విడుదల చేశారు. లావోస్ రాజధాని వియంటియాన్లో జరిగిన కార్యక్రమంలో జైశంకర్, లావో పిడిఆర్ ఉప ప్రధాన మంత్రి, విదేశాంగ మంత్రి సలెమ్పో కొమ్మసిత్ సంయుక్తంగా శ్రీరామ్ లల్లా యొక్క ప్రత్యేక స్మారక తపాలా స్టాంపును ఆవిష్కరించారు. లావోస్లోని భారత రాయబారి ప్రశాంత్ అగర్వాల్ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆసియాన్ సమావేశాల కోసం డాక్టర్ జైశంకర్ ఆగ్నేయాసియా దేశాన్ని సందర్శించిన సందర్భంగా ఇది జరిగింది. స్టాంప్ సెట్లో రెండు ప్రత్యేకమైన స్టాంపులు ఉన్నాయి. అందులో ఒకటి లావోస్ యొక్క పురాతన రాజధాని, ప్రముఖ బౌద్ధ క్షేత్రమైన లుయాంగ్ ప్రబాంగ్ యొక్క లార్డ్ బుద్ధుని వర్ణిస్తుంది. రెండో దాంట్లో అయోధ్యకు చెందిన శ్రీ రామ్ లల్లా విగ్రహాన్ని ప్రింట్ చేశారు. బౌద్ధమతం చారిత్రాత్మకంగా భారతదేశం, లావో ్రా మధ్య లోతైన సంబంధాన్ని ఏర్పరుచుకుంది. భారతదేశం బౌద్ధమతానికి జన్మస్థలం, విశ్వాసానికి సంబంధించిన అనేక కీలకమైన ప్రదేశాలకు నిలయంగా ఉంది.

ఒలంపిక్స్‌లో మన ఆటగాళ్లకు మద్దతు ఇవ్వండి

● 112వ మన్ కీ బాత్‌లో ప్రధాని మోడీ పిలుపు
● ప్రపంచం ముంగిట భారత పతకాన్ని రెపరెపలాడించే అవకాశం ● గణిత ఒలంపియాడ్‌లో మాదిరిగానే ఒలంపిక్స్‌లో సత్తా చాటాలి ● మనం కచ్చితంగా భారత ఆటగాళ్లను ప్రోత్సహిద్దాం : మోడీ



న్యూఢిల్లీ: పారిస్ ఒలింపిక్స్లో బరిలోకి దిగుతున్న భారత అథ్లెట్లకు దేశం మొత్తం మద్దతుగా ఉండాలని ప్రధాని మోదీ పిలుపునిచ్చారు. ఆయన నేడు 112వ మన్కీ బాత్ కార్యక్రమంలో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రపంచం ఎదుట భారత పతాకాన్ని రెపరెలాడించే అరుదైన అవకాశం వారికి ఉందని.. మనం వారిని కచ్చితంగా ప్రోత్సహించాలని పేర్కొన్నారు. పలు అంశాలను ఆయన ఈ సందర్భంగా ప్రస్తావించారు.

యూకేలో జరిగిన అంతర్జాతీయ గణిత ఒలింపియాడ్ 2024లో పాల్గొని పతకాలు సాధించిన జట్టును ప్రధాని అభినందించారు. ఇటీవల గణిత ఒలింపిక్స్ కూడా జరిగాయని.. దాదావు 100 దేశాలు పాల్గొన్న ఈ పోటీల్లో మనవాళ్లు అద్భుత విజయం సాధించారనన్నారు.

ఈ పోటీల్లో నాలుగు బంగారు పతకాలు దక్కించుకొన్న విషయం తెలిసిందే. అస్సాంలోని చారాడ్డేవ్ మోదమ్ము యూనెస్కో వారసత్వ క్షేత్రంగా గుర్తింపు రావడంపై ప్రధాని హర్షం వ్యక్తం చేశారు. దేశంలో ఈ గౌరవం దక్కించుకున్న 43వ ప్రదేశమని పేర్కొన్నారు.

భవిష్యత్తులో ఈ ప్రదేశాన్ని సందర్శించాలన్నారు.

ఏ దేశమైన తమ వారసత్వ సంపదను ముందుకు తీసుకెళితేనే అభివృద్ధి సాధిస్తుందని ప్రధాని అభిప్రాయపడ్డారు. ఈ దిశగా చేసిన ప్రయత్నమే ప్రాజెక్టు పరి అని పేర్కొన్నారు. భారత్ మండపంలో కళాకృతుల్లో దేశ సంస్కృతి ఉట్టిపడుతోందన్నారు. హరియాణాలోని రోహ్తక్లో 250 మంది మహిళలు బ్లాక్ పెయింటింగ్, డయింగ్లో శిక్షణ పొంది జీవితాలను మార్చేసుకున్నారని ప్రధాని కొనియాడారు. దేశ వ్యాప్తంగా ఖద్దర్ విక్రయాలు 400 రెట్లు పెరిగి తొలిసారి రూ.1.5 లక్షల కోట్లను దాటాయన్నారు.

చెప్పులు కుట్టే వ్యక్తికి కుట్టుయంత్రం పంపిన రాహుల్

లఖ్నవూ, సుల్తాన్పూర్: ఉత్తర్ ప్రదేశ్లో శుక్రవారం తాను కలిసిన చెప్పులు కుట్టుకునే వ్యక్తికి కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్గాంధీ శనివారం కుట్టు యంత్రాన్ని పంపించారు. అమిత్ షాపై వ్యాఖ్యల కేసులో సుల్తాన్పూర్లోని కోర్టుకు హాజరయ్యేందుకు వెళ్లిన ఆయన దారిలో రామ్ చేత్ అనే చెప్పులు కుట్టుకునే వ్యక్తివద్ద ఆగారు. ఆయన సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సాయం చేస్తానని హామీ ఇచ్చి వెళ్లారు. మరుసటి రోజే రామ్ చేత్కు కుట్టు యంత్రం అందింది. జన్ నాయక్ శుక్రవారం చెప్పులు కుట్టుకునే వ్యక్తి కుటుంబాన్ని కలిశారు. వారి కష్టాలను అర్థం చేసుకున్నారు. శనివారం వారికి కుట్టు యంత్రాన్ని పంపారు. దీంతో వారి చెప్పులు కుట్టే పని సులువవుతుంది. మా నాయకుడిని చూసి గర్విస్తున్నాం అని ఉత్తర్ ప్రదేశ్ కాంగ్రెస్ అధికార ప్రతినిధి అన్ను అవస్తీ ఎక్స్లో పేర్కొన్నారు.

భారత్-యూకే బంధాన్ని
బలోపేతం చేయండి

● యూకే లేబర్ పార్టీ ఎంపీ జీవన్ సంధేర్ విజ్ఞప్తి
● ఇరు దేశాలు సమిష్టిగా పనిచేస్తే మంచి అభివృద్ధి
● ప్రజల ఆదాయం పెంచి..ఆరోగ్యాన్ని పరిరక్షించడమే లక్ష్యం
● విదేశాంగ మంత్రి డేవిడ్ లామీకి ఎంపీ జీవన్ సంధేర్ వివరణ

లండన్: భారత్తో సత్సంబంధాలకు కృషి చేస్తామని లేబర్ పార్టీ ఎంపీ జీవన్ సందేర్ వెల్లడించారు. యూకేలోని ఈస్ట్ మిడ్లాండ్స్లోని లాఫ్బరో నుంచి ఎన్నికైన ఈ యువ ఎంపీ తాజాగా దేశ విదేశాంగ మంత్రి డేవిడ్ లామీకి విజ్ఞప్తి చేశారు. నేను భారత్ మూలాల నుంచి వచ్చాను. ఆ దేశంతో సహజంగానే సంబంధం ఉంది. ఇండియాతో వ్యూహాత్మక భాగస్వామ్యం చాలా ముఖ్యమైంది. ప్రపంచ వ్యాప్తంగా.. ప్రాంతీయంగా చూసుకొంటే మనకు అత్యంత కీలకమైంది. ఇది చెప్పడానికే డేవిడ్ అక్కడికి వెళ్లారు. ఇరు దేశాలు కలిసి సమష్టిగానే అధికంగా సాధిస్తాయనే విషయం అతను చెప్పనున్నారు అని పేర్కొన్నారు. ఇక్కడి లేబర్ పార్టీకి చెందిన పలువురు భారతీయులు విధానాల తయారీకి, చాలా సహకరించారు. నేను సాధించిన దానిపై గర్వంగా ఉన్నాను. భవిష్యత్తులో మరింత సాధించేందుకు కృషి చేస్తాను. ఇక్కడ భారతీయతను ఈ దేశం గుర్తిస్తోంది. ఇక్కడ ఫుట్బాల్ మ్యాచ్లను చూస్తాం.. ఆ తర్వాత కర్రీ తినడానికి వెళతాం. మేం ఇలానే జీవిస్తాం. ఇది మా కల్చర్ గురించి చాలా విషయాలు చెబుతోంది అని పేర్కొన్నారు.

సందేర్ గతంలో ఆర్థిక వేత్త, వ్యూహకర్తగా పనిచేశారు. సోమాలిల్యాండ్లో పిల్లలకు పాఠాలు బోధించారు. హౌస్ ఆఫ్ కామన్స్లో ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నట్లు వెల్లడించారు. ప్రజల ఆదాయం పెంచడం తమ ముందున్న తొలి కార్యక్రమమన్నారు. అదే సమయంలో ఆరోగ్య సేవలు అందించడం ద్వితీయ లక్ష్యమన్నారు.

యూపీ ప్రతిపక్ష నేత పదవికి అఖిలేష్ యాదవ్ రాజీనామా

● కొత్త ప్రతిపక్ష నేతగా మాతా ప్రసాద్ పాండే ఎంపిక ● లోక్‌సభ ఎన్నికల్లో కనౌజ్ నుంచి గెలుపొందిన అఖిలేష్ యాదవ్ ● సూపర్ సీనియర్ నేత ఎంపిక వెనుక ఎస్పీ వ్యూహం ● ఆర్ఎస్ఎస్ చీఫ్ కీలక వ్యాఖ్యలు..

లఖ్నవూ: ఉత్తరప్రదేశ్ అసెంబ్లీలో ప్రతిపక్ష నేతగా సమాజవాదీ పార్టీ సీనియర్ నేత, ఎమ్మెల్యే మాతా ప్రసాద్ పాండేను ఆ పార్టీ అధిష్టానం ఎంపిక చేసింది. అయితే ఇప్పటి వరకు యూపీ అసెంబ్లీలో సమాజవాదీ పార్టీ అధినేత అఖిలేష్ యాదవ్ ప్రతిపక్ష నేతగా వ్యవహరించారు. అయితే ఇటీవల జరిగిన లోక్సభ ఎన్నికల్లో కనౌజ్ నుంచి ఎంపీగా అఖిలేష్ యాదవ్ ఎన్నికయ్యారు. దీంతో కర్హల్ అసెంబ్లీ స్థానానికి ఆయన రాజీనామా చేశారు. దాంతో అసెంబ్లీలో ప్రతిపక్ష నేత ఎంపిక అనివార్యమైంది.

ఎస్పీ కీలక ప్రకటన...

అలాంటి వేళ.. ఆ పార్టీ సీనియర్ నేతల్లో ఒకరైన మాతా ప్రసాద్ పాండేను ప్రతిపక్ష నేతగా పార్టీ అధిష్టానం నియమించింది. అలాగే యూపీ అసెంబ్లీలో విప్గా పార్టీ ఎమ్మెల్యే కమల్ అక్తర్, రాణిగంజ్ ఎమ్మెల్యే రాకేశ్ కుమార్ వర్మను డిప్యూటీ విప్గా నియమించింది. ఆదివారం లఖ్నవూలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో కీలక నేతలతో అధ్యక్షుడు అఖిలేష్ యాదవ్ సమావేశమైయ్యారు.

సూపర్ సీనియర్ నేత.. అందుకే... : అనంతరం ఈ మేరకు సమాజవాదీ పార్టీ ఓ ప్రకటన విడుదల చేసింది. మరోవైపు పార్టీలోని అత్యంత సీనియర్ నేతల్లో మాతా ప్రసాద్ పాండే ఒకరు. ప్రస్తుతం ఆయన ఎటావా ఎమ్మెల్యేగా కొనసాగుతున్నారు. గతంలో ఏడు సార్లు ఆయన ఎమ్మెల్యేగా గెలుపొందారు. ఆ క్రమంలో రెండు సార్లు యూపీ అసెంబ్లీ స్పీకర్గా సైతం మాతా ప్రసాద్ పాండే వ్యవహరించారు.

లోక్‌సభ ఎన్నికల్లో వుంజుకున్న ఎస్పీ... : మరోవైపు దేశంలోనే ఉత్తరప్రదేశ్లో అత్యధిక లోక్సభ స్థానాలు 80 ఉన్నాయి. అలాంటి రాష్ట్రంలో ఇటీవల జరిగిన లోక్సభ ఎన్నికల్లో బీజేపీ చాలా స్థానాల్లో ఓటమిని చవి చూసింది. అయితే ఈ ఎన్నికల్లో సమాజావాదీ పార్టీ ఎంపీలు 37 స్థానాలను కైవసం చేసుకుంటే.. బీజేపీ మాత్రం 33 స్థానాలకు పరిమితమైంది.

ఆర్ఎస్ఎస్ చీఫ్ కీలక వ్యాఖ్యలు.. : దీంతో యూపీలో పార్టీ ఓటమికి ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ కారణమనే విమర్శలు సైతం వెల్లువెత్తాయి. అంతేకాదు.. ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ సైతం యూపీలో పార్టీ ఓటమిపై కీలక వ్యాఖ్యలు చేశారు. ఆ క్రమంలో ఒకటికి రెండు సార్లు సీఎం యోగి, ఆర్ఎస్ఎస్ చీఫ్ భేటీ అయ్యారు. ఇంకోవైపు యూపీలో ఇండియా కూటమిలోని భాగస్వామ్య పక్షాలు సైతం ఈ లోక్ సభ ఎన్నికల్లో కీలకంగా వ్యవహరించాయి. ఆ యా పార్టీలు సైతం కొన్ని సీట్లలో విజయం సాధించిన సంగతి తెలిసిందే.

సీఎం.. డిప్యూటీ సీఎంల మధ్య పెరిగిన దూరం... : అదీకాక.. ఉత్తరప్రదేశ్లో సీఎం యోగికి డిప్యూటీ సీఎం కేశవ్ ప్రసాద్ మౌర్యల మధ్య దూరం పెరిగిందనే ఓ ప్రచారం సైతం సాగుతుంది. అలాగే ఇటీవల పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డాతో కేశవ్ ప్రసాద్ మౌర్యతోపాటు ఆ రాష్ట్ర బీజేపీ చీఫ్ భూపేంద్ర చౌదరి వేర్వేరుగా ఢిల్లీలో సమావేశమయ్యారు. ఆ క్రమంలో రాష్ట్రంలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని వారికి పార్టీ చీఫ్ జేపీ నడ్డా సూచించారు. ఇక బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా కేశవ్ ప్రసాద్ మౌర్య పేరు వినిపిస్తుంది. బీజేపీ జాతీయ అధ్యక్షుడిని ఈ ఏడాది డిసెంబర్లో ఎన్నుకునే అవకాశముంది

అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో కమలా హారిస్ దూకుడు

● అటు ప్రచారం.. ఇటు విరాళాల సేకరణలో కమల జోరు ● వారం రోజుల వ్యవధిలో 20కోట్ల డాలర్ల సేకరణ
● రోజు రోజుకూ పెరుగుతున్న మద్దతు ● భారీ మెజారిటీతో గెలుస్తానంటూ కమలా హారిస్ ధీమా

వాషింగ్టన్: డెమోక్రటిక్ పార్టీ తరఫున అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో పోటీ చేసేందుకు సిద్ధమవుతున్న ఉపాధ్యక్షురాలు కమలా హారిస్.. విరాళాల సేకరణలో దూసుకెళ్తున్నారు. బైడెన్ వైదొలిగిన అనంతరం బరిలోకి వచ్చిన ఆమె.. వారం వ్యవధిలోనే దాదావు 20 కోట్ల డాలర్లను సేకరించడం గమనార్హం. పార్టీలో ఆమెకు రోజురోజుకూ మద్దతు పెరుగుతుండగా ట్రంప్ తో పోటీ విషయంలోనూ దూసుకెళ్తున్నారు. అయితే.. అధ్యక్ష ఎన్నికల్లో పోటీ తీవ్రంగా ఉండనుందని, కేవలం కొన్ని రాష్ట్రాల్లోని తక్కువ ఓటర్లే గెలుపోటములను నిర్ణయిస్తారని ఆమె ప్రచార బ్యూఎందం తెలిపింది.

అధ్యక్ష రేసు నుంచి బైడెన్ నిష్క్రమించిన అనంతరం.. టీమ్ హారిస్ రికార్డు స్థాయిలో 200 మిలియన్ డాలర్ల విరాళాలు సేకరించింది. ఈ మొత్తంలో 66 శాతం మొదటిసారి దాతల నుంచే వచ్చాయి. అదేవిధంగా 1.70 లక్షల మంది కొత్త వాలంటీర్లు ప్రచార పర్వంలో చేరారు. క్షేత్రస్థాయిలో లభిస్తోన్న విశేష ఆదరణకు ఇదే నిదర్శనం అని హారిస్ ఫర్ ప్రెసిడెంట్ కమ్యూనికేషన్స్ డైరెక్టర్ మైఖెల్ టైలర్ తెలిపారు. అధ్యక్ష అభ్యర్థి రేసులోకి ప్రవేశించి వారమే అయినప్పటికీ.. డెమోక్రాట్ల మద్దతు పొందినట్లు చెప్పారు. రికార్డు స్థాయిలో నిధుల సేకరణ మొదలు.. పెద్దఎత్తున వాలంటీర్లను కూడగట్టడం వరకు.. ట్రంప్- వాన్స్ జోడీని ఓడించేందుకు తీవ్రంగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. హారిస్తో సంవాదం జరిపేందుకు ట్రంప్ భయపడుతున్నట్లు పేర్కొన్నారు.

ఎన్నికల రేసులో కమల దూసుకెళ్తుండటం, పెద్దఎత్తున మద్దతు లభిస్తుండటం వాస్తవమే. అయితే.. ఎన్నికలు హోరాహోరీగా సాగే అవకాశం ఉంది. కొన్ని రాష్ట్రాల్లోని అతి తక్కువ ఓటర్లే విజయావకాశాలను నిర్ణయిస్తారు. ఎన్నికలకు ఇంకా 100 రోజుల సమయమే మిగిలి ఉంది. అందుకే.. దేశవ్యాప్తంగా ప్రచారాన్ని మరింత ముమ్మరం చేస్తాం. ఈ వారాంతంలోనే 2300కుపైగా ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం అని టైలర్ తెలిపారు. నవంబరులో జరగబోయే ఎన్నికల్లో ప్రజాశక్తితో భారీ మెజార్టీతో గెలుస్తానని కమల ఇప్పటికే ధీమా వ్యక్తం చేశారు.

తెలంగాణ సహా 9 రాష్ట్రాలకు
కొత్త గవర్నర్లు నియామకం

తెలంగాణ బ్యూరో , ప్రతినిధి : రాష్ట్రపతి ద్రౌపది ముర్ము మొత్తం 9 రాష్ట్రాలకు కొత్త గవర్నర్లను నియమించారు.తెలంగాణ రాష్ట్ర నూతన గవర్నర్గా జిష్ణుదేవ్ వర్మ నియమితులయ్యారు.పలు రాష్ట్రాలకు కొత్త గవర్నర్లను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము నియమించారు.ఈ మేరకు రాష్ట్రపతి ఉత్తర్వులు జారీ చేశారు. మొత్తం 9 రాష్ట్రాలకు కొత్త గవర్నర్లను నియమించారు. తెలంగాణ రాష్ట్ర నూతన గవర్నర్గా జిష్ణుదేవ్ వర్మ నియమితులయ్యారు.రాజస్థాన్ గవర్నర్గా హరిభౌ కిషన్ రావు బాగ్డే, సిక్కిం గవర్నర్గా ఓం ప్రకాశ్ మాథుర్,ఝార్ఖండ్ గవర్నర్గా సంతోష్ కుమార్ గంగ్వార్, ఛత్తీస్గఢ్ గవర్నర్గా రామన్ దేకా,మేఘాలయ గవర్నర్గా సి.హెచ్. విజయ్ శంకర్, మహారాష్ట్ర గవర్నర్గా సీపీ రాధాకృష్ణన్,పంజాబ్ గవర్నర్గా గులాబ్ చంద్ కటారియా నియమితులయ్యారు.తెలంగాణ కొత్త గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ గతంలో త్రిపుర డిప్యూటీ సీఎంగా పనిచేయగా, ఇప్పుడు గవర్నర్గా నియమితులయ్యారు. మహారాష్ట్ర గవర్నర్గా నియమితులైన సీపీ రాధాకృష్ణన్ జార్ఖండ్ గవర్నర్, తెలంగాణకు ఇన్ఛార్జిగా ఉన్నారు. పంజాబ్ కొత్త గవర్నర్ గులాబ్ చంద్ కటారియా అస్సోం గవర్నర్గా పనిచేస్తున్నారు. అసోం కొత్త గవర్నర్ లక్ష్మీ ప్రసాద్ ఆచార్య సిక్కిం గవ్నర్గా కొనసాగుతున్నారు.

తెలంగాణ సంస్కృతి, వారసత్వాన్ని కాపాడతాం

● అగాఖాన్ ట్రస్ట్ ఫర్ కల్చర్ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి ● కుతుబ్‌షాహీ టూంబ్స్‌ను పరిశీలించిన సీఎం, జూపల్లి, అసదుద్దీన్ ● వారసత్వ సంపద పరిరక్షణ ప్రాజెక్టు చేపట్టిన అగాఖాన్ ఫౌండేషన్
● చరిత్రలో పాలకులు ప్రతి ఒక్కరూ సాంస్కృతిక ముద్ర వేశారు : రేవంత్

హైదరాబాద్: నగరంలోని కుతుబ్షాహీ హెరిటేజ్ పార్క్లో అగాఖాన్ ట్రస్ట్ ఫర్ కల్చర్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కుతుబ్షాహీ టూంబ్స్ను సీఎం రేవంతడ్డి, మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ పరిశీలించారు. సీఎం అక్కడ మొక్క నాటి హరిత స్ఫూర్తిని చాటారు. 2013లో కుతుబ్షాహీ వారసత్వ సంపద పరిరక్షణ ప్రాజెక్టును అగాఖాన్ ఫౌండేషన్ చేపట్టింది. రాష్ట్ర సాంస్కృతిక శాఖతో కలిసి ఈ కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ సందర్భంగా సీఎం రేవంతడ్డి మాట్లాడుతూ.. శాతవాహనులు, కాకతీయులు, కుతుబ్షాహీలు ఈ ప్రాంతాన్ని పాలించారని తెలిపారు. ప్రతి ఒక్కరూ వారి ప్రత్యేకమైన సాంస్కృతిక ముద్రను వేశారని చెప్పారు. చార్మినార్, గోల్కొండ కోట, కుతుబ్షాహీ సమాధులు, పైగా సమాధులు, వేయి స్తంభాల గుడి, రామప్ప దేవాలయం, అలంపూర్ దేవాలయాలు వంటి వాస్తు అద్భుతాలకు తెలంగాణ నిలయంగా ఉందన్నారు. శతాబ్దాలుగా హైదరాబాద్ 'గంగా-జమునా తెహజీబ్'గా పిలువబడుతూ బహుళ జాతులు, సంస్కృతుల సామరస్యాన్ని చూసిందని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ సంస్కృతి, వారసత్వాన్ని కాపాడటంతో పాటు ప్రపంచ పటంలో సగర్వంగా ఉంచుతుందని చెప్పారు. యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప దేవాలయం తెలంగాణకు గర్వకారణమని రేవంతడ్డి చెప్పారు.

జైపాల్‌రెడ్డికి సీఎం రేవంత్ నివాళి

కేంద్ర మాజీ మంత్రి జైపాల్ రెడ్డి వర్ధంతి సందర్భంగా నెక్లెస్ రోడ్డులోని స్ఫూర్తి స్థల్లో కుటుంబ సభ్యులతో కలిసి సీఎం రేవంతడ్డి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా జైపాల్ రెడ్డి చేసిన సేవలను ఆయన గుర్తు చేసుకున్నారు. కార్యక్రమానికి శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, అధికారులు హాజరయ్యారు.

రోగుల పట్ల వైద్యులు మర్యాదగా ప్రవర్తించాలి

ఖమ్మం: చికిత్స కోసం ఆసుపత్రికి వచ్చే రోగుల పట్ల వైద్య సిబ్బంది మర్యాదగా ప్రవర్తించాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హెచ్చరించారు. ఆదివారం ఖమ్మం సర్వజన ఆసుపత్రిని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. అరగంటపాటు ప్రాంగణంలో తిరుగుతూ రోగులకు అందుతున్న వైద్య సేవలను పరిశీలించారు. ఆసుపత్రిలో వైద్యులు లేకపోవడంతో అసహనం వ్యక్తం చేశారు. ప్రాంగణంలో చెత్తాచెదారం, మురుగు పేరుకుపోవడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణమే పరిసరాలను శుభ్రపరచాలని వైద్యాధికారులను ఆదేశించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ ఆసుపత్రిలో పడకల సంఖ్య పెంచుతామని.. వైద్యులు, సిబ్బంది ఖాళీలను భర్తీ చేస్తామని తెలిపారు. ఆయా అంశాలను పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ను ఆదేశించారు. మంత్రి వెంట నగరపాలక కమిషనర్ అభిషేక్ అగస్త్య, ఆసుపత్రి డిప్యూటీ సూపరింటెండెంట్ బి.కిరణ్కుమార్ ఉన్నారు.

కేటీఆర్ గోబెల్స్‌ను మించిపోయిండు

● జోసెఫ్ గోబెల్స్ రామారావు అని పేరు పెట్టుకోవాలి
● కాళేశ్వరంపై మళ్లీ అబద్ధాలు మాట్లాడుతున్నారు
● కేసీఆర్ చర్యలతో రైతులు, ప్రజలు ఇబ్బందిపడుతున్నారు
● ప్రతి 15రోజులకోసారి పనులు సమీక్షిస్తా : మంత్రి ఉత్తమ్

హైదరాబాద్: కాళేశ్వరం ప్రాజెక్టు మాజీ మంత్రి కేటీఆర్ మళ్లీ అబద్ధాలు మాట్లాడుతున్నారని మంత్రి ఉత్తమ్ కుమార్రెడ్డి విమర్శించారు. కాళేశ్వరంపై కేటీఆర్ వ్యాఖ్యలను ఖండిస్తున్నామని అన్నారు. కేసీఆర్ ప్రభుత్వ చర్యల వల్ల రైతులు, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని మండిపడ్డారు. జలసౌదలో అధికారులతో మంత్రి ఉత్తమ్ సమావేశం అయ్యారు. కాళేశ్వరం ప్రాజెక్టు సంబంధించిన పలు కీలక విషయాలపై చర్చించారు. నీటిపారుదల శాఖకు చెందిన సలహాదారులు, కార్యదర్శులు, ఈఎన్సీలు, కింది స్థాయి అధికారులు రివ్యూలో పాల్గొన్నారు. అనంతరం మీడియా సమావేశంలో బీఆర్ఎస్ ప్రభుత్వంపై మంత్రి ఉత్తమ్ సంచలన ఆరోపణలు చేశారు.

ప్రాజెక్ట్ ప్లాన్ లోపభూయిష్టం

కేటీఆర్ జోసెఫ్ గోబెల్ రామారావు అనిపేరు పెట్టుకుంటే మంచిది.. గోబెల్సు కేటీఆర్ మించిపోయారు. హిట్లర్ను వూర్తిగా తప్పుదోవ పట్టిస్తూ.. గ్లోబల్ అవాస్తవాలు చెప్పి ప్రేరేపించారు అని మంత్రి ఉత్తమ్ ఎద్దేవా చేశారు. కేసీఆర్ హయాంలో ప్రాజెక్ట్ ప్లాన్, నిర్వహణ, నిర్మాణం లోపభూయిష్టంగా చేపట్టారని ఆరోపించారు. కేటీఆర్ మాటలు చూసి జనం నవ్వుకుంటున్నారని ఎద్దేవా చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు మీద మరింత స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. తుమ్మిడి హెట్టి వద్ద అంబేద్కర్, ప్రాణహిత - చేవెళ్ల ప్రాజెక్టు నిర్మాణం చేయాలని గత కాంగ్రెస్ ప్రభుత్వం పనులు తలపెట్టిందని గుర్తుచేశారు. తర్వాత బీఆర్ఎస్ అధికారంలోకి రావడంతో దాని పనులు కొనసాగించారని అన్నారు. ఆ ప్రాజెక్టు జాతీయ హోదా కూడా అడిగారని గుర్తుచేశారు. రూ.85 వేల కోట్లకు వ్యయం పెంచారని మంత్రి ఉత్తమ్ విమర్శించారు

ప్రాజెక్ట్ ప్లాన్ లోపభూయిష్టం

కేటీఆర్ జోసెఫ్ గోబెల్ రామారావు అనిపేరు పెట్టుకుంటే మంచిది.. గోబెల్సు కేటీఆర్ మించిపోయారు. హిట్లర్ను వూర్తిగా తప్పుదోవ పట్టిస్తూ.. గ్లోబల్ అవాస్తవాలు చెప్పి ప్రేరేపించారు అని మంత్రి ఉత్తమ్ ఎద్దేవా చేశారు. కేసీఆర్ హయాంలో ప్రాజెక్ట్ ప్లాన్, నిర్వహణ, నిర్మాణం లోపభూయిష్టంగా చేపట్టారని ఆరోపించారు. కేటీఆర్ మాటలు చూసి జనం నవ్వుకుంటున్నారని ఎద్దేవా చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు మీద మరింత స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. తుమ్మిడి హెట్టి వద్ద అంబేద్కర్, ప్రాణహిత - చేవెళ్ల ప్రాజెక్టు నిర్మాణం చేయాలని గత కాంగ్రెస్ ప్రభుత్వం పనులు తలపెట్టిందని గుర్తుచేశారు. తర్వాత బీఆర్ఎస్ అధికారంలోకి రావడంతో దాని పనులు కొనసాగించారని అన్నారు. ఆ ప్రాజెక్టు జాతీయ హోదా కూడా అడిగారని గుర్తుచేశారు. రూ.85 వేల కోట్లకు వ్యయం పెంచారని మంత్రి ఉత్తమ్ విమర్శించారు

ప్రాజెక్టులు త్వరగా పూర్తి అయ్యేలా చర్యలు

తెలంగాణ ఆర్థిక బడ్జెట్లో నీటిపారుదల రంగం మీద స్పష్టత వచ్చిందని తెలిపారు. రూ. 10,820 కోట్లు క్యాపిటల్ ఇన్వెస్ట్మెంట్ కేటాయించిందని వివరించారు. ఎక్కడ పనులు అగాయో.. ఎవరికి డబ్బులు ఇవ్వాలనేది సమీక్షలో చర్చ జరిగిందని వెల్లడించారు. వానకాలంలో కొన్ని చోట్ల వరద వచ్చే అవకాశం ఉందన్నారు. ప్రాధాన్యత ప్రాజెక్టులు త్వరగా పూర్తయ్యేలా చర్యలు తీసుకున్నామని చెప్పారు. క్షేత్రస్థాయిలో సమస్యలను గుర్తించి పనులు పూర్తి చేయాలని మంత్రి ఉత్తమ్ వ్యాఖ్యానించారు.

కక్కుర్తి పడి ప్రాజెక్టులు కట్టారు..

ఈ ఆర్థిక ఏడాది నీటిపారుదల శాఖలో రూ.10,820 కోట్ల పనులకు ఆర్థిక శాఖ అనుమతిచ్చిందని అన్నారు. ప్రతి 15 రోజులకు ఒకసారి పనుల పురోగతిపై సమీక్షిస్తామని తెలిపారు. గత ప్రభుత్వంలో కమీషన్ల కోసం కక్కుర్తి పడి ప్రాజెక్టులు కట్టారని విమర్శించారు. నీటిపారుదలకు సంబంధించి అన్ని చెరువుల నుంచి జలాశయాల వరకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి చర్చించామని అన్నారు. రాష్ట్రంలో నీటిపారుదల రంగంలో కొత్త చాప్టర్ ప్రారంభించాలని.. అది రైతులకు ప్రజలకు మేలు జరగాలని సమీక్ష చేశామని తెలిపారు.

6.30 లక్షల ఎకరాలకు నీరు..

సంవత్సరంలో 6.30 లక్షల ఎకరాల ఆయకట్టుకు నీరు అందించేందుకు కొత్త ప్రాజెక్టు చేపట్టామని అన

ఆసిఫ్ నగర్ తహసిల్దార్‌పై చర్యలు తీసుకోవాలి

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: ఆసిఫ్ నగర్ మండల్ ఆర్మే గ్రౌండ్ లో బ్యాక్ సైడ్ ఈ వేదం కుటుంబం గత 80 సంవత్సరాల నుంచి జీవిస్తున్నారు వీళ్లకు పట్టాలు మంజూరు చేయాలని హైదరాబాద్ ఆడియో చంద్రకళ పాలకు లంచం కూడా ఇవ్వడం జరిగింది. ఇంతకుముందు లంచం ఇచ్చాక కూడా వాళ్లకు పట్టాలు మంజూరు చేయలేరు మరి ఇంకా వాళ్లకు లంచం కోసం 50 వేలు అడగడం జరిగింది ఆ ఫైల్స్ అన్ని వాళ్ళు ఇవ్వకుండా దాచి పెట్టుకున్నారు గత 15 సంవత్సరాల నుంచి ఈ ఫైల్ ను పెండింగ్లోనే ఉంచారు. ఒకసారి అర్ధరాత్రి కొచ్చి ఆడియో తహసిల్దార్ హిమాయత్ నగర్ ఇన్స్పెక్టర్ మధుకర్ సామి ఎస్సై మధుకర్ గౌడ్ నలుగురు వచ్చి అర్ధరాత్రి కొచ్చి గుడిసెలు తగలబెట్టిపోయారు మా దగ్గర అన్ని ఆధారాలతో సహా అన్నీ ఉన్నాయి చీఫ్ మినిస్టర్ రేవంత్ రెడ్డికి తెలియజేస్తున్నాం సోషల్ వెల్ఫేర్ అధ్యక్షుడు మామ చాంద్ పాషా వాళ్లకు అడుగుతే వాళ్ల మీద అన్యాయంగా అక్రమాలు కేసులు బుక్కు చేసి లోపాలు వేయడం జరిగింది ఆయన బయటికి వచ్చాగానే కొన్ని ఆధారాలు సంపాదించుకున్నాడు అదే ఆధారాలు చీఫ్ మినిస్టర్ రేవంత్ రెడ్డి కి ఇవ్వడం జరిగింది. లిస్టులో ఎంతమంది ఉన్నారో వాళ్ళందరికీ ఇమ్మీడియట్ లేక పట్టాలు జారీ చేయాలని సోషల్ వెల్ఫేర్ అధ్యక్షుడు బొమ్మ చాంద్ పాషా డిమాండ్ చేయడం జరుగుతుంది. బాలక్రూఎష్ణ పెట్టి మరియు ఇంకా 30 మంది ఆ లిస్టులో ఉన్నారు వాళ్ళ కూడా ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరడం జరుగుతుంది వెంటనే హైదరాబాద్ ఆర్డిఓ కి సస్పెండ్ చేయాలి ఆసిఫ్ నగర్ తాసిల్దార్ కు కూడా సస్పెండ్ చేయాలని, పేదవాళ్లకు అందరికీ న్యాయం చేయాలి లిస్టులో ఉన్న అందరికీ పట్టాలు జారీ చేయాలి ల్యాండ్ కమిషనర్ మట్టాలు ఇవ్వమని కమిషనర్ వాళ్లకు జారీ చేయనా కూడా ఇవ్వలేరు కాఫీ దాసిపెట్టుకున్నారు పేదవాళ్లకు న్యాయం చేయాలని కోరుతున్నాం. సోషల్ వెల్ఫేర్ అధ్యక్షులు ఉమా చాంద్ పాషా వీళ్లకు న్యాయం చేసిందాక ఈ పోరాటం చేస్తూనే ఉంటాడు గత 15 సంవత్సరాల నుంచి ఈ ఫైల్ ని పెండింగ్లో ఎందుకు ఉంచాలి హైదరాబాద్ కలెక్టర్ సమాధానం ఇవ్వాలి హైదరాబాద్ ఆర్డీవో కూడా సమాధానం ఇవ్వాలి ఆసిఫ్ నగర్ తాసిల్దారు కూడా సమాధానం ఇవ్వాలి వీలు ముగ్గురు కలిసి ఈ పెద్ద పేద వాళ్లకు అన్యాయం చేయడం జరిగింది అందుకే ఈ ఫైల్ ని పెండింగ్లో పెట్టారు ఈ ఫైల్ నేమ్ గోల్మాల్ చేసేగా ఎక్కడ పెట్టి కాలపెట్టేసారు ఏం చేశారు తెలియదు సిటీ సివిల్ కోర్టు పెట్టుకున్నారు ల్యాండ్ కమిషనర్ ఆర్డర్ కాపీ షియా కూడా వాళ్ళు దాచిపెట్టుకున్నారు సి ఎస్ టి లిస్టును లిస్ట్ కూడా దాచిపెట్టుకున్నారు లిస్టులో ఎంతమంది పేర్లు ఉన్నారు అందరూ తో సహా రాయడం జరిగింది వీళ్లకు ఇమ్మిడియట్లీగా పట్టాల అమలు చేయాలి యాదవలకు న్యాయం చేయకపోతే ఈ మీ పదవికి రాజీనామా చేయండి అంతా లంచాలకు ఎలా ఎగబడి లంచాలు ఇస్తేనే పనిచేస్తున్నారు లేకపోతే పని చేయట్లేదు వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.

ఒప్పందం.. దుర్మార్గం

● కేంద్రంతో బీఆర్ఎస్ సర్కార్ అగ్రిమెంట్ పేపర్లు బయటపెట్టిన సీఎం ● ఆ ఒప్పందాలు గుదిబండగా మారనున్నాయి
● విద్యుత్ ఒప్పంద పత్రాలను సభకు అందించిన సీఎం ● డిస్కంలపై కేంద్రం చర్యలు తీసుకునే ప్రమాదం
● శాసనసభలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెల్లడి

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: మీటర్లు పెట్టడానికి ఒప్పుకోలేదని ఇంతకాలం బీఆర్ఎస్ నేతలు ప్రగల్భాలు పలికారు.. ఎక్కడకు వెళ్లినా ఊకదంపుడు ఉపన్యాసాలు చేశారు. దీనిపై హరీశ్రావు ఎవర్ని మభ్యపెడుతున్నారు? బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు స్మార్ట్ మీటర్లు పెడతామని సంతకాలు చేశారా, లేదా? తెలంగాణ విద్యుత్శాఖను కేంద్రానికి అప్పగించారా, లేదా? సమాధానం చెప్పాలని సీఎం రేవంత్ రెడ్డి నిలదీశారు. కేంద్రంతో గత భారాస ప్రభుత్వం చేసుకున్న దుర్మార్గపు ఒప్పందాలు తెలంగాణకు గుదిబండగా మారనున్నాయని అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంతడ్డి అన్నారు. తెలంగాణ డిస్కంలపై కేంద్రం చర్యలు తీసుకునే ప్రమాదముందని ఆందోళన వ్యక్తం చేశారు. స్మార్ట్ మీటర్లను పెడతామంటూ 2017 జనవరి 4న కేంద్ర ప్రభుత్వంతో భారాస ప్రభుత్వం, రాష్ట్ర డిస్కంలు ఒప్పందంపై సంతకాలు చేశాయని సీఎం చెప్పారు. డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్ఫార్మర్లు, విద్యుత్ ఫీడర్ల వద్ద 2017 జూన్ 30కల్లా, 500 యూనిట్లలోపు వాడే కనెక్షన్లకు 2018 చివరికల్లా, 200 యూనిట్లలోపు వాడే కనెక్షన్లకు 2019 చివరికల్లా మీటర్లు పెడతామని అప్పటి రాష్ట్ర విద్యుత్శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ మిశ్ర, తెలంగాణ దక్షిణ, ఉత్తర విద్యుత్ పంపిణీ సంస్థ(డిస్కం)ల సీఎండీలు రఘుమారెడ్డి, గోపాలరావు సంతకాలు చేశారన్నారు. ఒప్పందానికి సంబంధించిన పత్రాలను సభకు రేవంతడ్డి అందజేశారు. శనివారం అసెంబ్లీలో బడ్జెట్పై చర్చ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. ఈ స్మార్ట్ మీటర్ల ఒప్పందాన్ని ఉల్లంఘిస్తే డిస్కంలపై కేంద్రం చర్యలు తీసుకునే అవకాశముంది. డిస్కంల మెడపై కత్తి వేలాడుతోంది. ఎన్నికలకు ముందు వ్యవసాయ కనెక్షన్లకు మీటర్లు పెడితే రైతులు ఉరేస్తారని తెలిసి.. మీటర్లు పెట్టకుండా తిరగబడ్డామని భారాస నేతలు చెబుతున్నారు. వ్యవసాయ మీటర్లు పెడతామని నేను అనని మాటలను అన్నట్లుగా చెబుతూ శాసనసభను భారాస సభ్యుడు హరీశ్రావు తప్పుదోవ పట్టించేందుకు యత్నిస్తున్నారు. ఆయన మాటలు విని వ్యవసాయ మోటార్ల వద్ద మీటర్లు పెడతానని అన్నానా అని నాకే అనుమానం వచ్చింది. రికార్డులను తెప్పించి పరిశీలించా. గతంలో భారాస ప్రభుత్వం స్మార్ట్ మీటర్లను పెడతామని ఒప్పందం చేసుకున్న పత్రాలనూ తెప్పించా. ఇందులో రెండు డిస్కంల సీఎండీలు చేసిన సంతకాలతో వివరాలన్నీ స్పష్టంగా ఉన్నాయి. వారు చేసుకున్న ఒప్పందం బయటపడినందుకు సభకు క్షమాపణ చెబుతారని ఊహిస్తే.. మళ్లీ తప్పుదోవ పట్టించేందుకు ప్రయత్నిస్తున్నారు.

డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్ఫార్మర్ల వద్ద 100% మీటర్లు పెడతామని ఒప్పందంపై సంతకాలు చేశారు. అవి వ్యవసాయ కనెక్షన్ల వద్దే ఉంటాయి కదా. ఈ ట్రాన్స్ఫార్మర్లకు స్మార్ట్ మీటర్లు పెడతామని మోదీ సమక్షంలో 2017 జనవరి 4న సంతకాలు చేసిన ఒప్పందానికి సంబంధించిన రికార్డులన్నీ ఇక్కడే ఉన్నాయి. ఈ ఒప్పందాల కారణంగా స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేయక తప్పని పరిస్థితి ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వానికి ఏర్పడింది. ఒప్పంద పత్రాలను మేం బయటపెట్టాం. ఇప్పటికైనా మీ(హరీశ్రావు) అనుభవాన్ని అబద్ధాలకు వినియోగించకుండా గతంలో చేసిన పాపాలకు సభ ద్వారానైనా ప్రజలకు క్షమాపణ చెపితే రాబోయే రోజుల్లో ఒకటో అరో సీట్లు వస్తాయి. ఇలాగే అబద్ధాలు చెబితే వచ్చే స్థానిక ఎన్నికల్లో ఒక్క వార్డు మెంబరు సీటు కూడా రాదు.

గొర్రెల పంపిణీ, బతుకమ్మ చీరలు, కేసీఆర్ కిట్లపై విచారణకు సిద్ధమా?

భారాస ప్రభుత్వ హయాంలో గొర్రెల పంపిణీ పథకంలో రూ.700 కోట్ల అవినీతి జరిగినట్లు నివేదిక వచ్చింది. భారాస ఎమ్మెల్యే హరీశ్రావు అబద్ధాలతో.. ఊకదంపుడు ఉపన్యాసం ఇస్తున్నారు. మభ్యపెట్టాలని చూస్తే ప్రజలు నమ్మరు. అసెంబ్లీ, లోక్సభ ఎన్నికల్లో భారాసకు ప్రజలు బుద్ధిచెప్పినా ఆ పార్టీ నేతల్లో ఎలాంటి మార్పు రాలేదు. అవే అబద్ధాలు చెబుతున్నారు. రూ.లక్షల కోట్ల విలువైన అవుటర్ రింగు రోడ్డును రూ.7 వేల కోట్లకు తెగనమ్మారు. గొర్రెల పథకం పేరుతో రూ.కోట్లు దండుకున్నారు. అక్రమార్కుల మధ్య పంపకాల్లో తేడాలు రావడంతో ఇది బయటపడింది. పోలీసులు కేసులు నమోదు చేశారు. ఏసీబీ అధికారులు పైపైన విచారణ చేస్తేనే రూ.700 కోట్ల కుంభకోణం జరిగినట్లు తేలింది. దీనిపై ఇప్పుడు ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్(ఈడీ) రంగంలోకి దిగింది. బతుకమ్మ పండగ సెంటిమెంటును అడ్డం పెట్టుకునీ దోపిడీ చేశారు. నేతన్నలకు సాయం చేస్తామని చెప్పి సూరత్ నుంచి కిలోల లెక్కన చీరలు తెచ్చి పంపిణీ చేశారు. వాటి నాణ్యతను చూసిన ఆడపడుచులు ధరించలేదు. పొలాలకు రక్షణగా కట్టారు. కొన్ని ప్రాంతాల్లో తగలబెట్టారు.

పాలమూరులో ఒక్క ప్రాజెక్టూ చేయలేదు..

కాళేశ్వరం ప్రాజెక్టుకు చేసిన ఖర్చును ఇష్టమొచ్చినట్లు చెబుతున్నారు. అప్పుల గురించీ చెబుతున్నారు. అమ్ముకున్న లెక్కలు చెప్పటం లేదు. వాటినీ తీద్దాం. రంగారెడ్డి జిల్లాలో భూములు అమ్ముకుని.. ఆ జిల్లాకు చుక్క నీరు కూడా ఇవ్వలేదు. 2009లో పాలమూరు ప్రజలు భుజాలపై మోసి.. కేసీఆర్ను ఎంపీగా గెలిపించారు. అయినా ఒక్క నీటి ప్రాజెక్టును కూడా పూర్తి చేయలేదు. పాలమూరు ప్రజల వలస జీవితాలు మరింత దయనీయంగా మారాయి. గడిచిన పదేళ్ల కాలంలో మరీ అన్యాయం చేశారు. పదేళ్ల కాలంలో రూ.17.5 లక్షల కోట్ల నుంచి రూ.20 లక్షల కోట్ల వరకు భారాస ప్రభుత్వం ఖర్చు చేసింది. అయినా పాలమూరుకు మేలు జరగలేదు. రంగారెడ్డి జిల్లా కూడా మోడువారిపోయింది. మూడు వేల టీఎంసీల గోదావరి జలాలు సముద్రంలో కలిసినా పర్వాలేదు.. చుక్క నీరు ఇవ్వకూడదన్న దుర్మార్గపు ధోరణితో భారాస ప్రభుత్వం వ్యవహరించింది. భారాస హయాంలో నిజాయతీగా పాలన అందించి ఉంటే బతుకమ్మ చీరలు, కేసీఆర్ కిట్లు, గొర్రెల పంపిణీపై విచారణకు సిద్ధంగా ఉన్నారా? అని ముఖ్యమంత్రి సవాల్ చేశారు.

ఒప్పందంలో ఏముంది?

శాసనసభలో సీఎం అందజేసిన విద్యుత్ ఒప్పంద పత్రంలో వివరాలిలా ఉన్నాయి. తెలంగాణ డిస్కంలు ఆర్థిక సంక్షోభంలో ఉన్నాయి. వీటి రెవెన్యూ లోటు 2016-17లో రూ.4,380 కోట్లు ఉంది. 2015 మార్చి 31 నాటికి డిస్కంల నష్టాలు రూ.9,875 కోట్లు, 2015 సెప్టెంబరు నాటికి అప్పులు రూ.11,897 కోట్లకు చేరాయి. ఈ ఆర్థిక సంక్షోభం నుంచి డిస్కంలను బయటపడేసేందుకు ఉదయ్ పథకం కింద కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం, తెలంగాణ డిస్కంలు కలసి త్రైపాక్షిక ఒప్పందంపై 2017 జనవరి 4న సంతకాలు చేశాయి. దీని ప్రకారం అప్పుల్లో 75 శాతం డిస్కంల పేరుపై నుంచి రాష్ట్ర ప్రభుత్వం పేరు మీదకు 2017 మార్చి 31కల్లా బదిలీ అయింది. ఒప్పందం ప్రకారం డిస్కంలు పలు నిబంధనలను అమలు చేయాలి. డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్ఫార్మర్లు, విద్యుత్ ఫీడర్ల వద్ద 2017 జూన్ 30కల్లా, 500 యూనిట్లలోపే వాడే కనెక్షన్లకు 2018 చివరికల్లా, 200 యూనిట్లలోపు వాడే కనెక్షన్లకు 2019 చివరికల్లా స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేయాలి. రాష్ట్రంలోని అన్ని 11 కేవీ ఫీడర్ల వద్ద కరెంటు ఎంత సరఫరా అవుతుందనేది 2018 మార్చి 31కల్లా ఆడిట్ చేసి నివేదికలు ఇవ్వాలి.

అక్బరుద్దీన్ కొడంగల్లో కాంగ్రెస్ నుంచి పోటీ చేస్తే గెలిపిస్తా

మెట్రోరైలు రెండోదశ నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వాన్ని నిధులు అడిగామని, కేంద్రం ఇచ్చినా.. ఇవ్వకపోయినా వచ్చే అసెంబ్లీ ఎన్నికల నాటికల్లా పాతబస్తీకి మెట్రోరైలు మార్గం పూర్తి చేస్తామని సీఎం రేవంతడ్డి ప్రకటించారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ఓటేయడానికి పాతబస్తీలో మెట్రోరైలులో ప్రయాణించి వెళ్లడానికి మజ్లిస్ నేత అక్బరుద్దీన్ ఒవైసీకి అవకాశం కల్పిస్తామని చెప్పారు. శనివారం శాసనసభలో అక్బరుద్దీన్ చేసిన వ్యాఖ్యలపై సీఎం సమాధానమిచ్చారు. కొడంగల్లో అక్బరుద్దీన్ కాంగ్రెస్ తరఫున పోటీ చేస్తే నేనే చీఫ్ ఎలెక్షన్ ఏజెంట్గా పనిచేసి గెలిపిస్తాను. గతంలో జైపాల్రెడ్డి కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రిగా నిధులు మంజూరు చేయించి.. హైదరాబాద్లో మెట్రోరైలు తొలిదశ నిర్మాణానికి కృషి చేశారు. గత భారాస పాలనలో పాతబస్తీకి మెట్రో రైలు నిర్మాణం పూర్తి చేయలేదు. ఎంజీబీఎస్ నుంచి ఫలక్నుమా వరకు భూసేకరణ పూర్తయినా... మెట్రోరైలు మార్గం తొలిదశలోనే మంజూరైనా ఎందుకు నిర్మించలేదని నిర్మాణ కంపెనీ ప్రతినిధులను ఇటీవల నేను ప్రశ్నించా.మేం అధికారంలోకి వచ్చిన వెంటనే రెండోదశ కింద ఫలక్నుమా నుంచి చాంద్రాయణగుట్ట వరకు, అక్కడి నుంచి విమానాశ్రయం వరకు పాతబస్తీలో మెట్రోరైలు మార్గం నిర్మాణానికి శంకుస్థాపన చేశాం. రెండోదశలో మొత్తం 78 కిలోమీటర్ల దూరం మెట్రోరైలు మార్గాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త భాగస్వామ్యంలో నిర్మించాలని కేంద్రానికి నివేదిక సమర్పించాం. ప్రాజెక్టు వ్యయంలో 45% రుణంగా తీసుకుంటామని, 35% రాష్ట్రం భరిస్తుందని, కేంద్రం 15 శాతమిస్తే.. మిగిలిన 5% ప్రైవేటు భాగస్వామ్యం కింద తీసుకోవాలని ప్రణాళిక సిద్ధం చేశాం. గత ప్రభుత్వం తమ భూముల విలువలు పెంచుకోవడానికి హైటెక్ సిటీ నుంచి విమానాశ్రయానికి మెట్రో రైలుమార్గం నిర్మాణానికి టెండర్లు పిలిచింది. జూబ్లీహిల్స్, హైటెక్ సిటీ నుంచి ఎయిర్పోర్టుకు వెళ్లడానికి 8 వరసలతో ఔటర్ రింగ్ రోడ్డు ఉంది. అక్కడి నుంచి కార్లలో వెళ్తారు. పేదలు మెట్రోలో ప్రయాణిస్తారు. వారి కోసం తక్కువ దూరంలో పూర్తయ్యేలా నాగోలు నుంచి ఎల్బీనగర్, చాంద్రాయణగుట్ట వరకు.. అక్కడి నుంచి విమానాశ్రయం వరకు పాతబస్తీలో మెట్రో రైలుమార్గం **నిర్మాణానికి శంకుస్థాపన చేశాం.**

ఎన్నికల ప్రచారంలో చిన్నపిల్లలను వినియోగించారంటూ అమిత్షా, కిషన్రెడ్డిలపై పెట్టిన కేసును రాష్ట్ర ప్రభుత్వం ఉపసంహరించుకుందని అక్బరుద్దీన్ చేసిన ఆరోపణల్లో వాస్తవం లేదు. వారిపై ఫిర్యాదు చేసిందే కాంగ్రెస్ పార్టీ. ఎవరు ఔనన్నా కాదన్నా దేశ ప్రధానిగా రాష్ట్రాలన్నింటికీ మోదీ పెద్దన్న లాంటివారు. ప్రధాని, సీఎంల మధ్య సఖ్యత, సమన్వయం ఉండాలనే ఆలోచనతో రాష్ట్ర అభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి చేశాను. ఈ మాటలు ఆయన చెవిలో చెప్పలేదు. ఆదిలాబాద్ సభలో అందరి ముందే చెప్పా. రాష్ట్ర ప్రయోజనాల కోసమే మోదీని పెద్దన్న అని సంబోధించాను తప్ప రాజకీయ ప్రయోజనం కోసం కాదు.ఖర్గే, సోనియా గాంధీ, తెలంగాణలోని 64 మంది ఎమ్మెల్యేలు ఎన్నుకుంటే సీఎం అయ్యాను. గత ప్రభుత్వం పాతబస్తీని ఇస్తాంబుల్ చేస్తామని చెప్పినట్లుగా.. మేం మాటలు చెప్పం అని రేవంతడ్డి అన్నారు.

ఆ పార్టీ గురించి ఎంత తక్కువ మాట్లాడితే అంత మంచిది

● సగం సీట్లలో డిపాజిట్లు రాని పార్టీ వాళ్లది ● మేడిగడ్డ కుంగినప్పుడు అధికారంలో ఉన్నది వాళ్లే ● పాత డిజైన్‌తో కొత్తగా ఉస్మానియా ఆసుపత్రిని నిర్మిస్తాం ● మూసీ నదిని ప్రక్షాళన చేస్తాం : కోమటిరెడ్డి

హైదరాబాద్: భాగ్యలక్ష్మి అమ్మవారి ఆశీస్సులతో తెలంగాణ ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఆకాంక్షించారు. పాతబస్తీలో బోనాల ఉత్సవాల సందర్భంగా చార్మినార్ భాగ్యలక్ష్మి అమ్మవారికి ఆయన పట్టువస్త్రాలు సమర్పించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. కరోనా వంటి మహమ్మారులు రాకుండా ప్రజలందరినీ కాపాడాలని అమ్మవారిని కోరుకున్నట్లు తెలిపారు. గత సంవత్సరం వర్షాలు లేక రైతులంతా ఇబ్బంది పడ్డారని చెప్పారు. ఈసారి అమ్మవారి ఆశీస్సులతో సమృద్ధిగా వర్షాలు పడాలన్నారు. పాడి పంటలతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. అనంతరం భారాసపై ఆయన విమర్శలు గుప్పించారు. అఖిలపక్ష నిర్ణయానికి అనుగుణంగా పాత డిజైన్తో కొత్తగా ఉస్మానియా ఆసుపత్రిని నిర్మిస్తాం. మూసీ నదిని ప్రక్షాళన చేస్తాం. పాతబస్తీ స్థితిగతులను మార్చేందుకు మెట్రోను విస్తరిస్తున్నాం. హైదరాబాద్ అభివృద్ధికి భారీగా నిధులు కేటాయించాం. మేడిగడ్డ కుంగినప్పుడు అధికారంలో ఉన్నది భారాసే. కేటీఆర్ ఆరోపించినట్లు కుట్రలు చేస్తే డ్యామ్ లోపలికి ఎలా కుంగుతుంది? పోటీ చేసిన సగం సీట్లలో డిపాజిట్లు రాని ఆ పార్టీ గురించి ఎంత తక్కువ మాట్లాడితే అంత మంచిది అని కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి కామెంట్ చేశారు.

ఆంధ్ర ఇలాకాలో తెలంగాణ బోనాల పండుగ

● పార్టీలకతీతంగా పాల్గొన్న నేతలు ● వేలాది మందికి అన్నదానం
● తరలివచ్చిన భక్త సందోహం ● సాంస్కృతిక కార్యక్రమాలు, ధూంధాంలు
● ఆసక్తికరంగా వీక్షించిన భక్తులు

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: ఆషాడ మాసంలో భాగంగా బోనాల పండుగ ఆలయాలను ముస్తాబు చేశారు. ఇందులో భాగంగా అత్యధిక శాతం సీమాంధ్ర నివాసం ఉన్న ప్రాంతంలో తెలంగాణ బోనాలు జరగడం విశేషం. ఆలయలకు రంగులు వేసి, రంగురంగుల వీధి దీపాలతో ముస్తాబు చేశారు. ఆసియాలో అతిపెద్ద కాలనీగా పేరుందిన కూకట్ పల్లి హౌసింగ్ బోర్డ్ కాలనీలోని జేఎన్టీయు రోడ్డులో గల శ్రీశ్రీశ్రీ పోచమ్మ తల్లి దేవస్థానంలో ఆదివారం బోనాల పండుగను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాటు చేశారు. ఆషాడ మాసంలో భాగంగా నిర్వహించే బోనాల పండగ ఉత్సవాల కార్యక్రమాలు అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు శ్రీశ్రీశ్రీ పోచమ్మ ఆలయ కమిటీ సభ్యులు రాంబాబు నాయుడు తెలిపారు. ఆదివారం తెల్లవారుజామున రెండు గంటలకు మహా నైవేద్యం, ఐదున్నర గంటలకు అభిషేకం, అర్చన, 6 గంటలకు బోనాల సమర్పణ, భక్తుల మొక్కులు దర్శనం, 10 గంటలకు అమ్మవారి శక్తి వేషాలు, ఘటాలు ,ఆటలు మధ్యాహ్నం 12 గంటలకు భక్తులకున్న సమారాధన, మధ్యాహ్నం 3 గంటలకు ఉత్సవ విగ్ర వూజ ఊరేగింపు తదితర కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు, కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్, జనసేన రాష్ట్ర నాయకులు ముమ్మారెడ్డి ప్రేమ కుమార్, కొల్లా శంకర్, కాంగ్రెస్ నియోజకవర్గ మాజీ అధ్యక్షులు శిరీష సతీష్ రెడ్డి, నాయకులు డి. అరవింద్ రెడ్డి, కావు సంఘం నాయకులు హెచ్ ఎన్ మూర్తి, అరటికల్ రమేష్ బాబు, భవాని, టిడిపి నాయకురాలు ఉప్పల పద్మ చౌదరి తదితరులు పాల్గొని ప్రత్యేక వూజలు నిర్వహించారు. అన్నారు ఆలయ కమిటీ సభ్యులు ఎం సత్యనారాయణ బి.సత్యరాయణ వాసు నాయుడు వి రాంబాబు, బుట్టో సీతారాం రెడ్డి, రాంబాబు నాయుడు ఆధ్వర్యంలో బోనాల ఉత్సవాల కార్యక్రమాన్ని నిర్వహించారు.

బీసీల లెక్కలు తేల్చాల్సిందే!

రిటైర్డ్ ఐపీఎస్ పూర్ణచందర్ రావు

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: రాష్ట్రంలో కులగణన చేసి బీసీలు లెక్కలు తేల్చితేనే ఆర్థికంగా ,రాజకీయంగా, సామాజికంగా బీసీలకు న్యాయం జరుగుతుందని రిటైర్డ్ ఐపీఎస్ పూర్ణచంద్రరావు అన్నారు. ఆదివారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో బీసీ సమాజ్ బీసీ టైమ్స్ ఆధ్వర్యంలో జరిగిన బీసీ కులాల ఆత్మీయ సమ్మేళనంలో సభ అధ్యక్షులు ఓర్సు కృాఎష్ణయ్య ఆధ్వర్యంలో ముఖ్య అతిథిగా పూర్ణచంద్రరావు హాజరై ప్రసంగించారు.రాష్ట్రంలో బీసీల లెక్కలు తెలిస్తేనే పార్టీల లెక్కలు తేలుతాయని అప్పుడే ఎంత మంది రెడ్డి ఎంపీలు ఎమ్మెల్యేలు ఉంటారు తెలుస్తుందన్నారు.

బీసీలు ఆత్మగౌరవ పోరాటానికి సిద్ధం కావాలని అందరూ ఐక్యమత్యంతో ఒక జేఏసీగా ఏర్పడి ముందుకు వెళితేనే సామాజిక న్యాయం జరుగుతుందని అప్పుడే అధికారం దిశగా అడుగులు వేసేందుకు మార్గం సుగము అవుతుందని పూర్ణచంద్రరావు అన్నారు.రాష్ట్రంలో కులగణనకు డిమాండ్ చేయాలని , బీసీల హక్కులు సాధించుకునేందుకు ఐకమత్యంతో ముందుకు వెళ్లాలన్నారు. బీసీల విద్య ఉద్యోగ ఆర్థిక రాజకీయ అభివృాఎద్ధికి సిఫారసులు చేయాలంటే జనాభా లెక్కలు కావాల్సిందే పైగా ప్రభుత్వ అభివృాఎద్ధి పథకాలకు రిజర్వేషన్లకు పరిపాలన సౌలభ్యం కోసం కులాలవారీగా లెక్కలు ఎంతగానో ఉపయోగపడతాయి.

ఇప్పటికైనా రాష్ట్రాలు వెనుకబడిన తరగతులకు రాజ్యాంగబద్ధమైన కుల గణనతో పాటు జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు ప్రకటించేంతవరకు బీసీలు అందరూ పోరాటం చేయాలని పూర్ణచంద్ర అన్నారు.బీసీ సమాజ్ రాష్ట్ర అధ్యక్షుడు సంగెం సూర్యారావు మాట్లాడుతూ ప్రతినెల చివరి ఆదివారం జరిగే బీసీ కులాల ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహిస్తూనే ఉమ్మడి జిల్లా కేంద్రాల్లో కూడా సమ్మేళనాలు నిర్వహించి అక్కడ బీసీలలో చైతన్యం తెచ్చేందుకు కృాఎషి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో బీసీ సమాజ్ రాష్ట్ర కార్యదర్శి ఎం .శ్రీనివాస్ సాగర్, ఆమంచి రాజలింగం, వినోద, పాతకోటి ఉమా, జాంద్ర సంఘం మహేందర్ శివన్న ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమకారులకు ఇచ్చిన హామీని వెంటనే నెరవేర్చాలి

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: అసెంబ్లీ సమావేశంలో ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను తక్షణమే నెరవేర్చాలని అమరవీరుల స్థూపానికి వినతి పత్రం ఇచ్చి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క కు, ఖమ్మం మంత్రులు పొంగులేటి తుమ్మల కు తెలంగాణ ఉద్యమకారులు విన్నవించారు . ఈ సందర్భంగా ఉద్యమకారులు మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల సంధర్భంగా కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో పొందుపరచిన విధంగా ప్రకటించిన ఆరు గ్యారంటీలలో ఐదు గ్యారంటీల మిద స్పష్టమైన ప్రకటన చేశారు కానీ ఉద్యమకారులకు మీరు ఇచ్చిన హామీలు ముఖ్యంగా 250 చదరవు గజాలు మరియు ఇంటి నిర్మాణం కోరకు 10,00,000/- రూపాయలు హామీలు వచ్చే డిసెంబర్ 9 శ్రీమతి సోనియా గాంధి వుట్టిన రోజు నాటికి పూర్తిస్థాయి అమలలో తెస్తారని ఆశాభవం వ్యక్తం చేశారు . అదేవిదంగా ఉద్యమకారులకు ప్రభుత్వ నామినేటెడ్ పోస్టులలో తగిన ప్రాధాన్యం ఇవ్వాలని ఉద్యమకారులు కోరారు . తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో కీలక పాత్ర పోషించిన ఉద్యమకారుల కష్ట ఫలితమే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు . గత ప్రభుత్వం ఉద్యమకారులను పట్టించుకున్న దాఖలాలు లేవు . ప్రభుత్వ పెద్దలే పరోక్షంగా అనేక అవమానలకు గురిచేసింది . కానీ అసెంబ్లీ ఎన్నికలు సంధర్భంగా కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోచూసి మాకు మా జీవితాల మీద ఆశలు చిగురించాయి అని అన్నారు . కాంగ్రెస్ ప్రభుత్వం లో అయినా ఉద్యమకారులకు గుర్తింపు వస్తుందనే నమ్మకం కలిగిందన్నారు . ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ రాష్ట్ర స్టీరింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ కె.వి కృాఎష్ణారావు , ఉద్యమకారులు బొమ్మెర రాంమూర్తి , పగడాల నరేందర్ , లింగబోయిన సతీష్ , బచ్చల పద్మచారి , పెళ్లూరి విజయ్ కుమార్ , బోడా వీరన్న , భూక్యా రాంబాబు నాయక్ , భూక్యా శ్రీనివాస్ నాయక్ , ఎస్టి బురాన్ , ఎస్.కె అబ్బాస్ అలి , ఎండీ.ఆసీఫ్ అలి , అవుల నాగేశ్వస్వరావు , చెరుకు పల్లి నాగేశ్వరరావు , పొనుకోల కోటేశ్ యాదవ్ , ఎండీ.వసిం ఖాన్ , బాలిన భాస్కర్ రెడ్డి , వీరబాబు , మహిళా ఉద్యమ కారుణిల జిల్లా అధ్యక్షురాలు రెడ్డిబొయిన వరాలక్మి , అనంత లక్మీ ,నల్ల స్వరూప రాణి, యలమూరి ధన లక్మి , ఝూనా విక్టోరియా , పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

హ్యాండ్‌తో కారుకు బ్రేక్

● కోరుట్లలో బీఆర్ఎస్‌కు బీటలు ● ప్రతి పక్ష పాత్రలో ఇమడలేకపోతున్న క్యాడర్
● కోర



నిజాయతీకి నిలువెత్తు నిదర్శనం
పివిజి రాజు

శతజన్మదిన వత్సరం

మహారాజే అయినా సామాన్యుడిగా పయనించిన వైనం

ఆధునిక యుగంలో తెలుగువారి తూర్పు దిక్కు విజయనగరం సాంఘిక, సాంస్కృతిక, సాహిత్య పునరుజ్జీవనాలకు చిరునామా. 17వ శతాబ్దంలో పోర్ట్ విలియం నిర్మాణం వల్ల ఎలా కలకత్తా అనేక ఆధునిక నగర నిర్మాణానికి దారులు ఏర్పడ్డాయో, అలానే అదే శతాబ్దంలో గాజుల రేగ అనే గ్రామానికి శివారుగా వుండే విజయనగరానికి సైతం, పూసపాటి రాజులు అక్కడ పెద్దదీ, బలమైనదీ అయిన కోట కట్టాలని నిర్ణయించడంతో కొత్త భవిష్యత్తు ఏర్పడింది. 1712-13 ఏడాదిలో విజయనగరం కోటకు పునాది వేసారు. ఈ 2012 సంవత్సరం విజయనగరం కోటకు ముచ్చటగా మూడు వందలేళ్ల సందర్భం. విజయనగరం కోట నిర్మాణానికి ముందు పూసపాటి రాజులకు కుమిలి (కుంభిళాపురం)లో మట్టికోట ఉండేది. దీనిపై మహమ్మదీయుల దాడులు తరచూ జరుగుతూ వుండడంవలన రాజ్య సుస్థిరతా, భద్రతా కారణాల దృష్ట్యా సైతం, ఈ కోట నిర్మించాల్సిన అవసరం ఏర్పడింది. పూసపాటి రాజులలో అయిదో పాలకుడయిన ఆనంద గజపతి రాజు తన కుమారుడయిన విజయరామ గజపతి రాజు పేరిట అయిదు 'జయ' శబ్దాలు సమకూరే శుభముహూర్తాన 1712-13లో కోటకు పునాది వేసారు. ఆ అయిదు జయ శబ్దాలూ ఏమిటంటే విజయనామ సంవత్సరం, విజయదశమి, జయవారం, విజయరామరాజు. అందుకే అది విజయనగరం కోటగా పిలువబడింది. తండ్రి ఆనందగజపతి మొదలుపెట్టినా, ఈ కోట నిర్మాణం కుమారుడు పెద విజయరామరాజు కాలంలోనే పూర్తయ్యింది. మరి పివిజిరాజుగా పిలుచుకునే విజయరామరాజుగురించి ఓ సారి పరికిస్తే....

ఆగర్భశ్రీమంతుడిగా పుట్టి... బాల్యం నుంచే రాజలాంఛనాల్లో ఎదిగినా...మహారాజ దర్పాన్ని... అధికార దండాన్ని వదులుకొని జనం కోసం పరితపిస్తూ.... యవ్వనంలో అపార సంపద, సౌకర్యాలు... ఏది కావాలంటే అది దొరికేంత స్వేచ్ఛననుభవించినా... వేల ఎకరాలను సామాన్యుల చదువులు, ప్రజల బాగోగుల కోసం రాసేసిన విజయనగరం సంస్థాన ప్రజల దృష్టిలో ప్రత్యక్ష దైవంలా మారి పల్లెటూరు నుంచి ప్రధాని దాకా పలుకుబడి సంపాదించుకుని ప్రజల నోళ్లలో నేటికీ ఏనాటికీ ముద్దుగా వినిపించే... పీవీజీ రాజు శతజయంతి

విజయనగర మహారాజు అలక్ నారాయణ గజపతి రాజు, మహారాణి విద్యావతి దంపతుల పెద్ద కుమారుడు పూసపాటి విజయరామ గజపతి రాజు! ముద్దుగా పీవీజీ రాజు! విశాఖపట్నం, చెన్నైల్లో చదువుతూ చిన్నప్పటి నుంచే డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ (తర్వాత భారత రాష్ట్రపతి అయ్యారు)లాంటి తత్వవేత్తల శిక్షణలో రాటు దేలారు. తండ్రి అనూహ్య మరణం తో... 21 ఏళ్లకే తొమ్మిదో తరం రాజుగా పీవీజీ బాధ్యతలుస్వీకరించాల్సివచ్చింది. పూసపాటి వంశంలో పట్టాభిషిక్తుడైన చిట్టచివరి మహారాజు ఈయనే! 1945 ఆగస్టు 24న అంగరంగ వైభవంగా జరిగిన ఆ ఉత్సవంలో పండిట్ బిస్మిల్లాఖాన్ షెహనాయి వాయించారు. పట్టాభిషేకం తర్వాత... ఉన్నత చదువుల కోసమని అమెరికా వెళ్లారు పీవీజీ. కొలంబియా విశ్వవిద్యాలయం లో విశ్వవిఖ్యాత శాస్త్రవేత్త అల్బర్ట్ ఐన్‌స్టీన్‌తో పరిచయం ఏర్పడింది. పీవీజీకి భౌతిక శాస్త్రంపట్ల ఆసక్తి పెరిగింది. అదే తర్వాతి కాలంలో.. తన ఆధ్యాత్మిక గురువు స్వామి జ్ఞానానందతో అనుబంధాన్ని పెంచి... ఆంధ్ర విశ్వవిద్యాలయంలో న్యూక్లియర్ ఫిజిక్స్ విభాగానికి అంకురార్పణ చేసింది. అయోధ్య తాలూకా ఖాట్మండు రాజ్యపాలకులయిన ఠాకూర్ సులాజ్‌బ గారి కుమార్తె లలిత కుమారీదేవిని, విజయరామ గజపతి వివాహమాడిన సందర్భంలో సంప్రదింపులు జరిపిన వారుగా గురజాడ వారిని ఇరుపక్షాలూ ఎంతో గౌరవించి ఆదరించాయి. మహారాజ కుమారికా లలిత కుమారీదేవి విజయనగరం కోటలో వున్న కాలంలోనే, అమె చొరవవల్ల గురజాడవారి ఇంటి స్థలం, ఇల్లువారికి కొంత మూల్యం స్వీకరించి సంస్థానం దఖలుపర్చింది. ఈ కృతజ్ఞతతోనే గురజాడ తన లైబ్రరీలోని పుస్తకాలపై 'గురజాడ అప్పారావు, లలిత్ బిల్డింగ్' అని రాసుకునేవారు. విజయరామ గజపతి, తమ తండ్రిగారయిన ఆనందగజపతి మార్గాన్నే నడిచి, ఎనమండ్ర నారాయణమూర్తిగారిచే 1918లో కావ్యరచన పోటీలు నిర్వహించగా తదుపరి కాలంలో కవికోకిలగా ప్రసిద్ధుడయిన దువ్వూరి రామిరెడ్డి గారి కృషీవలుడు కావ్యం మొదటి బహుమతిని అందుకున్నది. వీరి పాలనా కాలంలోనే కోరుకొండ పాలస్ నిర్మాణం జరిగింది. అదే ప్రస్తుతం కోరుకొండ సైనిక స్కూల్ భవంతి. వీరి కుమారులు అలక్ నారాయణ గజపతికి ఆదిభట్ల నారాయణదాసుగారు షేక్స్‌పియర్, కాళిదాసు మహా కవుల కవిత్వంలోని నవరస ఘట్టాలను నవరస తరంగిణిగా అనువదించి అంకితమిచ్చారు. ఇంకా భోగరాజు నారాయణమూర్తి, ఆకుండి వెంకట శాస్త్రీ, ఆచార్య మామిడిపూడి వెంకటరంగయ్య తెనిగించిన గ్రంథాలు ఈయనకు అంకితం ఇచ్చారు. ఆధునిక కాలపు మహారాజు, సామాన్యులలో మాన్యుడు, సోషలిస్టు అయిన అయిదవ విజయరామగజపతి (పి.వి.జి.రాజు) విజయనగరం విద్యారంగాన, తన తండ్రిగారి పేరిట 'మహారాజా' అలక్ నారాయణ్ సొసైటీ ఆఫ్ ఆర్ట్స్ ఎండ్ సైన్సెస్' 1958లో ప్రారంభించారు. ఇదే మాన్సాస్ సొసైటీగా ప్రస్తుతం పలు కార్యక్రమాలకు, విద్యా వ్యాసంగాలకు ఊతగా నిలబడుతోంది. బీహార్ ప్రాంత రైతుల తరపున 'పన్నులు చెల్లింపు నిరాకరణ' ఉద్యమంలో పాల్గొన్నందుకు యువకుడయిన విజయరామ గజపతి, సోషలిస్టు ఉద్యమకారులు రామ్‌మనోహర్ లోహియాతోపాటు, బీహార్‌లోని పుర్నియా చెరసాలలో నలభై అయిదురోజుల జైలుశిక్ష అనుభవించారు. ఒక్కొక్క రంగంలో తమ తమ కాలంలో తిరుగులేని పండితులు, కవులు, కళాకారులు ఎందరో. వీరిని కన్న నేల విజయనగర సరస్వతి ధన్య. వీరిది పోషించిన రాజులు తల్చుకోదగ్గవారు. ఈ పునరుజ్జీవన ప్రాభవాలను మానవ జీవితానికి సంప్రాప్తింపచేసిన మూడు వందలేళ్ళ కోట, తెలుగువారి తెలుగు తనాల నిధి. మన చారిత్రక సంపద. కవిత్వంలో కొంత అతిశయోక్తి లేకపోతే అది ఒక ఉత్సవ హేతువు కాలేదు. కత్తిపట్టినా, కవిత్వం చెప్పినా అడిదంవారికే చెల్లిందనేది ఉత్తమ సర్కారులో జగమెరిగిన సత్యం. పెద్దాపురం జమీందారు సభలో అడిదం సూరకవి చెప్పిన చాటువు ఇది. "రాజు కళంక మూర్తి రతిరాజు శరీర విహీనుడంబికారాజు దిగంబరుండ, మృగరాజు గుహాంత సీమవర్తి విభ్రాజిత పూసపాడ్వి జమరామ నృపాలుడు రాజుగాక రురీరాజుల్ రాజులే పెను తరాజులు గాక ధరాతలంబునన్" పదిహేడో శతాబ్ది పూర్వార్థంలో చెప్పిన ఈ చాటువు, పెద విజయరామరాజు కాలానికి చెందింది. ఇందులో 'తరాజు'

అనే అన్యదేశీయ పదాన్ని సూరకవి ఉపయోగించాడు. తరాజు అనే ఉర్దూ మాటకు 'తూకం వేసే త్రాసు' అని అర్థం. ఇలా మానవ జీవితానికిగల ఎన్నో వైవిధ్యవంతమయిన కోణాలను తనలో ఇముడ్చుకున్న కాలపు కలకండ, రాతి పూలదండ మూడు వందలేళ్ళ విజయనగరం కోట.

స్వాతంత్ర్యానంతర పరిస్థితుల్లో పీవీజీ రాజకీయాల్లోకి అడుగుపెట్టారు! జయప్రకాశ్ నారాయణ్ (జేపీ), రామ్‌మనోహర్ లోహియా, అచ్యుత్ పట్వర్ధన్, జేబీ కృపలానీ, అశోక్ మెహతాలాంటి సోషలిస్టు నేతల ప్రభావం చెన్నైలో చదువుకునే రోజుల నుంచి పీవీజీపై పడింది. అందుకే... ఆయన సోషలిస్టులతో కలిశారు. అశోక్ మెహతా పేరును తన కుమారుడి (అశోక్) పేరులో చేర్చారు. సోషలిస్టుపార్టీ తరపున 1952లో ఉమ్మడి మద్రాసు రాష్ట్ర అసెంబ్లీకి ఎంపికైన పీవీజీ తర్వాత... పార్టీలో సమన్వయం లోపించటంతో... 1957నాటికి స్వతంత్ర అభ్యర్థిగా నిలబడి లోక్‌సభలో అడుగుపెట్టారు. ఆపై అప్పటి ప్రధాని నెహ్రూ ఒత్తిడి మేరకు... ఆంధ్రప్రదేశ్ ప్రయోజనాల దృష్ట్యా 1959లో కాంగ్రెస్‌లో చేరారు. ఎంపీ సీటుకు రాజీనామా చేసి... ఉప ఎన్నిక ద్వారా ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీకి ఎన్నికయ్యారు. సంజీవయ్య ప్రభుత్వంలో ఆరోగ్య శాఖ మంత్రిగా, నీలం సంజీవరెడ్డి సర్కారులో విద్యాశాఖ మంత్రిగా వెలుగు వెలిగారు. 1971 నుంచి 1984 దాకా పార్లమెంటు సభ్యుడిగా కొనసాగారు. విద్యతో పాటు ఆయనకు అత్యంత ఇష్టమైన అంశాలు వ్యవసాయం. దేశంలో బ్రహ్మపుత్ర నుంచి కావేరీ వరకు నదుల అనుసంధానం జరగాలని వాదించారు. గోదావరి, కృష్ణాజలాల అనుసంధానంతో శ్రీరామపాద సాగర్ (ప్రస్తుత పోలవరం ప్రాజెక్టు)ను కోరుకున్నారు.

అందరికీ విద్య కోసం... విద్యాశాఖమంత్రిగా భారీస్థాయిలో ఉపాధ్యాయ నియామకాలు చేపట్టి... విద్యను అందరికీ అందుబాటులోకి తెచ్చారు పీవీజీ. ఉపాధ్యాయులందరికీ పిల్లలకు బోధనపై బేసిక్ ట్రైనింగ్ స్కూళ్ల ద్వారా ప్రత్యేక శిక్షణ ఇప్పించారు. సెకండరీ, హయ్యర్ సెకండరీ విద్య కూడా అందరికీ అందుబాటులోకి వచ్చేలా... ప్రైవేటు విద్యాసంస్థలకు ప్రభుత్వ గ్రాంట్ ఇన్ ఎయిడ్ పథకాన్ని ప్రారంభించింది పీవీజీయే! అంతకుముందు వైద్యశాఖ మంత్రిగా... వైద్యకళాశాలల్లో సీట్ల సంఖ్యను పెంచారు. మహిళలను వైద్య విద్యవైపు ప్రోత్సహించారు. ఆయుర్వేద, యునానీలాంటి సంప్రదాయ వైద్యపద్ధతుల గురించీ ఆధునిక వైద్యవిద్యలో నేర్పాలని ఆకాంక్షించేవారు.

అప్పన్న సేవలో సింహాచలం గుడి అంటే పీవీజీకి ఎంతో ప్రీతి! దేవస్థాన ట్రస్టుపై ఆయనకు తిరుగులేని అధికారం ఉన్నా... ఈ ఆస్తిపాస్తులన్నీ దేవుడివని... వాటికి తాను కేవలం ధర్మకర్తను మాత్రమేనని అనుక్షణం భావించేవారు. దేవాలయ సొమ్ముతో కాకుండా... తన సొంత డబ్బు ఖర్చుచేసి... కొండపైకి రోడ్డు వేయించారు. అంతేకాదు... సింహాచలం దేవాలయంలోకి దళితులకు దర్శనం కల్పించాలని ఆయనే నిర్ణయించారు. కొంతమంది సంప్రదాయవాదులు అడ్డుచెప్పినా ఆయన వారిని ఖాతరు చేయలేదు. వ్యక్తిగతంగా కూడా అంటరానితనాన్ని ఆయన దూరంగా పెట్టారు. అప్పటి దళిత ఎమ్మెల్యే గంట్లాన సూర్యనారాయణను తనతో పాటు కూర్చోబెట్టుకొని భోజనం చేశారు. అప్పట్లో అది సంచలనం!

చివరకు తన శేషజీవితాన్ని కూడా అప్పన్న వద్దే అంకితం చేశారు పీవీజీ. 60 ఏళ్ల తర్వాత ఆస్తులు, అంతస్తులు, భవంతులు... అన్నీ వదిలి వానప్రస్థాశ్రమాన్ని స్వీకరించారు. సింహాచలం గోశాలలో దైవచింతనలో గడిపారు. 1995 నవంబరు 14న కన్నుమూశారు.

వ్యక్తిగత వివరాలు

జననం: విజయనగరం కోటలో 01.05.1924 న
మరణం: 1995 నవంబరు 14
పట్టాభిషేకం: 1945
భార్యలు: కుసుమ గజపతిరాజు, మాధురి గజపతిరాజు
పిల్లలు : 05 (మొదటి భార్యకు ముగ్గురు పిల్లలు– ఆనంద గజపతిరాజు, అశోక్ గజపతిరాజు, సునీతా గజపతిరాజు, రెండో భార్యకు ఇద్దరు)
పాఠశాల విద్య: సెయింట్ ఎల్లాయిసెస్, విశాఖపట్నం
ఉన్నత విద్య : మద్రాసు ప్రెసిడెన్సీ కళాశాలలో బీఏ ఎకనామిక్స్, బెంగళూరులో లాజిక్, హిస్టరీ చదివారు. కొలంబియా విశ్వవిద్యాలయంలో చదివారు.
ఇష్టమైన క్రీడలు: క్రికెట్, గోల్ఫ్, టేబుల్ టెన్నిస్
ఆధ్యాత్మిక గురువు: స్వామి జ్ఞానానంద

విద్యల కోసం, జాతిపరం

రాళ్ళలో వికసించిన పూలు పరిమళాలు వెదజల్లితే, అది విజయనగరం సాక్షిగా తెలుగు నేల నలుచెరగులకూ వ్యాపించాయి. లలితకళామతల్లికి నాగరమై, వారి కథాపితామహుల కలనూపురమై గురజాడ విశ్వమానవతల గోపురమై, ఫిదేలు నాయుడి రాగాలలో పరశిస్తున్న విజయనగరం నక్షత్రాలు తాపడం చేసిన నేల అందులో భాగమే ఈ విజయనగరం కోట త్రిశతాబ్ది ఉత్సవ హేల. 1949వ సంవత్సరంలో జమీందారీ చట్టం రద్దు కావడంతో విజయనగర సంస్థానం ఆంధ్ర రాష్ట్రంలో కలిసిపోయింది. పి.వి.జి.రాజు స్వచ్ఛందంగా తన యావదాస్తినీ, రెండు వందల ముప్ఫయ్యేళ్ళ విజయనగర రాజ్యలక్ష్మికి స్థానమైన కోటనీ విద్యల కోసం, జాతిపరం చేశారు. విద్యాసంస్థల కోసం రాజకోట(విజయనగరం కోట)ను, ఉత్తర కోస్తా చుట్టుపక్కల ప్రాంతాల్లో విద్యాభివృద్ధికి తన సొంత ఆస్తిని విరాళంగా ఇచ్చారు. విజయనగరం సంస్థానానికి ఒడిశా నుంచి మచిలీపట్నం వరకు ఉన్న ఆస్తులను పైసా పరిహారం ఆశించకుండా ప్రభుత్వానికి దానం చేశారు. ఉన్నత విద్యను అందరికీ, ముఖ్యంగా మహిళలకు అందుబాటులోకి తేవాలని.. మంచి ఉపాధ్యాయులను



సామాన్యుడి కష్టం తెలుసుకునేందుకు



పదిమందికి పెట్టగల స్తోమత ఉన్నప్పటికీ సామాన్యుడిలానే అమెరికాలో గడిపారు పీవీజీ. సమాజాన్ని అర్థం చేసుకోవటం కోసం... రెస్టారెంటులో, కాలేజీ క్యాంటీన్‌లో వెయిటర్‌గా పనిచేసేవారు. అక్కడే పరిశోధన కోసం బొంబాయి నుంచి వచ్చిన కుసుమ్‌మద్గావ్‌కర్‌తో పరిచయమై ప్రేమగా మారి పెళ్లికి దారితీసింది. 1949లో అక్కడే ఇద్దరూ పెళ్లి చేసుకొని భారత్‌కు తిరిగి వచ్చారు. పాళీ భాషలో నిపుణురాలైన కుసుమ్ అనేక పరిశోధన పత్రాలు వెలువరించేవారు. 1955లో గజపతినగరం నుంచి అసెంబ్లీకి కూడా ఆమె ఎన్నికయ్యారు. వీరి సంతానమే ఆనందగజపతిరాజు, అశోక గజపతిరాజు, సునీత ప్రసాద్!

ఒకే ఓవర్లో రెండు చేతులతో బౌలింగ్.. ఐసీసీ రూల్స్ ఏం చెబుతున్నాయి?

శ్రీలంకతో జరిగిన తొలి టీ20 మ్యాచ్లో భారత్ అద్భుత విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన టీమ్ఇండియా 213 పరుగులు చేసింది. లక్ష్య ఛేదనలో శ్రీలంక 170 పరుగులకే పరిమితమైంది. అయితే, శ్రీలంక బౌలర్ కమిందు మెండిస్ బౌలింగ్ నెట్టింట వైరల్గా మారిపోయింది. ఇంతకీ అతడు ఏం చేశాడు? అలా చేయడంపై ఐసీసీ నిబంధనలు ఏం చెబుతున్నాయి?

ఆఖర్లో అదరహో : భారత ఇన్నింగ్స్ సమయంలో 10వ ఓవర్ను శ్రీలంక బౌలర్ కమిందు మెండిస్ బంతి అందుకొన్నాడు. అతడు ఎడమ చేతివాటం బ్యాటర్, కుడిచేతివాటం ఆఫ్బ్రేక్ బౌలర్. క్రీజ్లో సూర్యకుమార్ యాదవ్, రిషభ్ పంత్ ఉన్నారు. తొలి బంతిని సూర్య ఎదుర్కొన్నాడు. కానీ, లెఫ్ట్ఆర్మ్ బౌలింగ్ చేయడం గమనార్హం. సూర్య ఫోర్ బాదాడు. ఆ తర్వాత బంతికి సింగిల్ తీసి పంత్కు స్ట్రైకింగ్ ఇచ్చాడు. అప్పుడు రిషభ్ పంత్ బంతిని ఎదుర్కొనేందుకు సిద్ధ మయ్యాడు. అనూహ్యంగా మెండిస్ మళ్లీ తన రైట్ఆర్మ్ శైలిలోనే బౌలింగ్ చేశా డు. దీంతో ఒకే ఓవర్లో రెండు చేతులతోనే బౌలింగ్ చేసినట్టైంది. ఇదే సోషల్ మీడియాలో తీవ్ర చర్చకు దారితీసింది. అసలు ఇలా చేయొచ్చా?

ఐసీసీ రూల్స్ ఇలా.. : ఏ బౌలరైనా సరే.. బంతిని తీసుకొని బౌలింగ్ వేసేందుకు వచ్చినప్పుడు అంపైర్కు తన శైలి ఏంటనేది తెలియజేయాలి. ఐసీసీ ఆర్టికల్ 21.1.1 రూల్ ప్రకారం.. సదరు బౌలర్ కుడిచేతితో బంతినేస్తాడా? ఎడమ చేతితో బౌలింగ్ చేస్తాడా? అనేది అంపైర్కు ముందే తప్పనిసరిగా చెప్పాల్సిందే. ఏ చేతితోనైనా బంతిని వేసే అవకాశం ఉంటుంది. కానీ, దానిని అంపైర్కు చెప్పాలి. అలాగే స్టంప్కు ఎటువైపు నుంచి వేస్తున్నాడనేది కూడా అంపైర్ దృష్టికి తీసుకెళ్లాలి. ఆ విషయాన్ని బ్యాటర్కు అంపైర్ తెలియజేస్తాడు.

శెభాష్ మను.. దేశం గర్వపడుతోంది

శాతోహు (ఫ్రాన్స్): పారిస్ ఒలింపిక్స్లో భారత్ తొలి పతకం సాధించడంపై ఆనందోత్సాహాలు వెల్లువెత్తుతున్నాయి. 10మీ ఎయిర్ పిస్టల్లో కాంస్య పతకం సాధించిన యువ షూటర్ మను బాకర్ను పలువురు ప్రముఖులు ప్రశంసల్లో ముంచెత్తుతున్నారు. ఈ విభాగంలో 12 ఏళ్ల తర్వాత భారత్కు పతకం రావడం విశేషం.

దేశం గర్విస్తోంది.. రాష్ట్రపతి

ఒలింపిక్స్లో తన ప్రతిభతో కాంస్య పతకం సాధించి దేశం కీర్తిని చాటిన మను బాకర్కు రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఆమెను చూసి దేశం గర్వపడుతోందన్నారు. మను సాధించిన ఈ విజయం ఎంతోమంది క్రీడాకారులు, మరీ ముఖ్యంగా మహిళలకు స్ఫూర్తిదాయకమని కొనియాడారు. భవిష్యత్తులో ఆమె మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షిస్తు ఎక్స్లో పోస్ట్ పెట్టారు.

వెల్డన్.. అవురూప విజయం: ప్రధాని మోదీ

భారత్కు తొలి పతకం అందించిన మను బాకర్ను ప్రధాని నరేంద్ర మోదీ అభినందించారు. షూటింగ్లో భారత్ తరఫున కాంస్య పతకం సాధించడంతో పాటు ఈ ఘనత అందుకున్న తొలి మహిళగా రికార్డు సృష్టించడం మరో ప్రత్యేకత అన్నారు. ఇదో అవురూపమైన విజయమన్నారు.

ఈ విజయం ఎందరికో స్ఫూర్తి: ఖర్గే

మను బకర్ను కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అభినందించారు. మీ అసాధారణమైన నైపుణ్యం, పట్టుదలకు ఈ విజయమే నిదర్శనం. మేమంతా గుర్వపడుతున్నాం. ఈ మహత్తర క్షణం అసంఖ్యాకమైన యువ క్రీడాకారులకు ఎంతో స్ఫూర్తిదాయకం అని పోస్ట్ చేశారు.

అమ్మాయిలూ.. అద్భుతమైన ఆరంభాన్నిచ్చారు: రాహుల్

పారిస్ ఒలింపిక్స్లో భారత్ తొలి పతకం సాధించినందుకు గర్వంగా ఉందని కాంగ్రెస్ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ హర్షం వ్యక్తం చేశారు. ఒలింపిక్స్లో కాంస్య పతకం సాధించడంతో పాటు, ఈ విభాగంలో తొలి భారత మహిళా షూటర్గా చరిత్ర సృష్టించిన మను బాకర్ను అభినందించారు. మన అమ్మాయిలు అద్భుతమైన ఆరంభాన్ని అందించారు.. ఇంకా చాలా పతకాలు రావాలి అని ఆకాంక్షించారు.

ఒలింపిక్స్లో భారత్కు తొలి పతకం.. షూటింగ్లో కాంస్యం సాధించిన మను బాకర్

పారిస్ ఒలింపిక్స్లో భారత్కు తొలి పతకం దక్కింది. యువ షూటర్ మను బాకర్ 10మీ ఎయిర్పిస్టల్లో కాంస్య పతకం సాధించింది. ఒలింపిక్స్లో షూటింగ్లో పతకం సాధించిన తొలి భారత మహిళా షూటర్గా సృష్టించింది. ఫైనల్లో మను బాకర్ 221.7 పాయింట్లతో మూడో స్థానంలో నిలిచింది. దక్షిణ కొరియా షూటర్లు ఓహ్ యే జిన్ (243.2 పాయింట్లు) స్వర్ణం, కిమ్ యేజే (241.3 పాయింట్లు) రజతం గెలిచారు. మరోవైపు, పురుషుల 10మీ ఎయిర్ పిస్టల్ క్వాలిఫికేషన్ రౌండ్లో అర్జున్ బబుతా అదరగొట్టాడు. అతడు 630.1 స్కోరుతో ఏడో స్థానంలో నిలిచి ఫైనల్కు అర్హత సాధించాడు. ఇదే విభాగంలో మరో భారత షూటర్ సందీప్ సింగ్ (629.3 స్కోరు) 12వ స్థానంతో సరిపెట్టుకున్నాడు. పురుషుల 10మీ ఎయిర్ పిస్టల్ ఫైనల్ సోమవారం మధ్యాహ్నం 3.30 గంటలకు ప్రారంభంకానుంది.

ప్రిక్వార్టర్స్లో నిఖత్ జరీన్

తొలిసారి ఒలింపిక్స్ బరిలోకి దిగిన భారత స్టార్ బాక్సర్ నిఖత్ జరీన్ శుభారంభం చేసింది.

రెండుసార్లు ప్రపంచ ఛాంపియన్ అయిన నిఖత్ మహిళల 50 కేజీల విభాగంలో ప్రిక్వార్టర్స్లోనల్కు దూసుకెళ్లింది.

ఆరంభ పోరులో ఆమె 5-0తో మ్యాక్సీ కరీనా (జర్మనీ)ని ఓడించింది. పారిస్ ఒలింపిక్స్లో నిఖత్ పతకం గెలుస్తుందనే అంచనాలున్నాయి.

ఒలంపిక్స్లో పీవీ సింధు శుభారంభం

అలవోక విజయం

పారిస్ ఒలింపిక్స్లో భారత స్టార్ షట్లర్ పీవీ సింధు విజయంతో ప్రారంభించింది. తొలి మ్యాచ్లో మాల్దీవులకు చెందిన క్రీడాకారిణి అబ్దుల్ రజాక్పై అలవోకగా విజయం సాధించింది. సింధుకు రజాక్ ఏమాత్రం పోటీ ఇవ్వలేకపోయింది. వరుస గేమ్లో సింధు గెలిచింది. కేవలం 29 నిమిషాల్లోనే ముగిసిన ఈ మ్యాచ్ను సింధు 21-9, 21-6 తేడాతో విజయం సాధించింది. గ్రూప్ స్టేజ్లో బుధవారం ఎస్తోనియా క్రీడాకారిణి క్రిస్టినా కూబాతో పీవీ సింధు తలపడనుంది.

రోయింగ్.. క్వార్టర్స్లో బాల్ రాజ్

రోయింగ్లోని రిపెఛేజ్ విభాగంలో భారత అథ్లెట్ బాల్రాజ్ పన్వార్ సత్తా చాటాడు. రెండో రౌండ్లో అద్భుత ప్రదర్శనతో క్వార్టర్ఫైనల్కు చేరాడు. మొనాకో అథ్లెట్ క్వింటిన్ ఆంటోగ్నెల్లి తొలి స్థానం సాధించగా.. రెండో స్థానంతో బాల్రాజ్ క్వార్టర్స్లో దూసుకుపోయాడు.

ఫైనల్కు దూసుకెళ్లిన రమిత

మహిళల 10 మీటర్ల రైఫిల్ షూటింగ్ విభాగంలో భారత క్రీడాకారిణి రమిత ఫైనల్కు చేరుకుంది. మొత్తం 631.5 పాయింట్లు సాధించి 5వ స్థానంతో ఫైనల్కు దూసుకెళ్లింది.

ఇదంతా గంభీర్ - సూర్య ప్లానింగ్

కొత్తగా వచ్చిన ఓ కుర్రాడిపై నమ్మకం ఉంచిన భారత జట్టు ప్రధాన కోచ్, కొత్త కెప్టెన్ అద్భుత ఫలితం రాబట్టారు. శ్రీలంకపై విజయంలో అదే కీలక పాత్ర పోషించడం విశేషం.3 వికెట్లు.. 5 పరుగులు.. ఇవేవో రెగ్యులర్ బౌలర్ గణాంకాలు అనుకునేరు. కేవలం 8 బంతులు మాత్రమే వేసిన భారత యువ క్రికెటర్ రియాన్ పరాగ్ నమోదు చేసిన ఫీట్. శ్రీలంక ఇన్నింగ్స్లో 17వ ఓవర్లో బంతిని తీసుకున్న అతడు కమిందు మెండిస్ను ఔట్ చేశాడు. మళ్లీ 20వ ఓవర్లో తీక్షణ, మదుషంకను పెవిలియన్కు చేర్చి భారత్కు విజయాన్ని అందించాడు. రెగ్యులర్ స్పిన్నర్లు అక్షర్, బిష్ణోయ్ కాస్త ఇబ్బంది పడిన పిచ్పై చివరి ఓవర్లలో వికెట్లు తీయడం అద్భుతమని అభిమానులు కొనియాడారు. అయితే, తన బౌలింగ్ వెనుక కోచ్ గంభీర్, కెప్టెన్ సూర్య కీలక నిర్ణయమే కారణమని రియాన్ వెల్లడించాడు.

బౌలింగ్ చేయడాన్ని ఎప్పుడూ ఆస్వాదిస్తా. నెట్స్లోనూ చాలా సమయం ప్రాక్టీస్ చేస్తూనే ఉంటా. ఎక్కడ బంతులేయాలి? ఎలా బౌలింగ్ చేయాలి? అనే దానిపై శిక్షణ సమయంలో చాలా చర్చించుకుంటాం. నన్ను సన్నద్ధం చేయడంలో గౌతమ్ గంభీర్దే కీలక పాత్ర. బంతి స్పిన్కు అనుకూలంగా ఉంటే 16 లేదా 17వ ఓవర్లో బౌలింగ్ వేయాలనేది ప్లాన్. అదేవిధంగా బౌలింగ్ చేశా. నా సహచరులు కూడా పరిస్థితిని తేలిగ్గా చేశారు. స్టంప్స్ లక్ష్యంగా చేసుకుని బంతులేశా. పిచ్ స్పిన్కు అనుకూలంగా మారింది అని పరాగ్ తెలిపాడు.

మాకు ఎక్స్ ఫ్యాక్టర్ అతడే: సూర్య

ఐపీఎల్ సమయంలోనూ నేను రియాన్ బౌలింగ్ చూశా. నెట్స్లోనూ గమనించా. అంతకుముందు ప్రెస్ కాన్ఫరెన్స్లోనూ రియాన్ మాకు కీలక ఆటగాడని చెప్పా. ఇప్పుడు అది నిరూపితమైంది.

నేనెప్పుడూ కెప్టెన్నని అనుకోను. ఒక నాయకుడిగా ఉండాలని కోరుకుంటా. నాకు కెప్టెన్సీ వచ్చాక చాలా మంది మద్దతు తెలిపారు. శ్రీలంకకు మనకు కేవలం రెండున్నర గంటలు మాత్రమే ప్రయాణం. అందుకే, స్వదేశంలో ఆడిన భావనే కలిగింది. ఇక్కడ క్రికెట్కు దక్కుతున్న మద్దతు అద్భుతం అని భారత కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ వ్యాఖ్యానించాడు.

ఒలింపిక్స్లో ఈ సారి అంతకు మించి.. భారత్పై నీతా అంబానీ విశ్వాసం

: పారిస్ ఒలింపిక్స్ క్రీడలు ఎంతో ఆసక్తికరంగా సాగుతున్నాయి. ఈ సందర్భంగా రిలయన్స్ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు, ఇంటర్నేషనల్ ఒలింపిక్స్ కమిటీ() మెంబర్ నీతా అంబానీ ( ) మన ఆటగాళ్ల ప్రతిభపై విశ్వాసం వ్యక్తం చేశారు. ఒలింపిక్స్లో ఈ సారి భారత్ డబుల్ డిజిట్లో పతకాలను సాధించేందుకు సిద్ధంగా ఉందని అన్నారు.

టోక్యో ఒలింపిక్స్లో భారత్ ఏడు పతకాలు సాధించింది. ఈ సారి మన క్రీడాకారులు అంతకు మించి గొప్ప ప్రదర్శన ఇవ్వగలరు. భారత్ పతకాల పంట పండించడం ఖాయం. మన దేశం నుంచి ఒలింపిక్స్కు ఎంపికైన అథ్లెట్లలో 47 శాతం మహిళలే ఉండడం అభినందించదగిన విషయం. మహిళా శక్తి, యువకులకు మా ప్రోత్సాహం ఎల్లప్పుడూ ఉంటుంది. ఈ క్రీడల్లో భారత్ డబుల్ డిజిట్లో పతకాలను సాధించేందుకు సిద్ధంగా ఉంది. కచ్చితంగా వారు సాధించి చూపిస్తారని ఆశిస్తున్నా. గో ఇండియా గో.. భారత్ను గర్వించేలా చేయండి అని నీతా అంబానీ పేర్కొన్నారు.

అప్పుడే ఆ ఆలోచన.. : ఒలింపిక్స్లో భారత్ తరఫున పాల్గొనే క్రీడాకారుల కోసం లా విల్లెట్లో ఏర్పాటు చేసిన ఇండియా హౌస్ను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రముఖ వార్తా ఏజెన్సీ పీటీఐకి ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడారు. అథ్లెట్ల కోసం పారిస్లో హౌస్ ఏర్పాటు చేయాలనే ఆలోచన మీకు ఎలా వచ్చిందన్న ప్రశ్నకు.. బ్రెజిల్, కొరియా వింటర్ ఒలింపిక్స్, టోక్యో ఒలింపిక్స్కు నేను వెళ్లినప్పుడు.. అక్కడ భారత ఆటగాళ్ల కోసం ఎలాంటి హౌస్ లేదు.అప్పుడే ఈ ఆలోచన వచ్చింది. తొలిసారిగా పారిస్లో భారత్కు సొంత ఇల్లు ఉంది. మేము మా అథ్లెట్లను సత్కరించడానికి, వారి విజయాలను సెలబ్రేట్ చేయడానికి ఇది ఎంతో ఉపయోగపడుతుంది అని నీతా సమాధానం ఇచ్చారు.

భారత్ కూడా ఒలింపిక్స్కు ఆతిథ్యం ఇచ్చే సమయం ఎంతో దూరంలో లేదు. 2036లో నిర్వహణ కోసం బిడ్డింగ్ వేయాలని నిర్ణయించాం. దాని కోసం గతేడాది అక్టోబరులోనే ప్రధాని మోదీ కూడా మన దేశం తరఫున బిడ్డింగ్ వేస్తామని వెల్లడించారు అని గుర్తు చేశారు.

కాలుష్యం కోరల్లో సెన్ నది.. ట్రైయాథ్లాన్ తొలి ట్రైనింగ్ సెషన్ రద్దు!

పారిస్ ఒలింపిక్స్లో (2024) సెన్ నది కాలుష్యం ఇబ్బందిపెడుతోంది. స్విమ్మింగ్ ట్రైయాథ్లాన్ తొలి ట్రైనింగ్ సెషన్ను ఒలింపిక్స్ నిర్వాహకులు రద్దు చేశారు. నీటి నాణ్యతకు సంబంధించి సంయుక్తంగా నిర్ణయం తీసుకున్నాం. ట్రైయాథ్లాన్ సన్నద్ధతను రద్దు చేస్తున్నాం. అథ్లెట్ల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధతో ఉన్నాం. సెన్ నది నీటి నాణ్యతను మరోసారి పరీక్షిస్తాం. ఎప్పుడు అనుమతి ఇస్తామనేది ఇప్పుడే చెప్పలేం అని నిర్వాహకులు ప్రకటనలో పేర్కొన్నారు.

జులై 30న పోటీలు ప్రారంభం కానున్న వేళ.. ఈ ప్రకటన వచ్చింది. భారీగా వర్షాలు పడటం, శుద్ధి చేయని సీవేజ్ కలవడంతో ఈ పరిస్థితి తలెత్తింది. సెన్ నదిలో పోటీలను నిర్వహించడం సాధ్యం కాని పరిస్థితిలో నిర్వాహకులు వద్ద ప్లాన్ ఉన్నట్లు తెలుస్తోంది. మరికొద్ది రోజులు పోటీలను వాయిదా వేయడం లేదా మారథాన్ స్విమ్మింగ్ను పారిస్కు తూర్పు దిక్కున ఉన్న మార్నె రివర్లో నిర్వహించడం వంటి ప్రణాళికలు ఉన్నాయి.

డోపింగ్ టెస్టు.. నైజీరియా బాక్సర్పై వేటు

పారిస్ ఒలింపిక్స్లో డోపింగ్ కలకలం రేపింది. అంతర్జాతీయ యాంటీ డోపింగ్ ఏజెన్సీనిబంధనలను ఉల్లంఘించిన నైజీరియా బాక్సర్ సింథియా టెమిటాయో ఓగున్సెమిలోర్పై బాక్సింగ్ అసోసియేషన్ వేటు వేసింది. గత గురువారం ఆమె నుంచి శాంపిల్స్ను టెస్టింగ్ ఏజెన్సీ సేకరించింది. ఆమె దోషిగా తేలడంతో వేటు వేసినట్లు ఒలింపిక్స్ నిర్వాహకులు వెల్లడించారు.

సమోవా బాక్సింగ్ టీమ్ కోచ్ మృతి

ఒలింపిక్స్ గ్రామంలో విషాదం చోటు చేసుకుంది. సమోవా దేశం బాక్సింగ్ జట్టు కోచ్ మృతి చెందారు. ఒలింపిక్స్ ప్రారంభోత్సవ సమయంలోనే 60 ఏళ్ల లియోనెల్ గుండె నొప్పితో కుప్పకూలాడు. వెంటనే ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. శనివారం వేకువజామున అతడు మృతి చెందినట్లు ఒలింపిక్స్ వర్గాలు వెల్లడించాయి. ఈ మేరకు సంతాప సందేశం అందించాయి. భవిష్యత్తు తరాలు అతడిని స్మరించుకుంటూనే ఉంటాయి. మా ఆలోచనలు ఎప్పుడూ సమోవా జట్టుతో కొనసాగుతాయి. లియోనెల్ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాం అని అంతర్జాతీయ బాక్సింగ్ సమాఖ్య వెల్లడించింది.

తెలుగు చలన చిత్ర వాణిజ్య మండలి అధ్యక్షులు, ఉపాధ్యక్షుల ఎన్నికలు

తెలుగు చలన చిత్ర వాణిజ్య మండలి 2024-25 సంవత్సరమునకు గాను 28-07-2024 వ తేదీన జరిగిన అధ్యక్ష మరియు ఉపాధ్యక్ష పదవుల ఎన్నికలలో నూతన అధ్యక్షులుగా శ్రీ పి. భరత్ భూషణ్ మరియు ఉపాధ్యక్షులుగా శ్రీ కె. అశోక్ కుమార్ ఎన్నికైనారు.

విజయ్ దేవరకొండ ముఖ్య అతిథిగా దర్శక సంజీవని మహోత్సవం

తెలుగు ఫిల్మ్ డైరెక్టర్స్ అసోసియేషన్ తమ సభ్యులకు హెల్త్ ఇన్సురెన్స్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని దర్శక సంజీవని మహోత్సవం పేరుతో ఘనంగా నిర్వహించింది. హైదరాబాద్ లో జరిగిన ఈ కార్యక్రమంలో స్టార్ హీరో విజయ్ దేవరకొండ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో దర్శకుల సంఘం అధ్యక్షులు వీరశంకర్, ఉపాధ్యక్షులు సాయిరాజేశ్, నిర్మాత టీజీ విశ్వప్రసాద్, రచయిత పరుచూరి గోపాలకృష్ణ, దర్శక నిర్మాత తమ్మారెడ్డి భరద్వాజతో పాటు దర్శకుల సంఘం సభ్యులు, చిత్ర పరిశ్రమకు చెందిన పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. ఈ హెల్త్ కార్డులను స్వర్గీయ దర్శకరత్న దాసరి నారాయణరావు గారి పేరు మీద దాసరి హెల్త్ కార్డుగా సభ్యులకు అతిథుల చేతుల మీదుగా అందజేశారు. శ్రేయాస్ మీడియా ఆధ్వర్యంలో ఈ ఈవెంట్ జరిగింది. ఈ కార్యక్రమంలో దర్శకుల సంఘం అధ్యక్షుడు వీరశంకర్ మాట్లాడుతూ - మా డైరెక్టర్స్ అసోసియేషన్ కమిటీగా మేము ఎన్నికయ్యాక సంక్షేమ కార్యక్రమాలపై దృష్టిసారించాం. మా సంఘంలో సభ్యుడికి ఏదైనా ఇబ్బంది కలిగితే గతంలో 25 వేల రూపాయలు ఇచ్చేవారు. ఆ తర్వాత అది లక్ష రూపాయలకు పెంచారు. అయితే చాలా మంది సభ్యులు హెల్త్ ఇన్సూరెన్స్ ఇస్తే బాగుంటుందని అడిగే వారు. మేము ఈసారి ఎలక్షన్స్ లో అవసరమైన సభ్యులకు ఉచితంగా హెల్త్ ఇన్సూరెన్స్ ఇస్తాం. అది కూడా అసోసియేషన్ మూలధనం ముట్టుకోకుండా బయట నుంచి ఫండ్స్ సేకరించి అందిస్తామని హామీ ఇచ్చాం. హామీ ఇచ్చినట్లే ఓరియెంటల్ ఇన్సూరెన్స్ కంపెనీ ద్వారా ఉచిత హెల్త్ కార్డ్స్ అందిస్తుండటం సంతోషంగా ఉంది. దీనంతటికీ కర్త, కర్మ, క్రియ మా సాయి రాజేశ్. సంఘంలోని 720 మంది అవసరమైన వారు ఈ హెల్త్ కార్డులకు అప్లై చేసుకున్నారు. వారి కుటుంబ సభ్యులతో కలిపి మొత్తం 1920 మందికి ఇన్సూరెన్స్ సదుపాయం కల్పించాం. ఈ రోజు మా ఈవెంట్ లో హీరో విజయ్ దేవరకొండ, నిర్మాత టీజీ విశ్వప్రసాద్, ఇతర పెద్దలంతా అతిథులుగా పాల్గొనడం ఆనందంగా ఉంది అన్నారు.

'మారుతి నగర్ సుబ్రమణ్యం' ట్రైలర్

రావు రమేష్ కథానాయకుడిగా నటించిన సినిమా 'మారుతీ నగర్ సుబ్రమణ్యం'. లక్ష్మణ్ కార్య దర్శకత్వం వహించారు. క్రియేటివ్ జీనియస్ సుకుమార్ సతీమణి తబితా సుకుమార్ సమర్పణలో పీబీఆర్ సినిమాస్, లోకమాత్రే సినిమాటిక్స్ సంస్థలపై రూపొందిన చిత్రమిది. బుజ్జి రాయుడు పెంట్యాల, మోహన్ కార్య నిర్మాతలు. రావు రమేష్ సరసన ఇంద్రజ... అంకిత్ కొయ్య, రమ్య పసుపులేటి మరో జంటగా, హర్షవర్ధన్ కీలక పాత్రలో నటించారు. సుకుమార్ సతీమణి తబిత తొలిసారి సమర్పకురాలిగా వ్యవహరించడం 'మారుతి నగర్ సుబ్రమణ్యం'తో మొదలు కావడం విశేషం. కం టెంట్ నచ్చడంతో తెలంగాణ, ఏపీలో ఈ చిత్రాన్ని అగ్ర నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్‌కు చెందిన మైత్రీ మూవీ డిస్ట్రిబ్యూటర్స్ ఎల్ఎల్‌పి విడుదల చేస్తోంది. ఆగస్టు 23న సినిమాను భారీ ఎత్తున విడుదల చేయనున్నట్లు దర్శక నిర్మాతలు వెల్లడించారు. గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ చేతుల మీదుగా ఈ రోజు ట్రైలర్ విడుదల చేశారు.



ఏ జర్నీ టు కాశీ స్ట్రీమింగ్‌కు రెడీ

వారణాసి క్రియేషన్స్ పతాకంపై చైతన్య రావు, అలెగ్జాండర్ సాల్నికొవ్, ప్రియా పాల్వాయి, కతాలీన్ గౌడ ముఖ్య తారాగణం తో మునికృష్ణ దర్శకత్వం లో కె.పి. లోకనాథ్, దొరడ్ల బాలాజీ మరియు శ్రీధర్ వారణాసి సంయుక్తంగా నిర్మించిన చిత్రం 'ఏ జర్నీ టు కాశీ' అమెజాన్ ప్రైమ్ రెంటల్ లో జూలై 20 నుంచి ప్రసారం అవుతుంది. ఈ సందర్భంగా చిత్ర బృందం చిత్రానికి సహకరించిన అందరికీ కృతజ్ఞతలు తెలిపింది. 2024, జనవరి 6న థియేటర్లలో విడుదల అయ్యి జాతీయ అంతర్జాతీయ చలనచిత్ర ఉత్సవాలలో తొమ్మిది అవార్డులు పొంది మన్ననలు పొందింది.

మిరపకాయ్ కంటే మిస్టర్ బచ్చన్ బావుంటుంది

హరీష్ శంకర్

మాస్ మహారాజా రవితేజ, హరీష్ శంకర్, టీజీ విశ్వ ప్రసాద్, పీపుల్ మీడియా ఫ్యాక్టరీ 'మిస్టర్ బచ్చన్' ఎక్సప్లోజివ్ టీజర్ లాంచ్ మాస్ మహారాజా రవితేజ, మాస్ డైరెక్టర్ హరీష్ శంకర్ మోస్ట్ యాంటిసిపేటెడ్ మూవీ 'మిస్టర్ బచ్చన్' పై అంచనాలు తారాస్థాయికి చేరుకుంటున్నాయి. షోరీల్ హ్యూజ్ బజ్ క్రియేట్ చేసింది, మొదటి రెండు పాటలకు అద్భుతమైన

స్పందన వచ్చింది. రిలీజ్ డేట్ సమీపిస్తున్న కొద్దీ మేకర్స్ ప్రమోషన్స్ లో దూకుడు పెంచారు. ఈరోజు టీజర్‌ను లాంచ్ చేశారు. 80, 90లో120 నిమిషాల క్యాసెట్‌ల నాస్టాల్జిక్‌ని గుర్తు చేస్తూ టీజర్ ప్రారంభమవుతుంది. రవితేజ భాగ్యశ్రీ బోర్స్‌ల స్వీట్ అండ్ డిలైట్ ఫుల్ రొమాంటిక్ సీక్వెన్స్ మెస్మరైజ్ చేస్తుంది. తర్వాత టీజర్ రవితేజ ఫోకస్ చేస్తూ, అనేక సవాళ్లను ఎదుర్కొన్నప్పటికీ తన టీంతో, పవర్ ఫుల్ వ్యక్తిపై రైడ్ కి లీడర్షిప్ వహించే ఇన్ కమ్ ట్యాక్స్ ఆఫీసర్‌గా అద్భుతంగా ప్రజెంట్ చేసింది. పీరియాడికల్ బ్యాక్‌డ్రాప్‌లో తెరకెక్కిన ఈ చిత్రాన్ని హరీష్ శంకర్ నాస్టాల్జిక్ చార్మ్ గా మలిచారు. క్యారెక్టర్స్, రొమాంటిక్ మూమెంట్స్, హై-ఆక్టేన్ యాక్షన్ సీక్వెన్స్‌లు, ప్రతి ఎలిమెంట్ కంప్లీట్ ఎంటర్ టైన్మెంట్ ని ప్రామిస్ చేస్తోంది.

పారిస్ ఒలింపిక్స్‌లో రామ్ చరణ్‌తో పి.వి.సింధు

పారిస్ ఒలింపిక్స్ 2024 అట్టహాసంగా ప్రారంభమైంది. అందరిలోనూ ఈ పోటీలపై ఎగ్జయిట్‌మెంట్ పెరుగుతోంది. ఎందుకంటే ఒలింపిక్స్‌లో పాల్గొనే క్రీడాకారుల మధ్య జరిగే పోటీయే కాదు.. అథెట్లు, సెలబ్రిటీలు పంచుకునే ఆత్మీయ క్షణాల కోసం అందరూ ఎదురు చూస్తున్నారు. గ్లోబల్ స్టార్ రామ్‌చరణ్, బాడ్మింటన్ సెన్సేషన్ పి.వి.సింధు, రామ్‌చరణ్ పెంపుడు కుక్క బ్రాట్ మధ్య ఆహ్లాదకరమైన, ఆత్మీయమైన కలయిక జరిగింది. అనుకోకుండా జరిగిన ఈ కలయిక, కలుసు కున్నప్పుడు జరిగిన సంఘటనలు అభిమానులు సహా అందరినీ ఆకట్టుకుంటున్నాయి. కొణిదెల ఫ్యామిలీ ఒలింపిక్స్ ఎక్స్‌పీరియెన్స్ : చిరంజీవి, సురేఖ దంపతులతో కలిసి రామ్ చరణ్, ఆయన సతీమణి ఉపాసన దంపతులు పారిస్ ఒలింపిక్స్‌లో సందడి చేశారు. ప్రపంచ వ్యాప్తంగా అందరి దృష్టిని ఆకర్షిస్తోన్న ఈ ఒలింపిక్స్‌లో వీరు సందడి చేయటం గ్లామర్ టచ్‌నిచ్చింది. ఒలింపిక్స్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో అందరూ పాల్గొన్నారు. వీరితో రామ్ చరణ్, ఉపాసనల కుమార్తె క్లీంకార వేడుకకి రాలేదు. అయితే పారిస్ సిటీలో మాత్రం క్లీంకార, రైమ్‌లు కుటుంబంతో కలిసి సందడి చేశారు. రైమ్‌తో పి.వి.సింధు.. హృదయాన్ని ఆకట్టుకునే అపూరక్షణాలు: పారిస్‌లో రామ్‌చరణ్, రైమ్‌లతో బాడ్మింటన్ సెన్సేషన్ పి.వి.సింధు కలిశారు. ఈ వీడియో వైరల్ అవుతోంది. చరణ్, రైమ్‌లను సింధు కలిసినప్పుడు వారు ఆత్మీయంగా మాట్లాడుకున్నారు. అలాగే రైమ్‌ను ముద్దులాడుతూ సింధు అపూరమైన సమయాన్ని గడిపారు. ఈ వీడియోతో పాటు సింధు ఆటతీరుని ప్రశంసిస్తూ ఆమె రాబోయే మ్యాచుల్లో అద్భుతంగా రాణించాలని కోరుతూ రైమ్ ఇన్‌స్టాగ్రామ్ అకౌంట్‌లో పోస్ట్ చేశారు.

మెకానిక్ రాకీ రొమాంటిక్ కామెడీ యాక్షన్ థ్రిల్లర్

- హీరో విశ్వక్ సేన్

టాలెంటెడ్ హీరో విశ్వక్‌సేన్ 'మెకానిక్ రాకీ'గా ఆలరించబోతున్నారు. ఈ మాస్ యాక్షన్, కామెడీ ఎంటర్‌టైనర్‌ను నూతన దర్శకుడు రవితేజ ముళ్లపూడి దర్శకత్వం వహిస్తున్నారు. ఎస్. ఆర్.టి ఎంటర్‌టైన్‌మెంట్స్‌పై ప్రముఖ నిర్మాత రామ్ తాళ్లూరి నిర్మించారు. ఈ మూవీ ఫస్ట్ గ్లింప్స్‌ని మేకర్స్ లాంచ్ చేశారు. విశ్వక్ సేన్, మీనాక్షి చౌదరి, శ్రద్ధా శ్రీనాథ్ ట్రయాంగిల్ లవ్ ట్రయాంగిల్‌ను ప్రజెంట్ చేస్తూ.. సినిమాలోని కీలక పాత్రలను రివిల్ చేసేలా ఫస్ట్ గేర్ డిజైన్ చేశారు. ఈ గ్లింప్స్ ఎట్రాక్టివ్ ఎంటర్‌టైన్మెంట్, డైనమిక్ యాక్షన్ సన్నివేశాలతో అదిరిపోయింది. మెకానిక్ రాకీ గా విశ్వక్ సేన్ మ్యూనీవ్, ఇంటెన్స్‌గా కనిపించారు. విశ్వక్ సేన్ చెప్పిన "ఛోటే చోటే బచ్చో కో పూరోన్ కి మై జవాబ్ దేథూ..."హిందీ డైలాగ్ అదిరిపోయింది, బ్యాక్‌గ్రౌండ్‌లో వచ్చే "డేంజర్ కే లైసెన్సు వీడు" అనే డైలాగ్ కూడా పవర్ ఫుల్ గా వుంది. మీనాక్షి చౌదరి ఎత్నిక్ వేర్ లో కూల్ గా కనిపించింది. శ్రద్ధా శ్రీనాథ్ అర్బన్ లేడీ క్యారెక్టర్ లో ఆకట్టుకుంది.

క్రేజీ రాంబో పెద్ద హిట్ కావాలి: అశ్విన్ బాబు

షమ్ము హీరోగా హరీష్ మధురెడ్డి దర్శకత్వంలో, ర్యాప్ రాక్ షకీల్ సప్తాశ్వ ప్రొడక్షన్స్ బ్యానర్ పై ది అల్టిమేట్ మాస్ మసాలా ఎంటర్ టైనర్ "క్రేజీ రాంబో" గ్రాండ్‌గా ప్రారంభం-టైటిల్ లాంచ్ షమ్ము హీరోగా హరీష్ మధురెడ్డి దర్శక త్వంలో, సప్తాశ్వ ప్రొడక్షన్స్ బ్యానర్ రూపొందనున్న ది అల్టిమేట్ మాస్ మసాలా ఎంటర్‌టైనర్ "క్రేజీ రాంబో" పూజా కార్యక్రమాలతో గ్రాండ్‌గా లాంచ్ అయ్యింది. ఈ వేడుకలో హీరో అశ్విన్ బాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కామెడీ, యాక్షన్, డ్రామా, రొమాన్స్‌తో కూడిన రోలర్-కోస్టర్ రైడ్‌గా ఈ సినిమా వుండబోతోంది. రాంబో టైటిల్ రోల్ లో హీరో షమ్ము చాలా ఇంట్రస్టింగ్ క్యారెక్టర్ లో కనిపించబోతున్నారు.

లక్కీ భాస్కర్ టైటిల్ ట్రాక్

దుల్కర్ సల్మాన్ కథానాయకుడిగా సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ నిర్మిస్తున్న "లక్కీ భాస్కర్" చిత్రం నుంచి టైటిల్ ట్రాక్ విడుదల వివిధ భాషలలో సినిమాలు చేస్తూ, దేశవ్యాప్తంగా తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించు కున్నారు మలయాళ స్టార్ దుల్కర్ సల్మాన్. తెలుగులోనూ "మహానటి", "సీతా రామం" వంటి ఘన విజయాలను సొంతం చేసుకున్న ఆయన, ఇప్పుడు "లక్కీ భాస్కర్" అనే మరో వైవిధ్యమైన చిత్రంతో అలరించడానికి సిద్ధమవుతున్నారు. బ్లాక్ బస్టర్ డైరెక్టర్ వెంకీ అట్లూరి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని, ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్ మెంట్స్ భారీ స్థాయిలో నిర్మిస్తోంది. "లక్కీ భాస్కర్" సినిమాలో బ్యాంక్ క్యాషియర్‌గా మునుపెన్నడూ చూడని కొత్త లుక్‌లో దుల్కర్ సల్మాన్ కనిపిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన టీజర్, "శ్రీమతి గారు" గీతం విశేషంగా ఆకట్టుకొని, సినిమాపై అంచనాలను పెంచాయి.

అజిత్ కుమార్ 'విడాముయర్చి' ఫస్ట్ లుక్

యాక్షన్ కింగ్ అర్జున్... దక్షిణాది ప్రేక్షకులకు పరిచయం అక్కర్లేని విలక్షణ నటుడు. హీరోగా, క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా, ప్రతినాయకుడిగా ఎన్నో వైవిధ్యమైన పాత్రలతో ఈయన మెప్పించారు. మరోసారి తనదైన శైలిలో మరో విభిన్నమైన పాత్రతో 'విడాముయర్చి'లో ఆకట్టుకోబోతున్నారాయన. అగ్ర కథానాయకుడు అజిత్‌కుమార్, లైకా ప్రొడక్షన్స్ కలయికలో మగిళ్ తిరుమేని దర్శకత్వంలో రూపొందుతోన్న ప్రతిష్టాత్మక చిత్రం 'విడాముయర్చి'. అనౌన్స్ మెంట్ రోజు నుంచి భారీ అంచనాలతో రూపొందుతోన్న ఈ సినిమా రీసెంట్ గానే షూటింగ్‌ను పూర్తి చేసుకుంది. తాజాగా 'విడాముయర్చి' నుంచి యాక్షన్ కింగ్ అర్జున్ పాత్రకు సంబంధించిన ఫస్ట్ లుక్‌ను విడుదల చేశారు. పోస్టర్‌ను గమనిస్తే ఓ రోడ్డుపై స్టైలిష్ లుక్‌ను అర్జున్ నిలబడి ఉన్నారు. బ్యాగ్రౌండ్‌లో అజిత్ షాడోలో కనిపిస్తున్నారు. అసలు అర్జున్‌కి, అజిత్ పాత్రకు ఉన్న లింకేంటనే ఆసక్తిని పోస్టర్‌తో క్రియేట్ చేశారు మేకర్స్. 'ఎఫర్ట్స్ నెవర్ ఫెయిల్' అనే అర్థం వచ్చేలా ఉన్న వ్యాకం మరింత క్యూరియాసిటీని కలిగిస్తోంది.

హీరో ధనుష్ బర్త్ డే స్పెషల్ పోస్టర్



నేషనల్ అవార్డ్ విన్నింగ్ ఫిల్మ్ మేకర్ శేఖర్ కమ్ముల, సూపర్ స్టార్ ధనుష్, కింగ్ నాగార్జున క్రేజీ కాంబినేషన్‌లో మోస్ట్ ఎవైటెడ్ పాన్ ఇండియా మూవీ కుబేర షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. మేకర్స్ డిఫరెంట్ పోస్టర్లు, గ్లింప్స్ ద్వారా సినిమాలోని ప్రధాన పాత్రలను పరిచయం చేశార ధనుష్ పుట్టినరోజు. శేఖర్ కమ్ముల కుబేర టీం ధనుష్ పుట్టినరోజునుఅద్భుతమైన పోస్టర్‌తో సెల బ్రేట్ చేసుకుంది. పోస్టర్ చాలా ఇంట్రస్టింగ్‌గా వుంది. ఇది వరకూ ఎన్నడూ చేయని క్యారెక్టర్‌లో కనిపిస్తున్నారు ధనుష్. ఇందులో ధనుష్ పెర్ఫార్మెన్స్ నెక్స్ట్ లెవల్‌లో వుండబోతోంది. అద్భుతమైన స్టార్ కాస్ట్, టాప్ నాచ్ టెక్నికల్ టీంతో శేఖర్ కమ్ముల కుబేరు హ్యూజ్ బజ్‌ని క్రియేట్ చేస్తోంది.

దుల్కర్ సల్మాన్ హీరోగా 'ఆకాశంలో ఒక తార'

మలయాళ సూపర్‌స్టార్ దుల్కర్ సల్మాన్.. తెలుగు ప్రేక్షకులకే కాదు, ఇండియన్ సినీ ఇండస్ట్రీ పరిచయం అక్కర్లేని పేరు. వైవిధ్యమైన పాత్రలు, సినిమాలతో తనదైన ముద్ర వేశారీ అగ్ర కథానాయకుడు. తెలుగులోనూ మహానటి, సీతారామం వంటి సూపర్ హిట్ చిత్రాల్లో అద్భుతమైన నటనతో ఈయన అలరించిన సంగతి తెలిసిందే. రీసెంట్‌గా విడుదలైన పాన్ ఇండియా బ్లాక్ బస్టర్ కల్కి 2898 ఏడీలోనూ అతిథి పాత్రలోనూ దుల్కర్ అలరించారు. ఇప్పుడు ఈయన కథా నాయకుడిగా తెలుగులో ఓ సినిమా ప్రారంభమైంది. తెలుగు ప్రేక్షకుల హృదయాల్లో సుస్థిరమైన స్థానాన్ని సంపాదించుకున్నారు దుల్కర్ సల్మాన్ ఇప్పుడు యూనిక్ సినిమాలు, విలక్షణమైన కథాంశాలతో దర్శకుడిగా గుర్తింపు సంపాదించుకున్న పవన్ సాధినేనితో చేతులు కలిపారు.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044.